# పాత నిబంధన యందలి

# చరిత్ర గ్రంధముల పరిచయము

## రెండవ భాగము

రచయిత

టి.పి. వరప్రసాదరెడ్డి

ప్రచురణ

గాస్పెల్ అసెంబ్లీ పబ్లిషింగ్

## రాజుల గ్రంథము - దిన వృత్తాంత గ్రంథముల పరిచయము

సమూయేలు రెండు గ్రంథములలో మొదటిదిగా సౌలు రాజు (క్రీ.పూ. 1050-1010) చరిత్రను, దావీదు రాజు (క్రీ.పూ. 1010-970) చరిత్రను చూచితిమి. వీటి వివరములు దినవృత్తాంతములు మొదటి గ్రంథమందు కలవు. మూడవదిగా సొలమోను రాజు క్రీ.పూ. 970 నుండి 930 వరకు పాలించెను. **సొలొమోను రాజ చరిత్ర రాజులు మొదటి గ్రంథము 1-11 అధ్యాయములలోను**, రెండవ దిన వృత్తాంత గ్రంథ మందలి మొదటి 9 అధ్యాయములలోను కలవు. తదుపరి రాజైన రెహబాము కాలమందు క్రీ.పూ. 934 / 933లో ఇశ్రాయేలీయులలోని 12 గోత్రముల వారు రెండు భాగములైరి. యూదా బెన్యామీను గోత్రములవారు యూదావారని పిలువబడి 20 మంది రాజులచే క్రీ.పూ. 933/934 నుండి క్రీ.పూ. 586 వరకు పాలించబడిరి. వీరిలో 8 మంది మంచివారు. 12 మంది చెడ్డవారు. మిగిలిన పది గోత్రముల ప్రజలు ఇశ్రాయేలు వారని పిలువబడి 19 మంది చెడ్డ రాజులచే క్రీ.పూ. 934 నుండి క్రీ.పూ. 721 వరకు పాలించబడి, క్రీ.పూ. 732, 721లో అష్షూరుకు చెరకు వెళ్లి నేటికిని తిరిగిరాలేదు. యూదావారిని కూడా దేవుడు మూడు విడతలుగా క్రీ.పూ. 606, 597,586లో బబులోనుకు చెరకు పంపెను. **ఎనిమిది మంది ఇశ్రాయేలు రాజుల యొక్కయు నాలుగురు యూదారాజుల యొక్కయు చరిత్ర రాజులు మొదటి గ్రంథము 12-22 అధ్యాయములందు కలదు.** వివరములు రాజులు మొదటి గ్రంథ విభజనలో కలవు. 17-22 అధ్యాయములలో ప్రవక్తయైన ఏలీయా కాలచరిత్ర కలదు. మిగిలిన **11 మంది ఇశ్రాయేలు రాజుల యొక్కయు పదహారు మంది యూదారాజుల యొక్కయు చరిత్ర రాజులు రెండవ గ్రంథమందు** కలదు. వీరి వివరములు ఏలీషా ప్రవక్త కాలము రాజులు రెండవ గ్రంథ విభజనలో కలవు. దినవృత్తాంతములు రెండవ గ్రంథమందు 10-36 అధ్యాయములలో 20 మంది యూదా రాజుల చరిత్ర కలదు. క్రీ.పూ. 586లో యెరూషలేము దేవాలయము పడగొట్టబడెను. యూదా వారు క్రీ.పూ. 536లో జరుబ్బాబేలు నాయకత్వమున యెరూషలేముకు వచ్చి క్రీ.పూ. 535 నుండి క్రీ.పూ. 515 వరకు 20 ఏండ్లలో నాశనమైన దేవాలయమును కట్టిరి. క్రీ.పూ. 457లో ఎజ్రాచే మందిరము అలంకరించబడెను. క్రీ.పూ. 445లో నెహెమ్యాచే పడిపోయిన పట్టణ ప్రాకారము బాగుచేయబడెను. వీటి వివరములు ఎజ్రా,నెహెమ్యా గ్రంథములలో కలవు. సొలొమోను క్రీ.పూ. 967 - 960 వరకు కట్టించి, క్రీ.పూ. 959లో మందిరమును ప్రతిష్ఠించినది మొదలు క్రీ.పూ. 516 వరకు 442 సం॥ యూదులు భూమికి విశ్రాంతి ఇవ్వలేదు. యూదులందరు క్రీ.పూ. 586లో చెరకు వెళ్ళగా క్రీ.పూ. 586 - 516 మధ్య (కొంత ప్రాంతములో 606-536 మధ్య) 70 ఏండ్లు భూమి విశ్రాంతి పొందినది.

పురాతన కాలమందలి బైబిలు నందు రెండు సమూయేలు గ్రంథములు ఒక గ్రంథముగాను, రెండు రాజులు గ్రంథములు ఒక గ్రంథము గాను, రెండు దినవృత్తాంతముల గ్రంథములు ఒక గ్రంథముగానున్నవి. క్రీ.పూ. 285-247 మధ్య గ్రీకులు దక్షణ రాజగు, టాలమి II ద్వారా గ్రీకు భాషలోనికి అనువదించబడిన సెప్టెజంట్ అనువాద మందు ఇవి రెండు సమూయేలు గ్రంథములు, రెండు రాజుల గ్రంథములు, రెండు దిన వృత్తాంతముల గ్రంథములుగా విభజించబడినవి.

## రాజులు మొదటి గ్రంథ విభజన

గ్రంథకర్త :- యిర్మియా? కాలము :- క్రీ.పూ. 626 - 586

గ్రంథ విభజన :- 11+4+7=22 అధ్యా

**1-11 అధ్యాయములు రాజైన సొలొమోను చరిత్ర**

1 అధ్యా. సొలొమోను రాజగుట (45వ)

2 అధ్యా. సొలొమోను రాజ్య స్థిరత (46వ)

3 అధ్యా. సొలొమోను కివ్వబడిన వివేకము - ఘనత ఐశ్వర్యములు (12,13వ)

4 అధ్యా. సొలొమోను రాజ్యమందలి అధిపతులు (2వ)

5. అధ్యా. సొలొమోను మందిరమునకు మ్రానులు సమకూర్చుట.(18వ)

6. అధ్యా. సొలొమోనుచే మందిర నిర్మాణము (38వ)

7. అధ్యా. సొలొమోను తన నగరులను నిర్మించుట. (1వ)

8. అధ్యా. సొలొమోను మందిరమును ప్రతిష్ఠించుట. (63వ)

9. అధ్యా. సొలొమోనుకు దేవుడు ప్రత్యక్షమై సెలవిచ్చుట. (2వ)

10. అధ్యా. సొలొమోను - షేబదేశపు రాణి(13వ)

11. అధ్యా. సొలొమోను పాప ఫలితము.(11వ)

**2) 12-22 అధ్యాయములు నలుగురు యూదారాజులు-8 మంది ఇశ్రాయేలు రాజుల చరిత్ర**

ఎ) <u>12-15 అధ్యా. ముగ్గురు యూదారాజుల చరిత్ర</u>

12 అధ్యా. రెహబాము కాలమందు రాజ్యము రెండగుట. (24వ)

13 అధ్యా. యరొబాము పాప ఫలితము - యూదయ నుండి వచ్చిన ప్రవక్త పాప ఫలితము.(4,26వ)

14 అధ్యా. యరొబాము - రెహబాముల ముగింపు. (20,31వ)

15 అధ్యా. ఇద్దరు యూదారాజులు అబీయా, ఆసా-ఇద్దరు ఇశ్రాయేలు రాజులుగా నాదాబు, బయెషాలు.

బి) 16-22 అధ్యా. రాజైన యెహోషాపాతు చరిత్ర-ఏలీయా చరిత్ర

16-22 అధ్యా. ఐదుగురు ఇశ్రాయేలు రాజుల చరిత్ర

17 అధ్యా. ప్రవక్తయైన ఏలీయాకరువు కాలములో కాపాడబడుట - సారేపతు స్త్రీ.

18 అధ్యా. ప్రవక్తయైన ఏలీయాబయలు ప్రవక్తలను హతము చేయుట - యెహోవా బలిపీఠమును బాగు చేయుట.

19 అధ్యా. ఏలీయా ఎలీషామీదతన దుప్పటి వేయుట.

20 అధ్యా. ఇశ్రాయేలు రాజైన ఆహాబు సిరియనులను జయించుట

21 అధ్యా. నాబోతును చంపిచిన యెజెబెలు-ఆహాబు మరణమును గూర్చిన ప్రవచనము.

22 అధ్యా. ఇశ్రాయేలు రాజగు ఆహాబు- యూదారాజుగు యెహోషాపాతు.

**రాజులు మొదటి గ్రంథము**

1వ అధ్యాయము 4+6+17+13+13=53వ

**అంశము :- సొలొమోను రాజగుట.**

1-4వ. వృద్ధుడైన దావీదును అబీషగు ఆదరించుట.

5-10వ. ఆదోనీయా రాజగుటకు ప్రయత్నించుట.

11-27వ. సొలొమోనును గూర్చి రాజుకు బత్షెబ మనవిచేయుట.

28-40వ. దావీదు సెలవు ప్రకారము సొలొమోను రాజగుట.

41-53వ. అదోనీయా భయపడి బలిపీఠము కొమ్ములు పట్టుకొనుట.

2వ. అధ్యాయము 11+14+10+11=46వ

**అంశము :- సొలొమోను రాజ్యస్థిరత**

1-11వ. సొలొమోనుకు దావీదు ఇచ్చిన చివరి హెచ్చరిక_దావీదు మరణము

12-25వ. దుష్టుడైన అదోనీయా మరణము.

26-35వ. అబ్యాతారు యాజకత్వము పోవుట - యోవాబు మరణము.

36-46వ. షిమీ యొక్క మరణము.

3వ. అధ్యాయము 3+12+13=28వ

**అంశము :- సొలొమోను కివ్వబడిన వివేకము, ఘనత, ఐశ్వర్యములు**

1-3వ. సొలొమోను వివాహము.

4-15వ. సొలొమోనుకు యెహోవా వివేకము, ఘనత, ఐశ్వర్యమిచ్చుట.

16-28వ. వివేకముతో వేశ్యలైన ఇద్దరు స్త్రీలకు తీర్పు తీర్చుట.

4వ అధ్యాయము 6+13+9+6=34వ

**అంశము :- సొలొమోను రాజ్యమందలి అధిపతులు.**

1-6వ రాజ్యములోని అధిపతులు.

7-19వ రాజుకు నెలనెల ఆహారము సిద్ధపరచు అధిపతులు.

20-28వ ఆహారము సిద్ధపరచు విదము.

29-34వ సొలొమోను జ్ఞానముతో వ్రాసిన శాస్త్రములు, గ్రంథములు.

5వ అధ్యాయము 6+6+6=18వ

**అంశము :- సొలొమోను మందిరమునకు మ్రానులు సమకూర్చుట.**

1-6వ. సొలొమోను తూరురాజైన హీరాముకు పంపిన వర్తమానము.

7-12వ. మ్రానులు తెచ్చుట. 13-18వ. మ్రానులను, రాళ్లను సిద్ధపరచుట.

6వ అధ్యాయము 10+3+9+14+2=38వ

**అంశము :- సొలొమోనుచే మందిర నిర్మాణము.**

1-10వ. మందిరము కట్టబడుట. 11-13వ. దేవుని వాగ్దానము.

14-22వ. గర్భాలయము. 23-37వ. కెరూబులు, తమాలవృక్షములు.

37-38వ. మందిరము కట్టిన కాలము.

7వ అధ్యాయము 12+2+8+4+13+11=50వ

**అంశము :- సొలొమోను తన నగరులను నిర్మించుట.**

1-12వ. సొలొమోను నిర్మించిన నగరులు. 13-14వ పనివాడైన హీరాము.

15-22వ. రెండు స్తంభములు. 23-26వ. సముద్రము.

27-39వ. పది తొట్లు. 40-50వ. మందిర ఉపకరణములు.

8వ అధ్యాయము 11+10+11+11+11+12=66వ

**అంశము :- సొలొమోను మందిరమును ప్రతిష్ఠించుట.**

1-11వ. పరిశుద్ధ స్థలములోనికి మందసమును తెచ్చుట.

12-21వ. పరిశుద్ధ దేవుని స్తుతించిన సొలొమోను.

22-32వ. ప్రార్థించిన సొలొమోను.

33-43వ. పాపక్షమాపణ కై వేడుకొనిన సొలొమోను.

44-54వ. ప్రార్థనలో కనికరముకై విన్నపము చేసిన సొలొమోను.

55-66వ. ప్రతిష్ఠించబడిన మందిరము.

9వ అధ్యాయము 9+5+6+5+3 = 28వ

**అంశము :- సొలొమోనుకు దేవుడు ప్రత్యక్షమగుట.**

1-9వ. ప్రత్యక్షమైన దేవుడు.

10-14వ. ప్రయోజనము లేని పట్టణములను తూరు రాజైన హీరాము కిచ్చిన సొలొమోను.

15-20వ. పట్టణములను కట్టించిన సొలొమోను. 21-25వ. పరిపాలన.

26-28వ. ఓడలను కట్టించిన సొలొమోను.

10వ అధ్యాయము 13+16=29వ

**అంశము :- సొలొమోను - షేబదేశపు రాణి.**

1-13వ. షేబదేశపు రాణి సొలొమోనును దర్శించి తిరిగివెళ్ళుట.

14-29వ. సొలొమోను ఐశ్వర్యము

11వ అధ్యాయము 8+5+12+5+10+3 = 43వ.

**అంశము :- సొలొమోను పాప ఫలితము.**

1-8వ. సొలొమోను పాపము.

9-13వ. సొలొమోనుకు దేవుడు ప్రత్యక్షమై సెలవిచ్చుట.

14-25వ. సొలొమోను మీద విరోధముగా లేచిన హదదు, రెజోను.

26-30వ. సొలొమోను మీదికి విరొధముగా లేచిన యరోబాము.

31-40వ. ఇశ్రాయేలు వారి మీద రాజుగా నియమింతునని యరొబాముకు దేవుడు సెలవిచ్చుట.

41-43వ. సొలొమోను మరణము.

12వ అధ్యాయము 5+5+5+5+4+9=33వ.

**అంశము :- రాజైన రెహబాము కాలమందు రాజ్యము రెండుగా విభజించబడుట.**

1-5వ. ఇశ్రాయేలు ప్రజలు కఠినదాస్యమును తగ్గించుమని రాజుకు మనవిచేయుట.

6-10వ. రాజు పెద్దలతోను యవనస్తులతోను ఆలోచన చేయుట.

11-15వ.రాజు ప్రజలమనవిని అంగీకరించక కఠిన ధాస్యము చేయవలెనని కోరుట.

16-20వ. ఇశ్రాయేలు లోని 10 గోత్రములవారు యరోబామును తమ పై రాజుగా చేసుకొనుట.

21-24వ.యూదావారు ఇశ్రాయేలుపై యుద్ధమునకు బయలుదేరుట - దేవుడు జరిగిన విభజన, తనవలన జరిగినదని చెప్పుట.

25-33వ. యరోబాము రెండు బంగారు దూడలను చేయించి విగ్రహారాధన చేయుట.

13వ అధ్యాయము 3+3+4+11+11+2 = 34వ

**అంశము :- యరోబాము పాప ఫలితము - యూదయ నుండి వచ్చిన ప్రవక్తపాప ఫలితము**

1-3వ. బలిపీఠమును గూర్చి ప్రవచించిన ప్రవక్త.

4-6వ. ఎండిన చేయి బాగుచేసిన ప్రవక్త.

7-10వ. రాజు యింట భోజనము నిరాకరించిన ప్రవక్త.

11-32వ. దేవుని మాట మీరి మరణించిన ప్రవక్త.

33-34వ. యరోబాము పాపము.

14వ అధ్యాయము 10+10+10=30వ

**అంశము :- యరోబాము - రెహబాముల ముగింపు**

1-10వ. యరోబాము రాజు తన ముందున్న వారికంటే అధికమైన కీడు చేసెనని ప్రవక్తయైన అహీయా చెప్పుట.

11-20వ. యరోబాముకు వచ్చిన శిక్ష- యరోబాము మరణము.

21-30వ. రెహబాము దేవుని దృష్టికి చేసిన కీడు - పాపము.

15వ అధ్యాయము 8+8+8+8+2=34వ

**అంశము :- యూదారాజులగు అబీయా ఆసా - ఇశ్రాయేలు రాజులగు నాదాబు, బయెషా.**

1-8వ. యూదా రెండవ రాజైన అబీయా.

9-16వ. యూదా మూడవ రాజైన ఆసా భక్తిగల చర్యలు.

17-24వ. యూదా రాజైన ఆసా భక్తిహీన చర్యలు.

25-32వ. దేవుని దృష్టికి కీడు చేసిన ఇశ్రాయేలు రాజైన నాదాబు.

33-34వ. ఇశ్రాయేలు రాజైన బయెషా చర్యలు.

16వ అధ్యాయము 7+7+7+7+6=34వ

**అంశము :- ఐదుగురు ఇశ్రాయేలు రాజుల చరిత్ర**

1-7వ. ఇశ్రాయేలు మూడవ రాజైన బయెషా చరిత్ర.

8-14వ. ఇశ్రాయేలు నాల్గవ రాజైన ఏలా చరిత్ర.

15-21వ. ఇశ్రాయేలు ఐదవ రాజైన జిమ్రీ చరత్ర.

22-28వ. ఇశ్రాయేలు ఆరవ రాజైన ఓమ్రీ చరిత్ర.

29-34వ. ఇశ్రాయేలు ఏడవ రాజైన ఆహాబు చరిత్ర.

17వ అధ్యాయము 7+9+8=24వ.

**అంశము :- ప్రవక్తయైన ఏలీయా, కరువుకాలములో కాపాడబడుట- సారేపతు స్త్రీ**

1-7వ. కరువుకాలమందు కెరీతు వాగుదగ్గర కాకోలములతో ఏలీయా పోషించబడుట.

8-16వ. సారెపతులో విధవరాలి యొద్ద ఏలీయా పోషింపబడుట.

17-24వ. విధవరాలి కుమారుని బ్రతికించిన ఏలీయా.

18వ అధ్యాయము 16+13+17=46వ.

**అంశము :- ఏలీయా బయలు ప్రవక్తలను హతముచేయుట.**

1-16వ. రాజైన అహాబు ఏలీయాను కలుసుకొనుట.

17-29వ. కర్మయేలు పర్వతము యొద్ద కట్టెలను తగులబెట్టుట ద్వారా ప్రత్యుత్తరమివ్వలేని బయలుదేవత

30-46వ. కట్టెలను తగలబెట్టి ప్రత్యుత్తరమిచ్చిన యెహోవా-ఏలీయా బయలుదేవత ప్రపక్తలను వదించుట - వర్షము రప్పించుట.

19వ. అధ్యాయము 10+11=21వ

**అంశము :- ఏలీయా, ఎలీషా మీద దుప్పటి వేయుట.**

1-10వ. ప్రాణభయము చేత పరిగెత్తి హోరేబు చేరిన ఏలీయా.

11-21వ. తనకు బదులుగా ఏలీషాను అభిషేకము చేయమని ఏలీయాకు దేవుడు సెలిచ్చుట.

20వ. అధ్యాయము 11+11+11+10=43వ

**అంశము :- ఇశ్రాయేలు రాజైన ఆహాబు సిరియనులను జయించుట.**

1-11వ. సిరియా రాజైన బెన్హదదు ఇశ్రాయేలు రాజుపైకి దండెత్తి వచ్చుట.

12-22వ. మొదటి యుద్ధ యందు గెలిచిన ఇశ్రాయేలు రాజు.

23-33వ. రెండవసారి యుద్ధ మందు గెలిచి సిరియారాజును విడిచిపెట్టిన ఇశ్రాయేలు రాజు.

34-43వ. సిరియా రాజును పోనిచ్చినందున ప్రవక్త ఆహాబు మరణమును గూర్చిన ప్రవచనము.

21వ అధ్యాయము 8+8+7+6+=29

**అంశము :- నాబోతును చంపిన యెజెబెలు - ఇశ్రాయేలీయుల రాజైన ఆహాబు మరణము గూర్చిన ప్రవచనము.**

1-8వ. పిత్రార్జితమైన ద్రాక్షాతోటను ఇవ్వని నాబోతును రాళ్ళతో కొట్టించి చంపమని యెజెబెలు తాకీదులు పంపుట.

9-16వ. తాకీదుల ప్రకారము పట్టణ పెద్దలు నాబోతును రాళ్ళతో కొట్టి చంపుట.

17-23వ. శిక్షగా ఆహాబు కుటుంబమును నాశనముచేయుతునని దేవుడు ఏలీయా ద్వారా సెలవిచ్చుట.

24-29వ. ఆహాబు తన్నుతాను తగ్గించుకొని ప్రార్థించినందున కీడును ఆహాబు కుమారుల దినములలో రప్పింతునని దేవుడు సెలవిచ్చుట.

22వ అధ్యాయములు 4+12+12+12+10+3=53వ

**అంశము :- ఇశ్రాయేలు రాజైన ఆహాబు - యూదా నాల్గవ రాజైన యెహోషాపాతు**

1-4వ. యూదారాజు ఇశ్రాయేలు రాజు కలిసి సిరియనులపై యుద్ధమునకు ఆలోచించుట.

5-28వ. ప్రవక్తల సలహాలు.

29-40వ. యుద్ధమందు ఆహాబు మరణము.

41-50వ. యూదారాజైన యెహోషాపాతు క్లుప్త చరిత్ర-మరణము.

51-53వ. ఇశ్రాయేలు ఎనిమిదవ రాజైన అహజ్యా పాలన ప్రారంభము.

## రాజులు రెండవ గ్రంథ విభజన

గ్రంథకర్త :- యిర్మియా? కాలము క్రీ.పూ. 626-586

గ్రంథవిభజన :- 8+9+8=25 అధ్యా

రాజులు రెండవ గ్రంథమందలి **1-8 అధ్యా. ప్రవక్తయైన ఎలీషా కాలచంద్ర**కలదు. 1వ. అధ్యా ఇశ్రాయేలు ఎనిమిదవ రాజైన అహజ్యా మరణము కలదు. 2వ అధ్యాఏలీయా ఆరోహణముకాగా, దేవుని ఆత్మ ఎలీషాపైనిలుచుట కలదు. 3వ అధ్యాయములో ఎలీషా ద్వారా ఇశ్రాయేలు రాజుకు మోయాబీయులపై జయము కలిగెను. 4వ. అధ్యాయములో షూనేమీయురాలుకు ప్రవక్త ఎలీషా ప్రవచనం ద్వారా కుమారుడు అనుగ్రహించబడుట చనిపోయి బ్రతుకుట వివరములు కలవు. 5వ అధ్యా. ఇశ్రాయేలు దేశపు చిన్నదాని వలన సిరియాదేశ సైన్యాధిపతియైన నయమాను యొర్దాను నదిలోమునిగి స్వస్థత పొందెను. లోకాశలవలన గేహజీకుష్ఠు కలిగెను. 6,7 అధ్యాయములలో ప్రవక్తయైన ఎలీషా ద్వారా జరిగిన ఆశ్చర్య కార్యములు రక్షణకలదు. 8వ అధ్యా. షూనేమీయురాలు పోగొట్టుకొనిన ఆస్తి

ఇప్పించబడెను. ఇశ్రాయేలు తొమ్మిదవ రాజైన యెహోరాము చరిత్ర కలదు. **9-17వ అధ్యా. ఎనిమిది మంది యూదారాజులు-11మంది ఇశ్రాయేలు రాజుల చరిత్ర** కలదు. 15 అధ్యాయములో క్రీ.పూ. 732లో ఇశ్రాయేలు 18వ రాజైన పెకహుపాలనలో ఉత్తర ఇశ్రాయేలు ప్రజలు అష్షూరు చెరకు వెళ్ళిరి. 17వ. అధ్యాయములో క్రీ.పూ. 721లో ఇశ్రాయేలు 19వ రాజైన పెకహు కాలమందు దక్షణ దేశ ప్రజలందరు అష్షూరుకు చెరకు వెళ్ళిరి. **18-25 అధ్యా. మిగిలిన ఎనిమిది మంది యూదా రాజుల చరిత్ర** కలదు. 25వ. అధ్యాయములో యెరూషలేము దేవాలయము పడగొట్టబడెను. యూదావారు బబులోను రాజుచే సంహరించబడి, మిగిలినవారు బబులోనుకు 70 ఏండ్ల కాలము చెరకు వెళ్ళిరి.

**1) 1-8 అధ్యా. ప్రవక్తయైన ఏలీషాకాలపు చరిత్ర**

1 అధ్యా. ప్రవక్తయైన ఎలియా-ఇశ్రాయేలు ఎనిమిదవ రాజైన అహజ్యా.

2 అధ్యా. ప్రవక్తయైన ఏలీయా ఆరోహణము - ఎలీషామీద ఆత్మ నిలుచుట.

3 అధ్యా. ప్రవక్త ద్వారా మోయాబీయులపై జయము.

4 అధ్యా. ప్రవక్తయైన ఎలీషా చేసిన అద్భుతములు.

5 అధ్యా. నయమాను స్వస్థత -- గేహజీకి కుష్ఠు.

6 అధ్యా. ప్రవక్తయైన ఎలీషా చేసిన ఆశ్చర్యకార్యములు.

7 అధ్యా. ప్రవక్తయైన ఎలీషా ద్వారా కలిగిన రక్షణ.

8 అధ్యా. ప్రవక్తయైన ఎలీషా షూనేమీయురాలు - ఇశ్రాయేలు తొమ్మిదవ రాజైన యెహోరాము, యూదా 6వ.రాజైన అహజ్యా.

**2) 9-17 అధ్యా. ఎనిమిది మంది యూదారాజులు-11 మంది ఇశ్రాయేలు రాజుల చరిత్ర.**

8:16-24వ. యూదావారిని పాలించిన ఐదవ రాజగు యెహోరాము - యూదా వారిని పాలించిన ఆరవ రాజగు అహజ్యా.

9 అధ్యా. ఇశ్రాయేలీయులపై యెహు పదియవ రాజగుట.

10 అధ్యా. ఇశ్రాయేలు రాజగు యెహూ చర్యలు.

11 అధ్యా. అతల్యా ఏడవ రాణిగా యూదాను ఏలుట-మరణము. యూదాపై -యోవాషు ఎనిమిదవ రాజగుట.

12 అధ్యా. యోవాషు రాజ్యపాలన - మందిరమును బాగు చేయుట.

13 అధ్యా. ఇశ్రాయేలు పదకొండవ రాజగు యెహోయాహాజు, పండెండవరాజు యెహోయాషు.

14 అధ్యా. యూదా పై తొమ్మిదవ రాజగు అమజ్యా - ఇశ్రాయేలు పండెండవ రాజగు యెహోయాషు - పదమూడవ రాజగు యరోబాము.

15 అధ్యా. యూదా పదియవ రాజగు ఉజ్జియా, పదకొండవ రాజగు యోతాము - ఐదుగురు ఇశ్రాయేలు రాజులు.

16 అధ్యా. యూదాపై పన్రెండవ రాజగు ఆహాజు.

17 అధ్యా. పదిగోత్రముల ఇశ్రాయేలు వారి పంతోమ్మిదివ రాజగు హోషేయ కాలములో అష్షూరు చెరకు వెళ్ళుట.

**3) 18-25 అధ్యా. ఎనిమిది మంది యూదా రాజుల చరిత్ర**

18 అధ్యా. యూదా పదమూడవ రాజైన హిజ్కియాపాలన.

19 అధ్యా. హిజ్కియా ప్రార్థన - అష్షూరీయులపై జయము.

20 అధ్యా. హిజ్కియా మరణకరమైన రోగము బాగవుట - ఆత్మీయపతనము- మరణము.

21 అధ్యా. యూదా పదునాల్గవ రాజగు మనష్షే, పదునైదవ రాజగు ఆమోను.

22 అధ్యా. యోషీయా మందిరమును బాగుచేయుట.

23 అధ్యా. యోషీయా దినములలో ఉజ్జీవము - యోషీయా మరణము - యూదా పదిహేడు, పదునెమిది రాజులగు యెహోయాహాజు, యెహోయాకీము.

24 అధ్యా. యూదా పంతొమ్మిది, ఇరువది రాజులగు యెహోయాకీను - సిద్కియా

25 అధ్యా. సిద్కియా చివరిదినములు - బబులోనుచెర.

## రాజులు రెండవ గ్రంథము

1వ అధ్యాయము 6+6+6=18వ

**అంశము :- ఇశ్రాయేలు ఎనిమిదవ రాజైన అహజ్యా-ప్రవక్తయైన ఏలీయా**

1-6వ ఎక్రోను దేవతను విచారించ గోరిన ఇశ్రాయేలు రాజుకు ఏలీయా చెప్పిన వర్తమానము.

7-12వ. ఏలీయా యొద్దకు రాజు పంపిన రెండు విడతల సైనికులు కాలిపోవుట.

13-18వ. మూడవ విడత సైనికులతో కలిసి ఏలీయా రాజు దగ్గరకు వెళ్ళి చెప్పిన మాట ప్రకారము రాజైన అహజ్యా మరణించుట.

2వ అధ్యాయము 8+7+7+3=25వ

**అంశము :- ప్రవక్తయైన ఏలీయా ఆరోహణము - ప్రవక్తయైన ఏలీషా మీద నిలిచిన దేవుని ఆత్మ.**

1-8వ. ఎలీషా ఏలీయా వెంబడి గిల్గాలుకు, బేతేలుకు, యెరికోకు, యొర్దానుకు వెళ్ళుట.

9-15వ. ఏలీయా ఆరోహణమగుట - ఎలీషా మీద దేవుని ఆత్మనిలుచుట.

16-22వ. ప్రవక్తల శిష్యులు ఏలీయాను వెదకుట-ప్రవక్తయైన ఎలీషా ఉప్పు వేసి యెరికో నీటిని బాగుచేయుట.

23-25వ. ఎలీషాను అపహాస్యము చేసిన బాలురు - ఎలుగు బంట్లు బాలురను చీల్చివేయుట

3వ అధ్యాయము 9+9+9=27వ

**అంశము :- ప్రవక్తయైన ఎలీషా మాట ప్రకారము ఇశ్రాయేలు రాజైన యెహోరాము మోయాబీయులను జయించుట.**

1-9వ. ఇశ్రాయేలు రాజైన యెహోరాము, యూదా రాజైన యెహోషాపాతు ఎదోము రాజు కలిసి మోయాబీయులను జయించుట.

10-18వ. ముగ్గురు రాజులు ప్రవక్త యైన ఎలీషా యొద్ద నీటికై విచారించుట.

19-27వ. ముగ్గురు రాజులు మోయాబును జయించుట.

4వ అధ్యాయము 7+10+20+4+3=44వ

**అంశము :- ప్రవక్తయైన ఎలీషా అద్భుతాలు**

1-7వ నూనె అభివృద్ధి 8-17వ. షూనేమీయురాలికి కుమారుని అనుగ్రహించుట.

18-37వ. మరణించిన షూనేమీయురాలి కుమారుని బ్రతికించుట.

38-41వ కూరకుండలోని విషమును మార్చుట. 42-44వ రొట్టెలు తినగా మిగులు నట్లు వృద్ధి చేయుట.

5వ అధ్యాయము 4+5+5+5+4+4=27వ

**అంశము :- నయమానుకు కలిగిన స్వస్థత - గేహజీకి కలిగిన కుష్ఠు.**

1-4వ. నయమానుకు కలిగిన కుష్ఠు రోగము బాగవుటకు ఇశ్రాయేలు దేశపు చిన్నది చేసిన ప్రయత్నము. 5-9వ. ఎలీషా నయమానును తనయొద్దకు రానిమ్మని చెప్పుట.

10-14వ. ఎలీషా మాటకు విధేయుడై యొర్దానులో మునిగి శుద్ధుడైన నయమాను.

15-19వ. నయమాను తెచ్చిన బహుమానము ఎలీషా తీసికొనకపోవుట.

20-23వ. నయమానును బహుమానము అడిగి పుచ్చుకొనిన గేహజీ

24-27వ. నయమాను కుష్ఠరోగము గేహజీకి వచ్చుట.

6వ అధ్యాయము 7+8+8+10=33వ

**అంశము :- ప్రవక్తయైన ఎలీషా చేసిన ఆశ్చర్యకార్యములు**

1-7వ. నీటిలో తేలిన గొడ్డలి.

8-15వ. సిరియరాజు ఇశ్రాయేలు రాజుతో యుద్ధము చేయగోరు వివరములు ఎలీషా ఇశ్రాయేలు రాజుకు చెప్పుట. 16-23వ. ఇశ్రాయేలు దేశములో కలిగిన కరువు.

7వ అధ్యాయము 7+8+5= 20వ.

**అంశము :- ప్రవక్తయైన ఎలీషా ద్వారా కలిగిన రక్షణ**

1-7వ. దేవుని మాటలు నమ్మని అధిపతి - సిరియనులు గలిబిలియై దండు పేటలో ఆహారము, వస్త్రములు విడిచి పారిపోవుట

8-15వ. పట్టణము వెలుపలనున్న కుష్ఠ రోగులు జరిగిన సంగతి రాజుకు చెప్పుట

16-20వ. ఇశ్రాయేలు ప్రజలు దండుపేటను దోచుకొనుట-పిండి చవకగా అమ్మబడుట-దేవుని మాటలు నమ్మని అధిపతి మరణము.

8వ అధ్యాయము 6+9+9+5=29వ

**అంశము :- ప్రవక్తయైన ఎలీషా, షూనేమీయురాలు - ఇద్దరు యూదా రాజులు**

1-6వ. ఎలీషా ఘనురాలైన స్త్రీ భూమిని మరల ఇప్పించుట.

7-15వ. ఎలీషా హజాయేలుతో చెప్పిన మాట.

16-24వ. యూదా ఐదవ రాజైన యెహోరాము చరిత్ర.

25-29వ. యూదా ఆరవ రాజైన అహజ్యా చరిత్ర.

9వ అధ్యాయము 13+8+8+8= 37వ.

**అంశము :- ఇశ్రాయేలీయులపై యెహూ పదియవ రాజగుట**

1-13వ, యెహూ ఇశ్రాయేలీయుల మీద రాజుగుట.

14-21వ. యెహూ ఇశ్రాయేలు రాజైన యెహోరాము దగ్గరకు వచ్చుట.

22-29వ. యెహూ ఇశ్రాయేలు రాజైన యెహోరామును యూదారాజైన అహజ్యాను చంపుట.

30-37వ. ఆహబు భార్యయైన యెజెబెలు మరణము.

10వ. అధ్యాయము 17+11+8=36వ

**అంశము :- ఇశ్రాయేలు రాజగు యెహూ చర్యలు.**

1-17వ. యెహూ ఆహబు కుటుంబీకులందరిని సంహరించుట.

18-28వ. యెహూ బయలు ప్రవక్తలను బయలు దేవత విగ్రహములను నాశనము చేయుట.

29-36వ. యెహూ చివరి దినములు.

11వ. అధ్యాయము 3+4+5+4+5=21వ.

**అంశము :- అతల్యా యూదాపై ఏడవ రాణియగట - యోవాషు యూదాపై ఎనిమిదవ రాజగుట.**

1-3వ. అతల్యా రాణియై ఆరు సంవత్సరములు పాలించుట.

4-7వ. యెహోషును రాజుగా చేయుటకు ఏర్పాట్లు

8-12వ. యూదాపై యోవాషు రాజగుట. 13-16వ. అతల్యా చంపబడుట.

17-21వ. బయలు దేవత గుడిని నాశనము చేయుట.

12వ. అధ్యాయము 3+7+6+5=21వ

**అంశము :- యూదారాజైన యోవాషు రాజ్యపాలన - మందిరమును బాగుచేయుట.**

1-3వ. యోవాషు ప్రారంభ స్థితి.

4-10వ. మందిరము బాగుచేయుటకు ద్రవ్యమును సమకూర్చుట.

11-16వ. మందిరమును బాగుచేయుట. 17-21వ. యోవాషు చివరి దినములలోని భక్తిహీనత

13వ అధ్యాయము 9+10+6=25వ

**అంశము :- పదకొండవ ఇశ్రాయేలు రాజగు యెహోయాహాజు - పన్రెండవ ఇశ్రాయేలు రాజగు యెహోయాషు.**

1-9వ. యెహోయాహాజు పాలన. 10-19వ, 20-25వ. యెహోయాషు పాలన.

14వ. అధ్యాయము 7+8+7+7=29వ

**అంశము :- తొమ్మిదవ యూదారాజుగు అమజ్యా - పంన్రెండవ ఇశ్రాయేలు రాజగు యెహోయాషు.**

1-7వ.పదమూడవ ఇశ్రాయేలు రాజగు యరోబాము యూదారాజైన అమజ్యా ఎదోమీయులను ఓడించుట.

8-15వ. యూదారాజగు అమజ్యాను ఇశ్రాయేలు రాజగు యెహోయాషు ఓడించి యెరూషలేము ప్రకారము పడగొట్టుట.

16-22వ. యూదారాజైన అమజ్యా చివరిదినములు.

23-29వ. ఇశ్రాయేలు రాజగు యెహోయాషు మరణము.

15 అధ్యాయము 7+5+4+6+4+5+8=39వ

**అంశము : - ఇద్దరు యూదారాజులు - ఐదుగురు ఇశ్రాయేలు రాజులు.**

1-7వ. పదియువ యూదారాజైన అజర్యా చరిత్ర.

8-12వ. పదునాల్గవ ఇశ్రాయేలు రాజైన జెకర్యా చరిత్ర.

13-16వ. పదునైదవ ఇశ్రాయేలు రాజైన షల్లూము చరిత్ర.

17-22వ. పదునారవ ఇశ్రాయేలు రాజగు మెనహేము చరిత్ర.

23-26వ. పదిహేడవ ఇశ్రాయేలు రాజుగు పెకహ్యా చరిత్ర.

27-31వ. పదునెమిదవ ఇశ్రాయేలు రాజగు పెకహు చరిత్ర.

32-39వ. పదకొండవ యూదారాజగు యోతాము చరిత్ర.

16వ అధ్యాయము 4+5+7+4=20వ

**అంశము :- పంద్రెండవ యూదా రాజగు అహాజు.**

1-4వ. యూదా రాజైన ఆహాజు ప్రవర్తన. 5-9వ. ఆహాజు అన్యులను ఆశ్రయించుట.

10-16వ. బలిపీఠములను మార్చుట. 17-20వ. ఆహాజు చివరిదినములు.

17వ అధ్యాయము 6+17+18=41వ

**అంశము :- ఇశ్రాయేలు 19వ రాజుగు హోషేయ-ఇశ్రాయేలు వారు అష్షూరు చెరకు వెళ్ళుట.**

1-6వ. ఉత్తర ఇశ్రాయేలు ప్రజలు అష్షూరు చెరకు వెళ్ళుట.

7-23వ. చెరకు కారణములు

24-41వ. ఇశ్రాయేలు వారికి అష్షూరు వారికి పుట్టిన మిశ్రితజనమగు సమరయులు - మిశ్రిత ఆరాధన.

18వ అధ్యాయము 8+4+25=37వ

**అంశము :- పధమూడవ యూదా రాజగు హిజ్కియా పాలన.**

1-8వ. యూదారాజైన హిజ్కియా భక్తి కలిగిన ప్రారంభ దినములు.

9-12వ. అష్షూరు చెరకు వెళ్ళిన ఇశ్రాయేలు ప్రజలు.

13-37వ. అష్షూరు రాజు యెరూషలేమును ముట్టడివేయుట.

19వ అధ్యాయము 7+12+18=37వ

**అంశము :- యూదారాజైన హిజ్కియా ప్రార్థన - అష్షూరీయులపై జయము.**

1-7వ. హిజ్కియా ప్రవక్తయైన యెషయాకు పంపిన వర్తమానము - యెషయా జవాబు.

8-19వ. అష్షూరు రాజు యూదారాజగు హిజ్కియాను దూషించుట - హిజ్కియా

యెహోవాను ప్రార్థించుట. 20-37వ. దేవుడు అష్షూరీయులను నాశనము చేయుట.

20వ. అధ్యాయము 7+4+2+6+2=21వ

**అంశము:- హిజ్కియా మరణ కరమైన రోగము బాగవుట - ఆత్మీయపతనము.**

1-7వ. హిజ్కియా మరణము నుండి తప్పించబడుట.

8-11వ. హిజ్కియాకు దేవుడిచ్చిన సూచన.

12-13వ. బబులోను దూతలకు దేవుని సెలవు లేకయే చూపుట.

14-19వ. దేవుడిచ్చిన హెచ్చరిక. 20-21వ. హిజ్కియా మరణము.

21వ అధ్యాయము 9+9+8=26వ

**అంశము :- యూదా రాజులగు మనష్షే, ఆమోనులు.**

1-9వ. మనష్షే రాజు యొక్క చెడుతనము.

10-18వ. చెడుతనమును బట్టి శిక్షింతునని దేవుడు సెలవిచ్చుట - మనష్షే మరణము.

19-26వ. పదహైదవ యూదారాజగు ఆమోను చెడ్డ జీవితము.

22వ అధ్యాయము 7+6+7=20వ

**అంశము :- పదహారవ యూదా రాజగు యోషీయా - మందిరమును బాగుచేయుట.**

1-7వ. యోషీయా మందిరమును బాగాచేయుట.

8-13వ. మందిరమందు దొరికిన గ్రంథమును చదివి తన్నుతాను తగ్గించుకొనిన రాజు.

14-20వ. ప్రవక్తియగు హుల్దా యొద్ద విచారించుట.

23వ అధ్యాయము 3+17+10+5+2=37వ

**అంశము :- యోషీయా దినములలో ఉజ్జీవము.**

**1-3వ. జనులను సమకూర్చి నిబంధన స్థిరపచుట.**

4-20వ. గొప్ప ఉజ్జీవము. 21-30వ. అసమానమైన పస్కాపండుగ.

31-35వ. పదిహేడవ యూదారాజగు యెహోయాహాజు చరిత్ర

36-37వ. యెహోయాకీము యూదాపై రాజగుట.

24వ అధ్యాయము 7+10+3=20వ

**అంశము :- చివరి ముగ్గురు యూదా రాజుల చరిత్ర**

1-7వ. పదునెనిమిదవ యూదా రాజగు యెహోయాకీము చరిత్ర.

8-17వ. పంతొమ్మిదవ యూదారాజగు యోహోయాకీను చరిత్ర.

18-20వ. ఇరువదియవ యూదారాజగు సిద్కియా చరిత్ర.

25వ అధ్యాయము 7+7+8+4+4=30వ.

**అంశము :- సిద్కియా చివరి దినములు - బబులోను చెర**

1-7వ. యూదారాజైన సిద్కియా బబులోను వారిచే చెరపట్టబడుట.

8-14వ,15-22వ. యూదా వారందరు చెరపట్టబడుట.

23-26వ. అధిపతిగా నియమించబడిన గెదల్యా మరణము - యూదాలో మిగిలిన జనులందరు ఐగుప్తుకు పారిపోవుట.

27-30వ. యూదా రాజైనయెహోయాకీను చెర నుండి విడుదల పొందుట.

## దినవృత్తాంతములు మొదటిగ్రంథము

దినవృత్తాంతములు రెండు గ్రంథములు ముందుగా హెబ్రీబాషలో ఒకే గ్రంథముగా నుండి క్రీ.పూ. 285-247లో గ్రీకు భాషలోనికి అనువదించబడినపుడు రెండు గ్రంథములుగా చేయబడినవి. ఈ గ్రంథములలోని చరిత్ర, దేశచరిత్ర సంగతులు, దినచర్యలు కలిగినదైనందున వీటిని దినవృత్తాంతముల గ్రంథము అనిరి.దేవుని యందు భయభక్తులు కలిగి దేవుని దృష్టికి యదార్థముగా జీవించుటవలన కలుగు ఆశీర్వాదములు, ఆలాగులేని యెడల కలుగు నష్టములు / శ్రమలు ప్రాముఖ్యముగా ఈ గ్రంథములందు చూతుము. దినవృత్తాంతములు మొదటి గ్రంథమందు **1-11 అధ్యాయములలో ఆదామునుండి రాజైన సౌలు వంశావళులు** సౌలు మరణవివరములు కలవు. తదుపరి దావీదు యూదా, ఇశ్రాయేలు వారికి రాజై వివిధ రాజ్యములను జయించాడు. కిర్యాత్యారీమునుండి మందసమును యెరూషలేముకు తెచ్చాడు. కనుక **11-20 అధ్యాయములు రాజైన దావీదు - రాజ్యము, మందసము** అని విభజించవచ్చును. దావీదు మందిరమును నిర్మించ తలపెట్టగా దేవుడు నాతాను ప్రవక్త ద్వారా సొలొమోను మందిరమును నిర్మించవలెనని చెప్పాడు. కనుక దావీదు మందిర నిర్మాణమునకు అవసరమైన సామాగ్రిని, పనివారిని సమకూర్చి నిర్మాణముని గూర్చి కుమారుడైన సొలొమోనును హెచ్చరించాడు. కనుక **21-29 అధ్యాయములలో దావీదు - మందిరము** ప్రముఖ్యాంశములు.

### దినవృత్తాంతములు మొదటిగ్రంథ విభజన

గ్రంథకర్త :- ఎజ్రా? కాలము : క్రీపూ. 450?

అధ్యాయముల విభజన 10+10+9=29వ అధ్యాయము

**1) 1-10వ. అధ్యాయములు ఆదామునుండి రాజైన దావీదు వరకు వంశావళులు**

1అధ్యా. ఆదామునుండి యాకోబు వరకు వంశావళి.

2 అధ్యా. యాకోబు నుండి రాజైన దావీదు వరకు వంశావళి.

3 అధ్యా. దావీదు నుండి యూదుల బబులోను చెరవరకు వంశావళి.

4 అధ్యా. యూదా, షిమ్యోను గోత్రికుల వంశావళి.

5 అధ్యా. యోర్దానుకు తూర్పుననున్న రూబేను, గాదు, మనష్షే అర్థ గోత్రీకుల వంశావళి.

6 అధ్యా. లేవీ గోత్రికుల వంశావళులు - పట్టణములు.

7 అధ్యా. ఇశ్రాయేలీయుల ఆరు గోత్రముల వంశావళి.

8 అధ్యా. బెన్యామీను గోత్రీకుల వంశావళి.

9 అధ్యా. బబులోను చెరపిమ్మట యెరూషలేము పట్టణములో నివసించిన వారు-సౌలుకుటుంబము.

10 అధ్యా. రాజైన సౌలు మరణము

**2) 11-20 అధ్యా. రాజైన దావీదు - రాజ్యము మందసము**

11 అధ్యా. దావీదు రాజగుట-దావీదు పరాక్రమ శాలుల వివరములు

12 అధ్యా. దావీదునకు సహాయము చేసినవారు

13 అధ్యా. దావీదు మందసమును కీదోను కళ్లంనొద్దకు తెచ్చుట-ఉజ్జా మరణము

14 అధ్యా. ఫిలిష్తీయులపై దావీదు జయము.

15 అధ్యా. దావీదు మందసమును యెరూషలేముకు తెచ్చుట.

16 అధ్యా. దావీదు మందసము కొరకు యెరూషలేములో చేసిన ఏర్పాటు.

17 అధ్యా. మందిరము నిర్మించవలెనన్న దావీదు కోరిక-దావీదుతో దేవుడు నిబంధన చేయుట.

18 అధ్యా. దావీదు మోయాబీయులను ఇతర రాజులను జయించుట.

19 అధ్యా. దావీదు అమ్మోనీయులను ఇతర రాజులను జయించుట

20 అధ్యా. దావీదు ఫిలిష్తీయులను ఇతర రాజులను జయించుట

**3) 21-29 అధ్యా. రాజైన దావీదు - మందిరము**

21 అధ్యా. దావీదు జనసంఖ్య చేసి పాపముచేయుట.

22 అధ్యా. దావీదు మందిరము కొరకు సామగ్రిని సిద్ధపరచుట.

23 అధ్యా. దావీదు లేవీయులకు విధులను నిర్ణయించుట.

24 అధ్యా. దావీదు గాయకులను నిర్ణయించుట.

25 అధ్యా. దావీదు వాయిద్యములను వాయించు వారిని నిర్ణయించుట.

26 అధ్యా. దావీదు ద్వారపాలకులను, బొక్కసమును కాయువారిని న్యాయాధిపతులను నిర్ణయించుట.

27 అధ్యా. దావీదు యొక్క రాజ్యసంబంధమైన అధిపతులు.

28 అధ్యా. ప్రజలకు, సొలొమోనుకు దావీదు చివరి హెచ్చరిక.

29 అధ్యా. దావీదు ప్రజలు మందిరమునకు ప్రోగుచేయుట-దావీదు మరణము.

## మొదటి దినవృత్తాంతములు గ్రంథము

1వ. అధ్యాయము 27+27=54వ.

**అంశము :- ఆదాము నుండి యాకోబు, ఎదోము అనబడిన ఏశావు వరకు వంశావళులు.**

1-27వ. ఆదాము నుండి అబ్రహాము వరకు వంశావళులు.

28-54వ. అబ్రహాము కుమారులు, ఎదోము సంతతి వంశావళులు.

2వ. అధ్యాయము 5+4+8+7+17+14=55వ

**అంశము :- యాకోబు నుండి దావీదు వరకు వంశావళి.**

1-5వ. యూదా కుమారులు, 6-9వ. జెరహువంశము.

10-17వ. రాము వంశము 18-24వ. హెబ్రోను కుమారుడైన కాలేబు వంశావళి.

25-41వ. యెరహ్మెయేలు వంశము 42-55వ. యెరహ్మెయేలు కుమారుడైన కాలేబు వంశము.

3వ అధ్యాయము 9+7+8=24వ

**అంశము :- దావీదు నుండి యూదులు బబులోను చెరకు వెళ్ళువరకు వంశావళులు**

1-9వ. దావీదు కుమారులు.

10-16వ. బబులోను చెరవరకు దావీదు కుమారుల వంశావళి.

17-24వ. బబులోను చెర తరువాత దావీదు వంశావళి.

4వ. అధ్యాయము 23+20=43వ

**అంశము :- యూదా షిమ్యోను గోత్రీకుల వంశావళి.**

1-23వ. యూదా గోత్రీకుల వంశావళి. 24-43వ. షిమ్యోను గోత్రీకుల వంశావళి.

5వ. అధ్యాయము

**అంశము :-యోర్దానుకు ఆవలనున్న రూబేను, గాదు, మనష్షే అర్ధ గోత్రీకుల వంశావళులు**

1-10వ. రూబేను గోత్రీకుల వంశావళి. 11-17వ. గాదు గోత్రీకుల వంశావళి.

18-22వ. యుద్ధ మందు నేర్పరులు - వారి జయము.

23-26వ. మనష్షే అర్ధ గోత్రీకుల వంశావళి.

6వ. అధ్యాయము 15+15+18+5+28=81వ

**అంశము :- లేవీ గోత్రీకుల వంశావళులు - పట్టణములు.**

1-15వ. ప్రధాన యాజకుల వంశావళి. 16-30వ. లేవీ కుమారుల వంశావళి.

31-48వ. గాయకుల వంశావళి. 49-53వ. యాజకుల విధులు.

54-81వ. యాజకుల కివ్వబడిన పట్టణములు.

7వ. అధ్యాయము 5+7+1+6+10+11=40వ

**అంశము :- ఇశ్రాయేలీయుల ఆరుగోత్రముల వారి వంశావళులు**

1-5వ. ప్రధాన యాజకుల వంశావళి. 6-12వ. బెన్యామీను వంశావళి.

13వ. నఫ్తాలి వంశావళి, 14-19వ. మనష్షే వంశావళి.

20-29వ. ఎఫ్రాయీము వంశావళి, 30-40వ. ఆషేరు వంశావళి

8వ. అధ్యాయము 14+14+12=40వ

**అంశము :- బెన్యామీను గోత్రీకుల వంశావళి**

1-28వ. బెన్యామీను వంశావళి. 29-40వ. సౌలు వంశావళి.

9వ. అధ్యాయము 8+8+9+9+10=44వ

అంశము :- బబులోను చెర పిమ్మట యెరూషలేములో నున్న వారి వివరములు - సౌలు రాజు కుటుంబము

1-8వ., 7-16వ. చెరపిమ్మట యెరూషలేమందున్న వారు.

17-25వ., 26-34వ. ద్వారపాలకుల వివరములు.

35-44వ. సౌలు రాజు వంశావళి.

10వ. అధ్యాయము 7+7=14వ

**అంశము :- ఫిలిష్తీయులతో ఇశ్రాయేలీయుల యుద్ధము - సౌలు రాజు మరణము**

1-7వ. సౌలు కుమారుల మరణము. 8-14వ. మరణమునకు కారణములు

11వ. అధ్యాయము 9+8+8+11+11=47వ

**అంశము :- దావీదు నొద్దకు వచ్చిన వీరులు**

1-9వ. దావీదు రాజుగా అభిషేకించబడుట-యెరూషలేమును వశపరచుకొనుట

10-17వ., 18-25వ. దావీదును పట్టాభిషేకము చేయుటలో సహాయము చేసిన పరాక్రమశాలులు.

26-36వ., 37-47వ. సైన్యములో చేరిన పరాక్రమశాలులు.

12వ. అధ్యాయము 22+18=40వ

**అంశము :- దావీదునకు సహాయము చేసినవారు.**

1-22వ. దావీదునకు సహాయము చేయుటకుసిక్లగునకు వచ్చిన బెన్యామీనీయులగు సౌలు బంధువులు

23-40వ. దావీదునకు సహాయము చేయుటకు హెబ్రోనునకు వచ్చిన ఇశ్రాయేలీయులు.

13వ అధ్యాయము 5+6+3=14వ

**అంశము :- దావీదు మందసమును కిర్యాత్యారీములో అబీనాదాబు ఇంటి నుండి తెచ్చుట.**

1-5వ. దావీదు మందసమును తెచ్చుటను గూర్చి ఆలోచించుట

6-11వ. మందసమును తెచ్చుటలో అక్రమము బట్టి మరణించిన ఉజ్జా

12-14వ. మందసమును బట్టి దీవించబడిన ఓబేదెదోము.

14వ.అధ్యాయము 2+5+5+5=17వ

**అంశము :- ఫిలిష్తీయులపై దావీదు జయములు**

1-2వ. దేవుడు దావీదును రాజుగా స్థిరపరచుట. 3-7వ. దావీదు కుటుంబవివరములు.

8-12వ. దావీదు ఫిలిష్తీయులతో యుద్ధమందు జయించుట.

13-17వ. దావీదు రెండవసారి ఫిలిష్తీయులతో యుద్ధమందు జయించుట.

15వ. అధ్యాయము 14+15=29వ

**అంశము :- దావీదు మందసమును యెరూషలేముకు తెచ్చుట.**

1-14వ. మందసమును తెచ్చుటకు లేవీయులను సిద్ధపరచి ప్రతిష్ఠించిన దావీదు.

15-29వ. మందసమును యెరూషలేము లోనికి తెచ్చుట.

16వ. అధ్యాయము 6+16+14+7=43వ

**అంశము :- దావీదు మందసము కొరకు చేసిన ఏర్పాట్లు**

1-6వ. మందసమును గుడారములో ఉంచుట-లేవీయులను ఏర్పరచుట.

7-22వ. కీర్తన 105 లోనున్న స్తుతి వివరము.

23-36వ. కీర్తన 96లోనున్న స్తుతి వివరము. 37-43వ. అనుదినసేవా విధానము.

17వ. అధ్యాయము 14+13=27వ

**అంశము :- మందిరము కట్టవలెనన్న దావీదు కోరిక-దావీదుతో దేవుడు చేసిన నిబంధన.**

1-14వ. మందిరము కట్టవలెనన్న దావీదు కోరికకు దేవుడు తన చిత్తమును తెలుపుట.

15-27వ. దావీదు చేసిన ప్రార్థన.

18వ. అధ్యాయము 13+4=17వ

**అంశము :- దావీదు మోయాబీయులను ఇతర రాజులను జయించుట**

1-13వ. దావీదు పోయిన చోట్లనెల్ల దేవుడిచ్చిన జయము.

14-17వ. దావీదు పాలనలోని అధిపతులు.

19వ. అధ్యాయము 5+5+5+4=19వ

**అంశము :- దావీదు అమ్మోనీయులను సిరియనులను జయించుట.**

1-5వ. మేలు చేసిన దావీదుకు కీడు చేసిన అమ్మోనీయులు.

6-10వ. అమ్మోనీయులపై యుద్ధము.

11-15వ. అమ్మోనీయులను జయించిన దావీదు.

16-19వ. సిరియనులను జయించిన దావీదు.

20వ. అధ్యాయము 3+5=8వ

**అంశము :- దావీదు మరలా అమ్మోనీయులను, ఫిలిష్తీయులను ఓడించుట.**

1-3వ. దావీదు అమ్మోనీయులను ఓడించుట.

4-8వ. దావీదు ఫిలిష్తీయులను ఓడించుట.

21వ. అధ్యాయము 6+12+12=30వ

**అంశము :- దావీదు జనసంఖ్య చేసి పాపము చేయుట.**

1-6వ. దావీదు జనులను లెక్కించుట. 7-18వ. జనులను లెక్కించిన పాపానికి శిక్ష.

19-30వ. బలిద్వారా తొలిగిపోయిన శిక్ష.

22వ. అధ్యాయము 5+5+6+3=19వ

**అంశము :- దావీదు మందిరము కొరకు సామగ్రిని సిద్దపరచుట**

1-5వ. సకలదేశములలో అందమైన మందిరము కొరకు దావీదుచే సామగ్రి సమకూర్పు.

6-10వ. మందిర నిర్మాణమును గూర్చి దావీదు దేవుని ఆజ్ఞను సొలమోనుకు చెప్పుట.

11-16వ. దావీదు కష్ట స్థితిలో మందిరము కొరకు సమకూర్చిన సామగ్రి.

17-19వ. దావీదు మందిరమునకు సహాయము చేయమని తన అధిపతులకు సెలవిచ్చుట.

23వ. అధ్యాయము 5+6+9+3+4+4=31వ

**అంశము :- దావీదు వివిధ పనులకు లేవీయులను నియమించుట.**

1-5వ. లేవీయులను మందిర వివిధ పనులకు నియమించుట.

6-11వ. మందిర పనికి గెర్షోనీయులలో నియమించబడిన వారు.

12-20వ. మందిరపనికి కహాతీయులలో నియమించబడిన వారు.

21-23వ. మందిరపనికి మెరారీయులలో నియమించబడినవారు.

24-27వ. మందిరపనికి నియమించబడిన లేవీయుల వయస్సు 30 నుండి 20 సం॥ తగ్గించబడుట.

28-31వ. లేవీయులు అహరోను సంతతియైన యాజకుల క్రింద చేయవలసిన పనులు.

24వ. అధ్యాయము 6+6+7+6+6=31వ

**అంశము :- దావీదు యాజకులను తరగతి ప్రకారము నిర్ణయించుట**

1-6వ. యాజకుల నియామకము. 7-12వ., 13-19వ. 24యాజకులు, పెద్దల పేరులు.

20-25వ. 26-31వ. మిగిలిన లేవీయులపేరు.

25వ. అధ్యాయము 8+23=31వ

**అంశము :- దావీదు గాయకులను వాయిద్యములు వాయించువారిని నిర్ణయించుట**

1-8వ. గాయకుల నియామకము.

9-31వ. గాయకులను 24 తరగతులుగా విభజించుట.

26వ. అధ్యాయము 19+13=32వ

**అంశము :- దావీదు ద్వారపాలకులను బొక్కసములు కాయువారిని నిర్ణయించుట**

1-19వ. ద్వారపాలకుల నియామకము. 20-32వ. పెద్దలను నియమించుట.

27వ. అధ్యాయము 7+8+9+10=34వ

**అంశము :- దావీదు యొక్క రాజ్య సంబంధమైన అధిపతులు**

1-7వ., 8-15వ నెలలవారిగా సేవచేయు సహస్రాధిపతులు, శతాధిపతులు.

16-24వ. ప్రజలపై గోత్రములవారిగా అధిపతులు.

25-34వ. రాజు ఆస్తిపై అధిపతులు - దేశాధిపతులు.

28వ. అధ్యాయము 8+2+8+3=21వ.

**అంశము :- మందిరము గూర్చి దావీదు ఇచ్చిన చివరి హెచ్చరిక**

1-8వ. దావీదు అధిపతులతో మాటాలాడుట

9-10వ. దావీదు సొలొమోనుతో మాటాలాడుట

11-18వ. దావీదు సామాగ్రిని అప్పగించుట

19-21వ. దావీదు సొలొమోనుతో మాటాలాట

29అధ్యాయము 9+12+9=30వ

**అంశము :- దావీదు, ప్రజలు మందిర నిర్మాణమునకు ఇచ్చుట**

1-9వ. దావీదు, అధిపతులు మందిర నిర్మాణమునకిచ్చుట

10-21వ. దావీదు స్తుతితో ప్రార్థించి సొలొమోనును రాజుగా అభిషేకించుట

22-30వ. దావీదు మరణవివరము

## దినవృత్తాంతములు రెండవ గ్రంథ పరిచయము

రాజైన దావీదు మరణించాక కుమారుడైన సొలొమోను రాజై దేవుని ఆజ్ఞ ప్రకారము యెరూషలేములో మందిరమును ఏడు సంవత్సరములో నిర్మించాడు. **1-9 అధ్యా. సొలొమోను రాజు చరిత్ర** కలదు. 1వ. అధ్యాయములో సొలొమోనుకు దేవుడిచ్చిన జ్ఞాన సంపద వివరములు కలవు. 2వ అధ్యాయములో సొలొమోను సిద్ధపడి 3వ అధ్యాయములో మందిర... నిర్మాణము ప్రారంభించాడు. 4వ అధ్యాయములో మందిరనిర్మాణము క్రీ.పూ.967-960మధ్య ముగించబడినవి. 5వ అధ్యాయములో మందసము మందిరములోనికి తెబడినది. 6-7 అధ్యాయములలో సొలొమోను ప్రార్థించి క్రీ.పూ. 959లో మందిరమును ప్రతిష్ఠించెను. 8వ అధ్యాయములో పట్టణములను, తన రాజనగరును 13 సంవత్సరములో కట్టించిన వివరములు కలవు. 9వ అధ్యాయములో సంపద వివరములు సొలొమోను చివరి దినములు మరణించిన సంగతులు కలవు. **10-20 అధ్యాయములో నలుగురు యూదారాజులు చరిత్ర** కలదు. **21-28 అధ్యాయములో 8 మంది యూదారాజుల చరిత్ర** కలదు. ఈ భాగమందు ఒక్కొక్క అధ్యాయములో ఒక్కొక్క రాజు చరిత్ర ఉండుట గమనించగలము. **29-36 అధ్యాయములలో చివరి 8మంది యూదా రాజుల చరిత్ర** కలదు. 36అధ్యాయములో యూదులు బబూలోను చెరకు మొదటి సారి క్రీస్తు పూర్వము 606లో యెహోయాకీము దినములలో వెళ్ళిరి. రెండవసారి క్రీ.పూ. 597లో యెహోయాకీను రాజుదినములలో వెళ్ళిరి. మూడవ సారి క్రీ.పూ. 586లో యూదా చివరి రాజైన సిద్కియా దినములలో వెళ్ళిరి. క్రీ.పూ. 606 నుండి 536 వరకు (కొన్ని ప్రాంతములలో క్రీ.పూ. 586-516వరకు) 70 సంవత్సరములు బబులోను చెరలో ఉండగా భూమికి 2వదిన36:21 ప్రకారము విశ్రాంతి లభించినది. క్రీ.పూ.536లో పారశీకరాజైన కోరేషు ద్వారా చెరనుండి విడుదల పొంది యెరూషలేముకు తిరిగివచ్చిరి.

### దినవృత్తాంతములు రెండవ గ్రంథ విభజన

గ్రంథకర్త :- ఎజ్రా? కాలము : క్రీ.పూ.450?

గ్రంథవిభజన 9+11+8+8=36 అధ్యాయము

**1) 1-9 అధ్యాయములు సొలొమోను రాజు చరిత్ర**

1 అధ్యాయము సొలొమోనుకు దేవుడిచ్చిన జ్ఞానము, ఐశ్వర్యము, సంపద.
2 అధ్యాయము సొలొమోను సిద్ధపాటు- మందిరమునకు మ్రానులను పనివారిని సమకూర్చుట.
3 అధ్యాయము సొలొమోనుచే మందిర నిర్మాణము.
4 అధ్యాయము సొలొమోను మందిరసామానులు సమకూర్చుట-నిర్మాణము ముగించుట.
5 అధ్యాయము సొలొమోను మందసమును మందిరములోనికి తెచ్చుట.
6 అధ్యాయము సొలొమోను మందిరములో చేసిన ప్రకటన, ప్రార్థన.
7 అధ్యాయము సొలొమోను మందిరమును ప్రతిష్ఠించుట.
8 అధ్యాయము సొలొమోను పట్టణములను కట్టించుట.

9 అధ్యాయము సొలొమోను, షేబదేశపు రాణి- సొలొమోను సంపద, సొలొమోను మరణము

**2) 10-20 అధ్యాయములు రెహబాము, అబీయా, ఆసా, యెహోషాపాతు అను నలుగురు యూదారాజుల చరిత్ర**

10 అధ్యాయము రెహబాము, రాజగుట-రాజ్యము రెండగుట.

11 అధ్యాయము రెహబాము రాజ్యపాలన.

12 అధ్యాయము రాజ్యపతనము-మరణము.

13 అధ్యాయము రాజైన అబీయా చరిత్ర.

బి) 14-16వ. అధ్యాయము మంచి రాజైన ఆసా.

14 అధ్యాయము రాజైన ఆసా జయ జీవితము.

15 అధ్యాయము రాజైన ఆసారాజ్యపాలన.

16 అధ్యాయము రాజైన ఆసా అవిధేయత - ముగింపు.

సి) 17-20వ. అధ్యాయము మంచి రాజైన యెహోషాపాతు చరిత్ర.

17 అధ్యాయము యెహోషాపాతు యొక్క భక్తి జీవితము.

18 అధ్యాయము యెహోషాపాతు యొక్క భక్తిహీనత.

19 అధ్యాయము యెహోషాపాతు పాలన.

20 అధ్యాయము యెహోషాపాతు విజయము.

**3) 21-28 అధ్యాయము ఎనిమిది మంది యూదారాజుల చరిత్ర**

21 అధ్యాయము చెడ్డరాజైన యెహోరాము చరిత్ర.

22 అధ్యాయము చెడ్డరాజగు అహజ్యా చరిత్ర.

23 అధ్యాయము చెడ్డ రాణియగు అతల్యా చరిత్ర.

24 అధ్యాయము మంచిరాజగు యోవాషు చరిత్ర.

25 అధ్యాయము మంచిరాజగు అమజ్యా చరిత్ర.

26 అధ్యాయము మంచిరాజగు ఉజ్జియా చరిత్ర.

27 అధ్యాయము మంచి రాజగు యోతాము చరిత్ర.

28 అధ్యాయము చెడ్డ రాజగు ఆహాజు చరిత్ర.

**4) 29-36 అధ్యాయములు చివరి ఎనిమిది మంది యూదా రాజుల చరిత్ర**

ఎ) 29-32 అధ్యాయములు రాజైన హిజ్కియా చరిత్ర.

29 అధ్యాయము హిజ్కియా మందిరమును పవిత్ర పరచుట.

30 అధ్యాయము హిజ్కియా పస్కాను ఆచరించుట.

31 అధ్యాయము హిజ్కియా ప్రభువుకిచ్చుట-పనిచేయుట.

32 అధ్యాయము హిజ్కియా ప్రభువును ప్రార్థించి యూదా ప్రజలను కాపాడుట.

బి) 33 అధ్యాయము యూదా చెడ్డ రాజులైన మనష్షే ఆమోనుల చరిత్ర.

సి) 34-35 అధ్యాయము యూదా మంచి రాజైన యోషీయా చరిత్ర.

34 అధ్యాయము యోషీయా పట్టణములను మందిరమును పవిత్రపరచుట

35 అధ్యాయము యోషీయా పస్కా ఆచరించుట.

36 అధ్యాయము యూదా చివరి నలుగురు చెడ్డరాజులైన, యెహోయాహాజు, యెహోయాకీము, యెహోయాకీను, సిద్కియాల చరిత్ర. యూదులు బబులోనులో 70 ఏండ్ల చెరలో నుండి విడుదలై తిరిగివచ్చి మందిరమును కట్టిరి.

## రెండవదినవృత్తాంతముల గ్రంథము

1వ. అధ్యాయము 6+6+5=17వ

**అంశము :- సొలొమోనుకు దేవుడిచ్చిన జ్ఞానము, ఐశ్వర్యము, సంపద**

1-6వ. గిబియోను నందున్న సమాజపు గుడార మందిరము నందు దహనబలులర్పించుట

7-12వ. దేవుని ప్రార్థించిన సొలొమోను-దేవుని నుండి జ్ఞానమును ఐశ్వర్యమును ఘనతను పొందిన సొలొమోను.

13-17వ. సొలొమోనుకు కలిగిన ఐశ్వర్యము.

2వ. అధ్యాయము 10+6+2=18వ

**అంశము :- సొలొమోను సిద్ధపాటు-మందిరమునకు మ్రానులను పనివారిని సమకూర్చుట.**

1-10వ. సొలొమోను తూర్పు రాజైన హీరాముకు పనివారిని పంపుమని వ్రాసిన లేఖ.

11-16వ. తూరు రాజైన హీరాము ఒక ప్రజ్ఞగలపనివానిని పంపుట.

17-18వ. సొలొమోను దావీదు నియమించిన పనివారిని లెక్కించుట.

3వ. అధ్యాయము 4+3+3+3+4=17వ

**అంశము :- సొలొమోనుచే మందిర నిర్మాణము**

1-4వ. మందిర స్థలము - వెలుపలి కొలతలు.

5-7వ. మందిరపు పెద్ద గది వివరములు.

8-10వ, 11-13వ. పరిశుద్ధ స్థలము - అతి పరిశుద్ధ స్థలపు వివరములు.

14-17వ. మందిరపు తెరలు, స్తంబముల వివరములు.

4వ. అధ్యాయము 5+6+6+5=22వ

**అంశము :- సొలొమోను మందిర సామానులు సమకూర్చుట - నిర్మాణముగింపు**

1-5వ. బలిపీఠము, సముద్రమును (గంగాళము) చేయుట.

6-11వ. మందిర పని సమాప్తము.

12-17వ, 18-22వ. మందిర ఉపకరణముల వివరములు.

5వ అధ్యాయము 4+6+4=14వ

**అంశము :- సొలొమోను మందసమును మందిరములోనికి తెచ్చుట.**

1-4వ. ఇశ్రాయేలీయుల పెద్దలందరు రాగా లేవీయులు మందసమును ఎత్తుకొనుట.

5-10వ. లేవీయులు మందసమును మందిరములోవుంచుట.

11-14వ. మందిరములో యాజకుల స్తుతి.

6వ. అధ్యాయము 12+30=42వ

**అంశము :- సొలొమోను మందిరములో చేసిన ప్రకటన, ప్రార్థన.**

1-12వ. సొలొమోను చేసిన ప్రకటన.

13-42వ. సొలొమోను చేసిన ప్రార్థన.

7వ అధ్యాయము 11+11=22వ

**అంశము :- సొలొమోను మందిరమును ప్రతిష్ఠించుట.**

1-11వ. సొలొమోను మందిరమును ప్రతిష్ఠించుట.

12-22వ. సొలొమోనుకు దేవుడు ప్రత్యక్షమై సెలవిచ్చుట.

8వ అధ్యాయము 6+6+6=18వ

**అంశము :- సొలొమోను పట్టణములను కట్టించుట.**

1-6వ. సొలొమోను జయములు-పట్టణములను కట్టించుట.

7-12వ. దేశమందు శేషించిన కనానీయులను దాసులుగా చేయుట - ఇశ్రా యేలీయులను అధిపతులుగా చేయుట.

13-18వ. పండుగలు, యాజకత్వము (13-16వ) - బంగారును ఓఫీరు నుండి తెప్పించుట.(17-18వ).

9వ. అధ్యాయము 6+6+7+6+6=31వ

**అంశము :- సొలొమోను-షేబదేశపు రాణి, సొలొమోను సంపద-మరణము**

1-6వ.,7-12 సొలొమోను-షేబదేశపురాణి.

13-19వ. సొలొమోను సింహాసనము.

20-25వ. భూరాజులందరికంటే ఎక్కువైన ఐశ్వర్యము, జ్ఞానము.

26-31వ. సొలొమోను రాజ్యవిస్తరణ - మరణము.

10వ. అధ్యాయము 5+5+5+4=19వ

**అంశము :- రెహబాము రాజగుట - రాజ్యము రెండగుట.**

1-5వ. ఇశ్రాయేలీయులు యరోబాముతో కలిసి రాజైన రెహబాముకు చేసిన మనవి.

6-10వ. రాజైన రెహబాము ముందుగా పెద్దలతోను తర్వాత యవ్వనులతోను ఆలోచించుట.

11-15వ. రాజైన రెహబాము ఇశ్రాయేలీయులకిచ్చిన జవాబు.

16-19వ. రాజ్యము రెండుగా విడిపోవుట-పదిగోత్రములవారు యరోబామును రాజుగా చేసికొనుట.

11వ. అధ్యాయము 4+8+4+7=23వ

**అంశము :- యూదా మొదటి రాజైన రెహబాము రాజ్యపాలన.**

1-4వ. రెహబాము దేవుని మాట ప్రకారము పదిగోత్రముల వారిపై యుద్ధము చేయకుండుట.
5-12వ. రెహబాము పట్టణములను కట్టించుట.
13-16వ. యరోబాము, దయ్యములకు తాను చేయించిన దూడలకు యాజకుల నేర్పరచుట-యెహోవాను అనుసరించు ఇశ్రాయేలీయులు యెరూషలేముకు వచ్చుట.
17-23వ. యూదారాజైన రెహబాము కుటుంబ వివరములు.

12వ. అధ్యాయము 4+4+4+4=16వ

**అంశము :- రాజైన రెహబాము రాజ్యపతనము - మరణము.**

1-4వ. రాజైన రెహబాము ప్రజలు యెహోవాను విసర్జించుట-దేవుని సెలవుతో ఐగుప్తు రాజైన షీషకు యెరూషలేముపై దండెత్తుట
5-8వ. ప్రవక్తయైన షెమాయా సెలవుతో తమ్మును తాము తగ్గించుకొని ప్రార్థించిన రెహబాము రాజు ప్రజలు - త్వరలో రక్షణకలుగచేతునని దేవుడు సెలవిచ్చుట.
9-12వ. ఐగుప్తు రాజు దేవాలయమందలి బంగారు డాళ్ళను తీసికొనిపోవుట-రాజు ప్రజల తగ్గింపును బట్టి దేవుడు కోపము మానుట
13-16వ. రాజైన రెహబాము చివరి దినములు - మరణము

13వ అధ్యాయము 2+10+10=22వ

**అంశము :- యూదా చెడ్డరాజైన అబీయా చరిత్ర**

1-2వ. అబీయాపాలన
3-12వ. యూదారాజైన అబీయా ఇశ్రాయేలు రాజైన యరోబాముతో పలికిన మాటలు.
13-22వ. ఇశ్రాయేలు రాజైన యరోబాముపై యూదారాజైన రెహబాము విజయము - రాజైన అబీయా కుటుంబ వివరములు.

14వ అధ్యాయము 8+7=15వ

**అంశము :- యూదా మంచి రాజైన ఆసాజయజీవితము**

1-8వ. ఆసా జీవితము - ప్రభుత్వమునకు ప్రజలకు కలిగిన నెమ్మది-సైన్యము
9-15వ. ఆసా ప్రార్థన - దేవుడిచ్చిన విజయము.

15వ. అధ్యాయము 7+6+6=19వ

**అంశము :- యూదారాజైన ఆసా రాజ్యపాలన.**

1-7వ. ప్రవక్తయైన అజర్యా ద్వారా దేవుడు ఆసాను హెచ్చరించుట.
8-13వ. రాజు ప్రజలు తమ్మును తాము తగ్గించుకొని దేవుని సన్నిధిలో ప్రమాణము చేయుట.
14-19వ. పూర్ణ హృదయముతో చేసిన ప్రమాణమును బట్టి దేవుడిచ్చిన నెమ్మది.

16వ. అధ్యాయము 6+4+4=14వ

**అంశము :- రాజైన ఆసా అవిధేయత - ముగింపు**

1-6వ. యుద్ధము కలుగగా దేవుని వైపుచూడక రాజైన ఆసా సిరియారాజును నమ్ముకొనుట.
7-10వ. హెచ్చరించిన ప్రవక్తయైన హనానీని చెరసాలలో వేయుట.
11-14వ. ఆసా పాద మందు కలిగిన జబ్బు - మరణము.

17వ. అధ్యాయము 6+5+8=19వ

**అంశము :- యూదా మంచి రాజైన యెహోషాపాతు భక్తి జీవితము**

1-6వ. యెహోషాపాతు దేవుని మార్గ మందునడచుట.

7-11వ. ధర్మశాస్త్రమును బోధించుటకు పెద్దలను పంపుట-రాజ్యములో ప్రకటన.

12-19వ. కట్టించిన పట్టణములు - కలిగిన సైన్యబలము.

18వ. అధ్యాయము 11+11+12=34వ

**అంశము :- యూదారాజగు యెహోషాపాతు భక్తిహీనత.**

1-11వ. యెహోషాపాతు ఆహాబుతో కలిసి యుద్ధమునకు పోవుట-బయలు ప్రవక్తలను విచారించుట.

12-22వ. యెహోవా ప్రవక్తయైన మీకాయ యుద్ధమునకు వెళ్ళ వద్దని చెప్పుట.

23-34వ. యుద్ధమందు ఇశ్రాయేలు రాజైన ఆహాబు చనిపోవుట - యెహోవాకు మొరపెట్టిన యెహోషాపాతు తప్పించబడుట.

19వ. అధ్యాయము 3+4+4=11వ

**అంశము :- యూదా రాజగు యెహోషాపాతుపాలన**

1-3వ. రాజైన యెహోషాపాతును ప్రవక్తయైన హనానీ హెచ్చరించుట

4-7వ. రాజైన యెహోషాపాతు ప్రజలను హెచ్చరించి దేవుని వైపునకు మళ్ళించుట

8-11వ. యాజకులకు లేవీయులకు, పెద్దలకు రాజుయిచ్చిన హెచ్చరిక.

20వ. అధ్యాయము 12+9+9+7=37వ

**అంశము :- రాజైన యెహోషాపాతు విజయములు**

1-12వ. మోయాబీయులు, అమ్మోనీయులు యుద్ధమునకు రాగా దేవునికి ప్రార్థించుట

13-21వ. దేవుడు ప్రవక్త ద్వారాయిచ్చిన వర్తమానము - రాజు దేవుని స్తుతించుట

22-30వ. దేవుడిచ్చిన విజయము, సంపద నెమ్మది.

31-37వ. ఇశ్రాయేలు రాజైన అమజ్యాతో స్నేహము చేయుట-దుర్మార్గముగా ప్రవర్తించుట-మరణము.

21వ అధ్యాయము 5+5+5+5=20వ

**అంశము :- యూదా చెడ్డరాజగు యెహోరాము చరిత్ర.**

1-5వ. తండ్రియైన యెహోషాపాతు యెహోరామును రాజుగా చేయుట.

6-10వ. ఇశ్రాయేలు రాజైన ఆహాబు కుమార్తెను పెండ్లి చేసుకొని యెహోవా దృష్టికి చెడుగా ప్రవర్తించిన యెహోరాము.

11-15వ. యూదా ప్రజలను విగ్రహపూజకు లోపరచిన రాజుకు ప్రవక్తయైన ఏలియా వ్రాసిన ఉత్తరము.

16-20వ. రాజైన యెహోరాము చివరి దినములు.

22వ. అధ్యాయము 4+5+3=12వ

**అంశము :- యూదా చెడ్డ రాజగు అహజ్యా చరిత్ర-అతల్యా రాణియగుట**

1-4వ. తల్లి అతల్యా ద్వారా దుర్మార్గముగా ప్రవర్తించుట నేర్చుకొనిన అహజ్యా

5-9వ. తల్లి అతల్యా సహోదరుడైన ఇశ్రాయేలు రాజగు యెహోరాముతో కూడా యుద్ధమునకు వెళ్ళి యుద్ధ మందు మరణించిన అహజ్యా.

10-12వ. తల్లి అతల్యా రాజకుమారులనందరిని చంపుట-రాజకుమారుడైన యోవాషు తప్పించబడుట-అతల్యా ఆరు సంవత్సరములు పాలించుట.

23వ. అధ్యాయము 11+10=21వ.

**అంశము :- యోవాషు రాజుగా అభిషేకించబడుట - చెడ్డరాణియగు అతల్యా మరణము**

1-11వ. చెడ్డరాణియగు అతాల్యా పాలనలో ఏడవసంవత్సరమందు యోవాషు రాజుగా అభిషేకించబడుట.

12-21వ. అతల్యా మరణము - యోవాషు బయలు దేవత గుడిని పడగొట్టి దేవుని మందిరములో చేసిన కార్యములు.

24వ. అధ్యాయము 7+7+7+6=27వ

**అంశము :- యూదా మంచి రాజగు యోవాషు చరిత్ర.**

1-7వ. యూదారాజగు యోవాషు యొక్క మందిరము బాగు చేయవలెనన్న ఆలోచన

8-14వ. రాజైన యోవాషు లేవీయులకు ఆజ్ఞయిచ్చి మందిరమును యధాస్థితికి తెచ్చుట.

15-21వ. విగ్రహారాధికులైన ప్రజలు-హెచ్చరించిన జెకర్యా ప్రవక్తను రాల్ళురువ్వి చంపుట.

22-27వ. యెవాషు దేవుని చేత శిక్షింపబడుట - సేవకులు కుట్రచేసి చంపుట.

25వ. అధ్యాయము 4+8+4+8+4=28వ

**అంశము :- యూదా మంచి రాజగు అమజ్యా చరిత్ర**

1-4వ. అమజ్యా తన తండ్రిని చంపిన సేవకులను చంపుట. 5-12వ. ఎదోమీయులను జయించుట.

13-16వ.విగ్రహారాధన చేసిన రాజు. 17-24వ ఇశ్రాయేలు రాజగు యెహోయాషు చేత ఓడిపోవుట.

25-28వ. రాజైన అమజ్యా యెహోవాను అనుసరించుట మానివేయుట- అమజ్యా మరణము.

26వ. అధ్యాయము 5+5+5+5+3=23వ

**అంశము :- యూదా మంచి రాజగు ఉజ్జియా చరిత్ర**

1-5వ. యెహోవాను ఆశ్రయించినంతకాలము వర్ధిల్లుట.

6-10వ. దేవుడిచ్చిన అభివృద్ధి 11-15వ. దేవుడిచ్చిన స్థిరత 16-20వ. ఉజ్జీయా పతనము .21-23వ. ఉజ్జీయా మరణము.

27వ. అధ్యాయము 2+2+2+3=9వ

**అంశము :- యూదా మంచి రాజగు యోతాము చరిత్ర.**

1-2వ. యోతాము జీవితము. 3-4వ. యోతాము కట్టించినవి. 5-6వ. యెతాము విజయములు. 7-9వ. యోతాము చివరి దినములు - మరణము.

28వ. అధ్యాయము 5+6+4+7+5=27వ

**అంశము :- యూదా చెడ్డ రాజైన ఆహాజు చరిత్ర.**

1-5వ. ఆహాజు రాజు చెడు జీవితము 6-11వ. చెడు తనమును బట్టికలిగిన నష్టము.

12-15వ. ఇశ్రాయేలీయులు చెరపట్టిన యూదావారిని విడిచిపెట్టుట.

16-22వ. ఎదోమీయులు మరియు ఫిలిష్తీయుల ద్వారా కలిగిన నష్టము.

23-27వ. ఆహాజు చివరిదినములు

29వ. అధ్యాయము 11+8+6+11=36వ

**అంశము :- హిజ్కియా మందిరమును పవిత్రపరచుట**

1-11వ. మందిరమును ప్రతిష్ఠించుటకైన పిలుపు - లేవీయులను పురికొలుపుట

12-19వ. లేవీయులు తమ్మును ప్రతిష్ఠించుకొనుట - మందిరమును ప్రతిష్ఠించుట

20-30వ. ఆరాధన. 31-36వ. బలులు - కృతజ్ఞతార్పణలు

30వ. అధ్యాయము 9+9+9=27వ

**అంశము :- హిజ్కియా పస్కా ఆచరించుట.**

1-9వ. పస్కా పండుగకు యూదా ఇశ్రాయేలు దేశమందున్న వారందరిని ఆహ్వానించుట

10-18వ. పండుగకు ప్రజలు వచ్చుట-ప్రతిష్ఠించుకొనకుండ పస్కా భుజించిన ప్రజలు.

19-27వ. హిజ్కియా ప్రార్థించుట - అసమానమైన రీతిగా పండుగ నాచరించుట.

31వ. అధ్యాయము 2+9+8+2=21వ

**అంశము :- హిజ్కియా ప్రభువుకిచ్చుట - పనిచేయుట.**

1-2వ. విగ్రహములను పగులగొట్టుట. 3-11వ. దేవుని భాగము దేవునికిచ్చుట.

12-19వ. దేవుని సొమ్మును కాపాడుటకు ఖజానాదారులను నియమించుట.

20-21వ. హిజ్కియా యోగ్యత.

32వ. అధ్యాయము 8+11+4+10=33వ

**అంశము :- హిజ్కియా ప్రార్థించి ప్రజలను కాపాడుట**

1-8వ. అష్షూరు రాజు దండెత్తివచ్చుట. 9-19వ. అష్షూరు రాజు యెహోవాను దూషించుట

20-23వ. దేవుడు అష్షూరు రాజును శిక్షించుట

24-33వ. హిజ్కియా చివరి దినముల చరిత్ర.

33వ. అధ్యాయము 10+10+5=25వ

**అంశము :- చెడ్డ రాజులైన మనష్షే, ఆమోనుల చరిత్ర.**

1-10వ. యూదా రాజైన మనష్షే చెడుతనము.

11-20వ. మనష్షే మారు మనస్సు పొందుట - మిగిలిన జీవితము.

21-25వ. యూదా రాజైన ఆమోను చరిత్ర.

34వ. అధ్యాయము 10+9+8=27వ

**అంశము :- యోషీయా పట్టణమును మందిరమును పవిత్రపరచుట.**

1-7వ. యోషీయాపట్టణములను పవిత్రపరచుట. 8-14వ. మందిరమును పవిత్రపరచుట

15-21వ. మందిరమందు దొరికిన గ్రంథము. 22-28వ. ప్రవక్తి హుల్దా ప్రవచనము

29-33వ. రాజు ప్రజలు నిబంధన చేయుట.

35వ. అధ్యాయము 10+9+8=27వ

**అంశము :- యోషీయా రాజుకాలమందు పస్కా ఆచరణ.**

1-10వ. పస్కాపండుగ కొరకైన సిద్ధపాటు

11-19వ. మరెన్నడు జరుగని రీతిగా పస్కా పండుగ జరుగట

20-27వ. యోషీయా మరణము

36వ. అధ్యాయము 4+4+2+10+3=23వ

**అంశము :- చెడ్డవారైన చివరి నలుగురు యూదారాజులు**

1-4వ. యూదా చెడ్డ రాజైన యెహోయాహాజు చరిత్ర

5-8వ. యూదా చెడ్డ రాజైన యెహోయా కీము చరిత్ర

9-10వ. యూదా చెడ్డ రాజైన యెహోయా కీను చరిత్ర

11-20వ. యూదా చెడ్డ రాజైన సిద్కియా

21-23వ. యూదావారి పాపమును బట్టి కలిగిన బబూలోను శిక్ష.

----

# ఎజ్రా-నెహెమ్యా-ఎస్తేరు గ్రంథముల పరిచయము

ముందుగా పాతనిబంధన గ్రంథ సంక్షిప్త వివరణ చూద్దాము. అదికాండమునందు ఆదాము నుండి యోసేపు వరకు వ్రాయబడింది. మోషే నిర్గమకాండం మొదటిలో జన్మించాడు. ఆదాము నుండి మోషే పుట్టుక వరకు దాదాపు 2500 సంవత్సరములు (క్రీ.పూ. 4000-1520) దేవుడు కుటుంబ పితరుల నాయకత్వంలో ప్రజలను నడిపించాడు.

తర్వాత నిర్గమకాండము నుండి ద్వితీయోపదేశకాండము వరకు క్రీ.పూ. 1440లో 80 ఏండ్ల వయసులో నున్న మోషే నాయకత్వంలో 40 ఏండ్లు (క్రీ.పూ. 1440-1400) దేవుడు తన ప్రజలను ఆరణ్యములో నడిపించాడు. మొదటి సం॥ ఆరవనెల ప్రారంభము నుండి పన్రెండవనెల వరకు ఏడు నెలల కాలములో ప్రత్యక్ష గుడారము మోషే ద్వారా నిర్మించబడెను. యెహోషువ ద్వారా సుమారు 25-30 ఏండ్లు (1400-1370) దేశమును స్వతంత్రించు కొనునట్లు చేసాడు.తర్వాత, న్యాయాధిపతుల గ్రంథంలో సుమారు 310 సంవత్సరాలు న్యాయాధిపతుల ద్వారాను చివరి న్యాయాధిపతియైన సమూయేలు వరకు సుమారు 350 ఏండ్లు (క్రీ.పూ. 1370-1020) తన ప్రజటను కాపాడాడు.

ప్రజల కోరికపై సౌలును రాజుగా చేసి 40 సంవత్సరాలు (క్రీ.పూ. 1050-1010) గిబియా నుండి పరిపాలించాడు. తదుపరి దావీదును ఎన్నుకొని 40 సంవత్సరాలు (క్రీ.పూ. 1010-970) హెబ్రోను, యెరూషలేము నుండి పాలించాడు. దావీదు పితరుల కుటుంబ చరిత్ర రూతు గ్రంథ మందు కలదు. పిమ్మట సొలొమోనును నియమించి మరి 40 సంవత్సరాలు (క్రీ.పూ.970-930) పరిపాలించాడు. సొలొమోను తన పాలనలో నాల్గవ. సం॥ నుండి 11. సం॥ వరకు ఏడేండ్లలో యెరూషలేములో మందిరమును కట్టాడు. సౌలు, దావీదు, సొలొమోను పరిపాలనలు సమూయేలు రెండు గ్రంథాలలోను, మొదటి రాజులలోను కలవు.

తర్వాత క్రీ.పూ.930/933లో రాజ్యము రెండు భాగాలైంది. పైన ఉన్న 10 గోత్రముల ఇశ్రాయేలు వారిని షోమ్రోను, తిర్సాల నుండి 19మంది రాజుల ద్వారా 210 సంవత్సరాలు (క్రీ.పూ. 933-721) పాలించాడు. వీరందరు విగ్రహారాధికులై నందున యెషయా, హోషేయా, ఆమోసు, మీకాల ద్వారా ప్రవక్తల గ్రంథములందు హెచ్చరించాడు. అయినను మారు మనస్సు పొందనందున దేవుడు వీరిని క్రీ.పూ. 732, 721లలో రెండు విడతలుగా అష్షూరు చెరకు అప్పగించాడు. వీరు నేటికి తిరిగిరాలేదు.

క్రింద ఉన్న యూదా, బెన్యామీను రెండు గోత్రముల వారిని యెరూషలేము నుండి 20 మంది రాజుల ద్వారా సుమారు 350 సం॥ పరిపాలించాడు. వీరిలో 8 మంది మంచివారు. 12 మంది చెడ్డవారు. వీరి చెడుతనమును బట్టి వీరిని కూడా దేవుడు 70 ఏండ్లు (క్రీ.పూ. 606-536,) బబులోను చెరకు పంపాడు. సొలొమోను మందిరమును నిర్మించి, ప్రతిష్ఠించిన క్రీ.పూ. 959 నుండి క్రీ.పూ. 516 వరకు 442 సంవత్సరములలో 70 విశ్రాంతి సంవత్సరములు యూదులు బాకీపడి నందున క్రీ.పూ. 606 నుండి క్రీ.పూ. 536 వరకు (కొన్ని ప్రాంతాలలో 586-516 వరకు) భూమి విశ్రాంతిని పొందినది. ఇశ్రాయేలు, యూదా, పరిపాలనలు 1,2 రాజులు, 1,2 దినవృత్తాంతములందు కలవు.

యూదా వారిని కూడా మూడు దఫాలుగా (క్రీ.పూ. 606,597,586) చెరకు పంపాడు. మొదటి చెరలో (క్రీ.పూ. 606) ప్రముఖులైన దానియేలు, షద్రకు, మేషాకు, అబెద్నెగో ఉన్నారు. (దాని 1:1-7) రెండవ సారి చెరలో (597) అత్యంత ప్రముఖుడైన యెహెజ్కేలు ఉన్నాడు. (యెహె40:1) మూడవ విడత చెరలో (586) మందిరము, యెరూషలేము ప్రాకారము పడగొట్టబడ్డాయి. వీరి పాపాల గురించి, చెరల గురించి యెషయా, యిర్మీయా, విలాపవాక్యములు, యెహెజ్కేలు, దానియేలు, యోవేలు,

128లో...

# ఎజ్రా.6+4= 10అధ్యాయాలు

గ్రంథకర్త : ఎజ్రా కాలం : 536-457 = 80 సం॥

ఎజ్రా అనగా సహాయం అని అర్థం. రోమా 8:26 ప్రకారం పరిశుద్ధాత్మకు గుర్తు.

విభజన

1-6అ : మందిరము కట్టుట. 7-10 అ : అలంకరణ (దిద్దుబాటు)

***1-2 అ : యెరూషలేమునకు ప్రయాణం***

1అ. పనికి సిద్ధపాటు :- క్రీ.పూ. 536లో మందిరం కట్టవలెనని పారసీకుడగు కోరెషుకు దేవుడు ఆజ్ఞాపించగా ఉపకరణములను తీసుకుని యెహోషువ, జెరుబ్బాబెలుల నాయకత్వంలో 49, 897 మంది ప్రజలు బయలుదేరుట.

2అ.పనికి ప్రయాణము :- యెరూషలేమునకు వెళ్ళినవారి వివరాలు, తెచ్చిన సామాగ్రి వివరాలు.

3అ. పని ప్రారంభం :- బయలుదేరివచ్చిన 20సం॥ పైగల లేవీయులందరిని పనికి నియమించి దేవున్ని స్తుతించుచూ మందిరం పునాదివేయుట.

***4-5అ.పనికి ఆటంకాలు***

4అ. ఆటంకముల మధ్య పని నిలిచిపోవుట :- విరోధులైన వారు అర్తహషస్త రాజుకు అబద్ధములు చెప్పి పని అగిపోవునట్లు చేయగా క్రీ.పూ. 535లో పని ఆగిపోయెను.

5అ.ఆటంకముల మధ్య పని మరలా ప్రారంభం :- క్రీ.పూ. 520లో హగ్గయి, జెకర్యాల పురికొల్పుతో 15 సం॥రాలు ఆగిన మందిరపుపని ప్రారంభం.

6అ. పనిసమాప్తము :- 6:15 వచనం ప్రకారం దర్యావేషు రాజు ఏలుబడియందు 6వ సం॥ అనగా క్రీ.పూ. 515 సం॥లో మందిరపు పని సమాప్తి చేయబడెను. ప్రతిష్ఠింపబడి పస్కాపండుగ పులియని రొట్టెల పండుగలు జరుపుకొనిరి.

***7-8అ. పని, పనివారలు- అలంకరణ***

7అ. పనివారల నియామకము :- ధర్మశాస్త్రమందు ప్రవీణత కలిగి పరిశోధించిన ఎజ్రాను దేవుడు నియమించి బబులోను నుండి అర్తహషస్త కాలంలో యెరూషలేమునకు పంపాడు. క్రీ.పూ. 457లో ఎజ్రా 1756 మంది పనివారలతో బయలు దేరి వచ్చి యాజకులను లేవీయులను ఉపదేశకులను సహాయకులైన నెతీనీయులను నియమించి మందిరం అలంకరించాడు. మందిరం కార్యక్రమ విధులు కూడా నియమించాడు.

8అ. పనివారిని ప్రత్యేకించి పరికరములు అప్పగించుట :- యాజకులను మందిరం పరికరములు తీసుకుని యెరూషలేమునకు వచ్చి మందిరమునందుంచుట.

***9అ. ప్రార్థన*** :- ఎజ్రా యాజకులతోను, జనములతోను, కలిసి సమాజము యొక్క పవిత్రత కొరకై ప్రార్థించెను.

***10అ. పవిత్రత-దిద్దుబాటు*** :- యూదా బెన్యామీనీయుల వారు, యాజకులు, లేవీయులు, గాయకులు ద్వారపాలకులు తమపాపము ఒప్పుకొనుచూ, జీవితములు దిద్దుకొనుట.

నెహెమ్యా 6+7= 13 అధ్యాయాలు

గ్రంథకర్త : నెహెమ్యా కాలము : 445-425 = 20 సం॥

నెహెమ్యా అనగా ఆదరణ అని అర్థం. యోహాను 14:26 ప్రకారము పరిశుద్ధాత్మకు గుర్తు.

**విభజన**

1-6అ : యెరూషలేము ప్రాకారము కట్టుట 7-13అ : అలంకరణ (దిద్దుబాటు)

***1-2 అ : యెరూషలేమునకు ప్రయాణం***

1అ. పనికి సిద్ధపాటు :- పడిపోయిన ప్రాకారం గూర్చి వార్త విని ప్రార్థించి రాజుతో మనవి చేసి సిద్ధపడుట.

2అ. పనికి ప్రయాణము :- రాజు యొక్క సెలవుతో యెరూషలేమునకు సామాగ్రితో ప్రయాణం.

***3అ. పని ప్రారంభం :-*** క్రీ.పూ. 445లో పట్టణ ప్రాకారాలను పలురకాలైన పనివారలతో కట్టుటకు ప్రారంభించుట.

***4-5అ. పనికి ఆటంకాలు :-*** 4అ. అటకంములు మధ్య పని కొనసాగుట :- శత్రువులైన సన్బల్లటు, టోబీయా, గేషెముద్వారా ఆటంకములు కలిగినను పని కొనసాగెను.

5అ. స్వజనుల వలన ఆటంకాలు :- స్వజనులైన యూదుల వలన ఆటంకాలు కలిగినను మందిరం ప్రాకారపు పని కొనసాగెను.

***6అ. పని సమాప్తము :-*** 6:15 వచనం ప్రకారం 52 దినాలలో పని సమాప్తమాయెను.

***7-8అ. పని పనివారలు - అలంకరణ :-***

7అ. పనివారల నియామకము :- లేవీయులను, గాయకులను, పాలకులను నియమించి కోటకు అధిపతి అయిన హనానీ అధికారము క్రింద ఉండెను.

8అ. పని వివరము :- ధర్మశాస్త్ర గ్రంథమును ఎజ్రా ఉ॥ నుండి మ॥ వరకు 13 మంది పనివారలతో చదివి వినిపించగా 13 మంది లేవీయులు తాత్పర్యము చెప్పిరి. యెహోషువ దినాలు మొదలుకొని ఎన్నడు జరుగనట్లు 7 దినములు పర్ణశాలల పండుగ జరిగెను.

***9అ. ప్రార్థన :-*** నెహెమ్యా, జనులు, యాజకులతో కలసి ఉపవాసం ఉండి గోనెపట్ట కట్టుకొని పాపం ఒప్పుకొనుచూ దేవుని కార్యములు తలపోసుకొనుట.

***10-13అ. పవిత్రత-దిద్దుబాటు:-*** దేవుని మందిర కార్యక్రమ విషయాలలో యాజకులు, లేవీయులు, ద్వారపాలకులు గాయకులు అందరు కలసి స్థిరమైన నిబంధన చేసి వ్రాసుకుని ముద్రవేయుట.

11అ. అధికారులు పనివారలు యెరూషలేములోనే నివసించుటకై తీర్మాణము చేసుకొనిరి.

12అ. ప్రాకారములను క్రొత్త గీతములతో ప్రతిష్టించుకొనుట.

13అ. క్రీ.పూ. 432లో నెహెమ్యా. అర్తహషస్త రాజును దర్శించి యెరూషలేముకు తిరిగివచ్చి మందిరంలోని యాజకుల, లేవీయుల పోషణ విషయమై దిద్దుబాటును క్రీ.పూ. 424 వరకు జరిగించెను.

హబక్కూకు, జెఫన్యా ప్రవక్తల గ్రంథాలలో కలవు.

చెర ముగిసిన పిదప క్రీ.పూ. 536లో జెరుబ్బాబేలు, యెహోషువల నాయకత్వంలో దాదాపు 50 వేల మంది యూదులను **ఎజ్రా 1-2 అధ్యాయములలో యెరూషలేముకు 1000 మైళ్ళు నడిపించాడు.** క్రీ.పూ. 535లో పారశీకరాజైన కోరేషు అజ్ఞాప్రకారము **మందిరము పునాది 3వ అధ్యాయములో వేయబడింది.** శత్రువుల వలన **నాల్గవ అధ్యాయములో పని ఆగింది.** 15 సంవత్సరముల తర్వాత క్రీ.పూ. 520లో హగ్గయి, జెకర్యాల ప్రోత్సాహంలో ఆగిన పనిని **ఐదవ అధ్యాయములో తిరిగి ప్రారంభించారు.** క్రీ.పూ. 535-515 వరకు 20 ఏండ్లు నిర్మించబడి **6వ అధ్యాయములో మందిరము ప్రతిష్ఠించబడింది.** (ఎజ్రా 6:15)

క్రీ.పూ. 465లో అర్తహషస్త రాజయ్యాడు. ఇతని పరిపాలనలో క్రీ.పూ. 457లో ఎజ్రా 1756 మంది పనివారితో వచ్చి **ఎజ్రా ఏడవ అధ్యాయము నుండి ఎనిమిదవ అధ్యాయము వరకు మందిరమును అలంకరించి, పనివారలను నియమించుటకు** దేవుడు తోడ్పడ్డాడు. **9-10 అధ్యాయములలో ప్రార్థనతో యూదావారి జీవితములు దిద్దబడినవి.** వివరములు ఎజ్రా గ్రంథము నందు కలవు.

అహష్వేరోషు క్రీ.పూ. 485లో రాజై 479లో **ఎస్తేరును రాణిగా ఎస్తేరు గ్రంథము మొదటి అధ్యాయములో చేసుకున్నాడు. 2,3 అధ్యాయములలో మంత్రి యైన హామాను కుట్రను బట్టి యూదులు చంపబడవలెనని రాజు ఆజ్ఞాపించగా ఎస్తేరు 4,5 అధ్యాయములలో రాజుకు మనవి చేసి 6,7 అధ్యాయములలో హామాను చంపబడి యూదులు విడుదల పొందిరి. 8-10 అధ్యాయములలో మొర్దెకై ప్రధాన మంత్రియై యూదుల క్షేమాన్ని విచారించాడు.** వివరములు ఎస్తేరు గ్రంథంలో చూడగలము.

క్రీ.పూ. 445లో నెహెమ్యా అర్తహషస్త రాజాజ్ఞతో **యెరూషలేము పట్టణ ప్రాకారము నెహెమ్యా 1-3 అధ్యా కట్టనారంభింపచేశాడు.** ఆటంకముల మధ్య **పని 4-5 అధ్యాయములలో జరిగింది.** ఆరవ అధ్యాయములో **52 దినములలో ప్రాకారము కట్టి ముగించుటకు** దేవుడు కృపనిచ్చాడు. (నెహె6:15) నెహెమ్యా ద్వారా 7-8 అధ్యాయములలో **పనివారిని నియమించి,** అతని ప్రార్థన ద్వారా **9-10 అధ్యాయ ములలో** వారి **జీవితములు దిద్దాడు.** కొద్దికాలము అర్తహషస్త రాజు దగ్గరకు వెళ్ళిన నెహెమ్యా రెండవ సారి తిరిగి క్రీ.పూ.432లో యెరూషలేముకు వచ్చి క్రీ.పూ.424 వరకు **అనేక సంగతులు 11-13 అధ్యాయములలో క్రమపరచెను.** వీటి వివరములు నెహెమ్యా గ్రంథములో పొందుపరచబడ్డాయి.

తర్వాత క్రీ.పూ. 397 వరకు మలాకీ ప్రవక్త ద్వారా ప్రజల జీవితములు కట్టబడెను. ఇంతటితో పాత నిబంధన పరిసమాప్తమగును. క్రీ.పూ. 20 నుండి రాజైన హేరోదు క్రీ.శ. 26 వరకు 46 సంవత్సరములు యెరూషలేములో మందిరము నిర్మించి విశాల పరచాడు. (యోహాను 2:20వ)

## ఎజ్రా గ్రంథము

1 అధ్యా 4+4+3=11వ

**అంశము : మందిర నిర్మాణమునకై సిద్ధపాటు**

1-4వ. మందిర నిర్మాణమునకు రాజాజ్ఞ, 5-8వ. ప్రయాణమునకై సిద్ధపాటు

9-11వ. ఉపకరణముల వివరములు

2. అధ్యాయము 19+16+5+23+6=70వ

**అంశము : ప్రయాణమైపోయిన వారి లెక్కల వివరములు**

1-19వ. కుటుంబములు వరుసలో లెక్కలు, 20-35వ. పట్టణముల వరుసలో లెక్కలు

36-40వ. యాజకుల, లేవీయుల లెక్కలు 41-63వ. మిగిలినపని వారల లెక్కలు

64-70వ. లెక్కల మొత్తము.

3 అధ్యాయము 7+6=13వ

**అంశము :- మందిర పని ప్రారంభము**

1-7వ బలిపీఠము కట్టబడుట - దహనబలులు అర్పించబడుట.

8-13వ. మందిరపని ప్రారంభము.

4 అధ్యాయము 8+8+8=24వ

**అంశము :- మందిరపు పని ఆగిపోవుట.**

1-8వ. విరోధుల అభ్యంతరాలు - రాజుకు విరోధులు ఉత్తరము వ్రాయించుట.

9-16వ. వ్రాయబడిన ఉత్తరములోని విషయాలు.

17-24వ. పని ఆపివేయుమని రాజాజ్ఞ - పని ఆగిపోవుట.

5వ అధ్యాయము 5+5+5+2=17వ

**అంశము :- మందిరపని తిరిగి ప్రారంభించబడుట.**

1-5వ. మందిరపు పని పునః ప్రారంభం

6-10వ. రాజైన దర్యావేషు ఆజ్ఞ ప్రకారము అధికారులు పనిని గురించి యూదులను విచారించుట.

11-15వ. పనిని గురించి యూదులిచ్చిన జవాబు. 16-17వ. పని జరిగిన వివరము.

6వ అధ్యాయము 5+7+6+4=22వ.

**అంశము :- మందిరపని ముగింపు.**

1-5వ. రాజు ఖజానాలోని దస్తావేజులో మందిర నిర్మాణమును గూర్చియున్న ఆజ్ఞను విచారించి తెలిసుకొనుట.

6-12వ. మందిరపనిని గూర్చిన ఆజ్ఞను స్థిరపరచుట.

ఎ. 6 -7వ. పనిజరుగనిమ్మని రాజు ఆజ్ఞ.

బి. 8వ. పనికి రాజు సొమ్ము నుండి సహాయము చేయమని ఆజ్ఞ (నిర్మాణము గూర్చిన ఆజ్ఞ)

సి. 9వ. మందిర బలులకు జంతువులను, వస్తువుల నిమ్మని ఆజ్ఞ (నిర్వహణను గూర్చిన ఆజ్ఞ)

డి. 10-12వ. మందిరము పనిచేయని వాని గూర్చిన ఆజ్ఞ

13-18వ. మందిర పని ముగింపు - ప్రతిష్ఠ

19-22వ. పస్కాపండుగ ఆచరించిన విధము.

7వ అధ్యాయము 10+10+6+2 = 28వ

**అంశము :- మందిర అలంకరణ.**

1-10వ. ఎజ్రా వ్యక్తిగతము. 11-20వ. రాజు ఎజ్రాకిచ్చిన తాకీదు.

21-26వ. రాజు నది అవతలి అధికారులకు ఇచ్చిన తాకీదు.

27-28వ. మందిర అలంకరణ.

8వ అధ్యాయము 14+6+10+6=36వ.

**అంశము :- ఎజ్రాతో కూడ యెరూషలేమునకు వచ్చిన వారి వివరములు.**

1-14వ. పెద్దల వివరములు,15-20వ. పరిచారకుల వివరము

21-30వ. ప్రార్థన (21-23వ) పరిచర్య వివరము (24-30వ)

31-36వ. యెరూషలేముకు వచ్చి పనికి సహాయము చేయుట.

9వ అధ్యాయము 4+5+6= 15వ

**అంశము :- ప్రార్థన**

1-4వ. ప్రార్థనకై సిద్ధపాటు.

5-9వ దేవుని దయను, మంచితనమును, నీతిని జ్ఞాపకము చేసికొనుచు ప్రార్థించుట.

10-15వ. పాపమును ఒప్పుకొని ప్రార్థించుట.

10వ అధ్యాయము 9+8+27=44వ

**అంశము :- దిద్దుబాటు**

1-9వ. దిద్దుబాటు కొరకైన పురికొలుపు - సమకూర్పు.

10-17వ. దిద్దుబాటు.

18-44వ. దిద్దుకొనినవారి వివరములు.

- - - - - - - -

# నెహెమ్యా గ్రంథము

గ్రంథకర్త : నెహెమ్యా                                   కాలము : క్రీ.పూ. 445-425

1 అధ్యా 3+4+4=11వ

**అంశము :పనికి సిద్ధపాటు.**

1-3వ. యెరూషలేము స్థితి. 4-7వ. పాపమును ఒప్పుకొనుచు నెహెమ్యా చేసిన ప్రార్థన.
8-11వ. దేవుని వాత్సల్యమును జ్ఞాపకము చేయుమని ప్రార్థించుట.

2 అధ్యా 3+3+3+3+4+4+ = 20వ

**అంశము : పనికి ప్రయాణము.**

1-3వ. యెరూషలేము స్థితిని రాజుకు తెలుపుట.
4-6వ. ప్రార్థించి యెరూషలేముకు వెళ్ళుటకు రాజు సెలవును పొందుట.
7-9వ. రాజు యిచ్చిన తాకీదులతో యెరూషలేము చేరుట.
10-12వ. పడిపోయిన ప్రాకారము చూచుటకు ఒంటరిగా బయలుదేరుట.
13-16వ. కాల్చబడిన ప్రాకారమును చూచి తిరిగివచ్చుట.
17-20వ. శత్రువులు తృణీకరించినను పనికి పూనుకొనుట

3 అధ్యా. 5+7+2+11+7=32వ

**అంశము : పట్టణప్రాకారము బాగుచేయబడుట**

1-5వ. గొర్రెల గుమ్మము, మత్స్యపు గుమ్మములను బాగు చేయుట.
6-12వ. పాత గుమ్మమును బాగుచేయుట.
13-14వ. లోయ గుమ్మమును బాగుచేయుట.
15-25వ. ధారగుమ్మమును బాగుచేయుట.
26-32వ. నీటి గుమ్మము, గుర్రపు గుమ్మము, తూర్పు గుమ్మము, మిప్కాదు గుమ్మములు బాగుచేయబడుట.

4 అధ్యా. 6+8+9=23వ

**అంశము : ఆటంకముల మధ్య పనికొనసాగుట.**

1-6వ. శత్రువు ద్వారా కలిగిన ఆటంకముల మధ్య ప్రార్థనతో ముందుకు సాగుట.
7 -14వ. ఆటంకములను బట్టి సహోదరులు బలహీనులుకాగా ధైర్యపరచుట - ప్రార్థనతో ముందుకుసాగుట.
15-23వ. పగలు పనిచేయుట-రాత్రి కాపు కాయుట.

5 అధ్యా 6+7+6=19వ

**అంశము : స్వజనుల వలన పనికి ఆటంకాలు.**

1-6వ. సహోదరులను, ధనికులైన సహోదరులు దాసులుగా చేసికొనుట.
7-13వ. నెహెమ్యా చక్కదిద్దుట., 14-19వ. నెహెమ్యా మాదిరి.

6 అధ్యా. 4+5+5+5=19వ

**అంశము : ప్రాకారపు పని సమాప్తము.**

1-4వ. శత్రువులు హానిచేయుటకై ఆలోచన చేయుట.

5-9వ. శత్రువు బెదిరించుచు పత్రికను వ్రాసి పంపుట.

10-14వ. చంపుటకై శత్రువు ఆలోచన చేయుట.

15-19వ. ఆటంకముల మధ్యపని ముగింపు

7 అధ్యా. 4+69=73వ.

**అంశము : పనివారల నియామకము.**

1-4వ. పనివారల నియామకము, 5-73వ. ప్రజల వంశావళిపట్టిక

8 అధ్యా. 4+4+4+4+2=18వ

**అంశము : పనివివరము - వాక్య ప్రకటన-పర్ణశాలల పండుగ.**

1-4వ. వాక్యమును చదువుట. 5-8వ. అర్థము చెప్పుట.

9-12వ. ప్రజలు గ్రహించుట. 13-16వ. ప్రజలు అనుసరించుట.

17-18వ. ముగింపు.

9 అధ్యా. 8+7+8+9=32వ

**అంశము : ప్రార్థన.**

1-8వ. ప్రార్థన ప్రారంభించుట - దేవుని గుణములను బట్టి స్తుతించుట.

9-15వ. రక్షణను బట్టికాపుదలను బట్టి దేవుని స్తుతించుట.

16-25వ. పాపమును ఒప్పుకొనుట. 26-32వ. దేవుని కృపను బట్టి దేవుని స్తుతించుట.

33-37వ. ప్రార్థన ముగింపు.

10 అధ్యా. 13+13+13=39వ

**అంశము :- అధికారులు, పనివారలు, దేవుని మందిర కార్యముల విషయము స్థిరమైన నిబంధన చేసుకొనుట.**

1-13వ. నిబంధనకు ముద్రవేసిన యాజకులు, లేవీయులు

14-26వ. నిబంధనకు ముద్రవేసిన పెద్దలు

27-39వ. నిబంధనలోని పది అంశములు

11వ. అధ్యాయము 3+3+3+5+5+17=36వ

**అంశము :- అధికారుల, పనివారలు యెరూషలేములో నివసించుటకు తీర్మానించుట.**

1-3వ యెరూషలేములో నివసించిన రాజ్యపు ప్రధానులు.

4-6వ యెరూషలేములో నివసించిన యూదా ప్రజలు.

7-9వ యెరూషలేములో నివసించిన బెన్యామీను ప్రజలు.

10-14వ. యెరూషలేములో నివసించిన యాజకులు.

15-19వ. యెరూషలేములో నివసించిన లేవీయులు-ద్వారా పాలకులు.

20-36వ. యూదా పట్టణములలో నివసించిన మిగిలినవారు.

12వ. అధ్యాయము 7+4+15+17+4=47వ

**అంశము :- ప్రాకారమును క్రొత్త గీతముతో ప్రతిష్ఠించుట.**

1-7వ. యెహోషువ, జెరుబ్బాబేలు దినములలో వచ్చిన యాజకులు.

8-11వ.లేవీయులు 12-26వ యెహోయాకీము దినములలోని యాజకుల వివరము.

27-43వ. ప్రాకార ప్రతిష్ఠ 44-47వ. యాజకులు, లేవీయులు సిద్ధపరచబడుట.

13వ. అధ్యాయము 3+5+6+8+9=31వ

**అంశము :- దిద్దుబాటులు.**

1-3వ. మిశ్రిత జనము వెలివేయబడుట. 4-8వ. టోబీయాగదిని శుభ్రపరచుట.

9-14వ. లేవీయులకు పాళ్ళిచుట. 15-22వ. విశ్రాంతి దినమును నిర్లక్ష్యపెట్టకుండా చూచుకొనుట.

23-31వ. మిశ్రిత వివాహాలు చక్కదిద్దుట.

## ఎస్తేరు గ్రంథ విభజన $\overline{2}+\overline{3}+\overline{2}+\overline{3} = \overline{10}$ అధ్యా.

గ్రంథకర్త : ఎస్తేరు ? కాలము : క్రీ.పూ. 465

**1) 1-2 అధ్యా. రాణీయైన వష్తి పతనము-ఎస్తేరు ఔన్నత్యము.**

1 అధ్యా. రాణియైన వష్తిపతనము. 2. అధ్యా. ఎస్తేరు ఔన్నత్యము-మొర్దెకై నమ్మకత్వము.

**2) 3-5 అధ్యాయములు హామాను హెచ్చింపు, గర్వము - యూదులకు కలిగన విపత్తు -రాణి రాజకు మనవిచేయుట.**

3. అధ్యా. హామాను హెచ్చింపు - హామాను ద్వారా యూదులు చంపబడవలెనన్న ఆజ్ఞ.

4.అధ్యా. మొర్దెకై తీర్మానము - ఎస్తేరు తీర్మానము.

5.అధ్యా.ఎస్తేరు రాజుకు మనవి చేయుట - హామాను గర్వము.

**3) 6-7 అధ్యా. హామాను పతనము - యూదుల విజయము**

6 అధ్యా. హామాను ఓటమి. 7 అధ్యా. హామాను ఉరితీయబడుట.

**4) 8-10 అధ్యా. మొర్దెకై ఔన్నత్యము - యూదుల విడుదల, విందు**

8 అధ్యా. యూదుల విడుదలను గూర్చి రాజుతాకీదు.

9 అధ్యా. యూదుల విజయ విందు - పూరీము పండుగు. 10 అధ్యా. మొర్దెకై ఘనత.

## ఎస్తేరు గ్రంథము

1 అధ్యా 4+4+4+4+3+3=22వ

**అంశము :- వష్తి ఔన్నత్యము - పతనము**

1-4వ. రాజు ఔన్నత్యస్థితి - సేవకుల విందు

5-8వ. రాజులందరికి విందు

9-12వ,13-16వ. వష్తిరాణి స్త్రీలకు చేసిన విందు - రాణి రాజును తృణీకరించుట

17-19వ. రాణిగా తిరస్కరింపబడిన వష్తి

20-22వ. స్త్రీలందరు తమ పురుషులను సన్మానించవలెనన్న రాజు ఆజ్ఞ

2 అధ్యా. 4+3+4+4+4+4=23వ

**అంశము :- ఎస్తేరు ఔన్నత్యము - రాణిగా ఎన్నిక**

1-4వ అంతఃపురంలో కన్యకలు, 5-7వ. ఎస్తేరు బాల్యం

8-11వ. అంతఃపురంలో దయ పొందిన ఎస్తేరు

12-15వ. రాజు దయను పొందిన ఎస్తేరు

16-19వ. రాణిగా హెచ్చించబడిన ఎస్తేరు

20-23వ. మొర్దెకై అన్య రాజుకు చేసిన మేలు.

3వ. అధ్యా. 3+3+3+3+3=15వ

**అంశము :- హామాను హెచ్చింపు - హామాను ద్వారా యూదులు చంపబడవలెనన్న ఆజ్ఞ**

1-3వ. మొర్దెకై హామానుకు నమస్కరించక పోవుట.

4-6వ. హామాను కోపగించి ప్రతీకారం చేయనాలోచించుట.

7-9వ. యూదులను చంపుటకు చట్టము పుట్టించుమని హామాను రాజును కోరుట.

10-12వ. రాజు సెలవుతో తాకీదులు వ్రాయబడి ముద్రించబడుట.

13-15వ. తాకీదులు అన్ని సంస్తానములకు పంపబడుట-షూషనులో యూదులకు కలవరము.

4 అధ్యా. 4+4+3+3+3=17వ.

**అంశము :- మొర్దెకై తీర్మాణము, హెచ్చరిక-ఎస్తేరు తీర్మాణము**

1-4వ. రోదనముతో పడియున్న యూదులు.

5-8వ. మొర్దెకై దుఃఖమునకు ఎస్తేరు కారణములు తెలిసికొనుట.

9-11వ. రాజు పిలువక ముందే వెళ్ళితె వచ్చె అపాయాన్ని గూర్చి ఎస్తేరు చెప్పుట.
12-14వ. ఎస్తేరుకు మొర్దెకై హెచ్చరిక,15-17వ. ఎస్తేరు మొర్దెకై ప్రజలు దేవునికి ప్రార్థించుట.
5 అధ్యా. 8+6=14వ.

**అంశము :- ఎస్తేరు రాజుకు విందు చేయుట - హామాను మొర్దెకైకి ఉరికొయ్యచేయుట.**

1-8వ. ఎస్తేరు విందు - విజ్ఞాపనము.
9-14వ. హామాను, మొర్దెకైకి ఉరికమ్మము సిద్ధపరచుట.
6 అధ్యా. 3+8+3=14వ

**అంశము :- హామాను అవమానము.**

1-3వ. మొర్దెకై చేసిన మేలు రాజుకు తెలియుట.
4-11వ. రాజు హామాను ద్వారా మొర్దెకైని ఘనపరచుట.
12-14వ. హామాను ద్వారా మొర్దెకైని ఘనపరచుట
7వ. అధ్యా 4+2+4=10వ

**అంశము:- హామాను ఉరితీయబడుట.**

1-4వ. ఎస్తేరు యూదుల యొక్కయు తనయొక్కయు ప్రాణమును గూర్చి రాజుతో విన్నపము చేయుట.
5-6వ. రాజుకు హామాను తన శత్రువని ఎస్తేరు చెప్పుట
7-10వ.రాజు హామానును ఉరి తీయుంచుట.
8 అధ్యా. 2+4+2+3+3+3 = 17వ

**అంశము :- యూదుల విడుదలను గూర్చిన తాకీదు**

1-2వ. హామాను అధికారాన్ని, హామాను ఇంటిని పొందిన మొర్దెకై.
3-6వ. హామాను యోచన వ్యర్థము చేయమని ఎస్తేరు రాజును వేడుట.
7-8వ. క్రొత్త తాకీదు వ్రాయుటకై రాజాజ్ఞ.
9-11వ., 12-14వ. తాకీదులు వ్రాయబడుట-అన్ని సంస్థానములకు పంపబడుట.
15-17వ. యూదులకు కలిగిన సంతోషము.
9 అధ్యా 19+13 = 32వ.

**అంశము :- యూదుల విజయము, విందు - పూరీము పండుగ**

1-19వ. గొప్ప విజయము పొందిన షూషాను పట్టణము
20-32వ. పూరీము పండుగ.
10వ. అధ్యా.

**అంశము :- మొర్దెకై ఘనత**

1-3వ. మొర్దెకైని గూర్చిన సాక్ష్యము.

# రాజులు దిన వృత్తాంతముల గ్రంథములు

## యూదా - ఇశ్రాయేలు రాజులు, ప్రవక్తల వివరములు

సౌలు క్రీ.పూ. 1050-1010 (40సం॥) - దావీదు 1010 -970 (40సం॥) సొలొమోను 970-930 (40సం॥) మొదటి దినవృత్తాంతములు 10+10+9=29అ. (ఎ) 1-10అ. ఆదాము నుండి సౌలువరకు వంశావళులు (బి) 11-20అ దావీదు - రాజ్యము, మందసము (సి) 21-29 అ. దావీదు మందిరము

| వరు నెం. | రెండవ దినవృత్తాంతము | 20 మంది యూదారాజులు | రాజుల గ్రంథము | 19మంది ఇశ్రాయేలు రాజులు |
|---|---|---|---|---|
| | 9+11+8+8=36అ | | 11+11+=22అ (1రా)<br>9+8+8=25అ (2రా) | |
| ఎ. | 1-9=9అ | సొలొమోను చరిత్ర | 1-11అ (1రా) | --- |
| బి. | 10-20=11అ | నలుగురు యూదా రాజుల చరిత్ర | 12-22అ (1రా) | ఎనిమిది మంది ఇశ్రాయేలు రాజుల చరిత్ర |
| సి. | 21-28=8అ | ఎనిమిది మంది యూదా రాజుల చరిత్ర | 9+8అ(2రా) | |
| 1) | 21-22అ | ఇద్దరు యూదా రాజుల చరిత్ర | 1-9అ | ఇద్దరు ఇశ్రాయేలు రాజుల చరిత్ర (ఎలీషా ప్రవక్త కాలము) |
| 2) | 23-28అ | ఆరుగురు యూదా రాజుల చరిత్ర | 10-17అ | తొమ్మిది మంది ఇశ్రాయేలు రాజుల చరిత్ర |
| డి. | 29-36=8అ | ఎనిమిది యూదా రాజుల చరిత్ర | 18-25=8అ | --- |

గమనిక :- యూదుల సం॥మునకు 354 దినములు. మన వాడుకలో వున్న గ్రెగేరియన్ సంవత్సరమునక 365.25 దినములు కనుక యూదుల సంవత్సరమునకు 11 దినములు తక్కువగానుండును. కనుక 31 యూదుల సంవత్సరములకు 350 దినములు తక్కువగును. అనగా 31 యూదుల సంవత్సరములకు 30 గ్రెగేరియన్ సంవత్సరములు అగును. ఈ లెక్కలతో లెక్కించబడిన ఇంగ్లీషు సంవత్సరములు ఎక్కడెక్కడ ఎన్ని తగ్గించబడినవో బ్రాకెట్లులో వేయబడి అన్ని చుక్కలుగా చూపబడినవి. క్రీ.పూ. 106 సం॥ ప్రతి మూడు సంవత్సరములకు ఒక నెల ఎక్కువగాను, 19వ సంవత్సరములో మరోక నెల ఎక్కువగాను లెక్కించుట ద్వారా యూదుల సంవత్సరము సవరించబడినవి. యూదుల పరిపాలన కాలమును లెక్కించునప్పుడు పాలన ప్రారంభించ సంవత్సరము, ముగించిన సంవత్సరమును, రెండింటిని లెక్కింతురు.

(బి. 4 యూదారాజులు -8 మంది ఇశ్రాయేలు రాజులు)

| నెం | 2దిన వృత్తాంతములు 10-20 అధ్యా. | యూదారాజులు కాలము క్రీ.పూ. 934-586 | 1రా. గ్రంథము 12-22 అధ్యా. | ప్రవక్తలు | ఇశ్రాయేలు రాజుల పేర్లు క్రీ.పూ 934-721 | 1రా॥ గ్రంథము 12-22 అధ్యా. |
|---|---|---|---|---|---|---|
| 1 | 10-12 అధ్యా | రెహబాము (చె) | 12-14అధ్యా | | 1. యరోబాము (చె) | 12:15-15:24 |
| | | 934-917=17సం॥ | | | 934-913= 22 సం॥(934-913) | |
| | | (934-918) | | | 2. నాదాబు (చె) | 15:25-32 |
| 2 | 13-14 అధ్యా | అబీయా (చె) | | | | 15.1-8 అధ్యా |
| | | | | | 913-912=2సం॥ (913-912) | |
| | | 917-915=3సం॥ | | | 3. బయెషా (చె) | 16:1-7 |
| | | (918-916) | | | 910-889 = 24సం॥ (912-891).. | |
| 3 | 15-16 అధ్యా. | ఆసా (మ) | | | 4. ఏలా (చె) | 16:8-14 |
| | | 915-875=41సం॥ | 15:9-24వ | | 889-888=2సం॥(891-890) | |
| | | (916-878).. | | | 5.జిమ్రీ (చె) | 16:15-22 |
| | | | | | 888=7రోజులు (890) | |
| | | | | | 6. ఒమ్రీ (చె) | 16:23-28 |
| 4 | 17-20అ. | యెహోషాపాతు (మ) | 15-22అ | | 888-877=12సం॥(890-880) | |
| | | 875-851=25సం॥ | | ఏలియా | 7. ఆహాబు (చె) | 16:28-22:50 |
| | | (878-855). | | 880-858 | 877-856=22సం॥(880-860). | |
| | | | | | 8. అహాజ్య (చె) | 22:51-2వరా॥2అ |
| | | | | | 856-855=2సం॥ (860-859). | |

సి. (8మంది యూదా రాజులు - 11. మంది ఇశ్రాయేలు రాజులు)

21-28 అ.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 5. | 21అ. | యెహోరాము (చె)<br>851-844=8సం॥<br>(855-848) | 2వ రాజులు<br>8:16-24 | | 9. యెహోరాము (చె)<br>855-844=12సం॥(859-848) | 3:17-9:24 |
| 6. | 22అ | అహాజ్య (చె)<br>844(848)=1సం॥ | 8:25-9:27 | ఎలీషా<br>858-809 | 10. యెహు (చె)<br>844-817=28సం॥(848-822). | 9:2-10:34 |
| 7. | 22-10<br>23-21అ | అతల్యా (చె)<br>844-839=6సం॥<br>(848-842) | 11అ | | 11. యెహో యహాజు (చె)<br>817-803=15సం॥ 822-809). | 13:1-9 |
| | | | | | 12. యెహోయాషు (చె)<br>803-788=16=సం॥(809-795). | 13:10-14:22 |
| 8. | 24అ | యోవాషు (మ)<br>839-800=40సం॥<br>(843-806).. | 12అ | యోనా<br>780 | 13. యరోబాము (చె)<br>788-748=41సం॥(795-756). | 14:23-15:7 |
| 9. | 25అ | అమజ్యా (మ)<br>800-772=29సం॥<br>(806-779). | 14అ | హోషేయ<br>760-705 | 14. జెకర్యా (చె)<br>748,6నెలలు (756) | 15:8-12వ |
| | | | | ఆమోసు<br>750<br>మీకా | 15. షల్లూము (చె)<br>748,1నెల(756) | 15:13-16వ |
| 10. | 26అ | ఉజ్జియా-అజర్యా (మ)<br>787-736=52సం॥<br>(779-729)..? | 5:1-31 | 750-725<br>యోవేలు | 16. మెనహేము (చె)<br>748-739=10సం॥(756-747). | 15:17-22 |
| 11. | 27అ | యోతాము (మ)?<br>749-734=16సం॥<br>(743-728) | 15:30-38 | 750<br>యెషయా<br>750-690 | 17. పెకహ్యా (చె)<br>739-738=2సం॥(747-746)<br>ఉత్తర ఇశ్రాయేలీయులు 732లోఅష్షూరుకు మొదటసారి చెరకు వెళ్ళుట. | 15:23-26 |
| 12. | 28అ | ఆహాజు (చె)?<br>741-726=16సం॥<br>(728-714). | 16అ | | 18. పెకహు (చె)<br>748-730=20సం॥(746-728). | 15:27-16అ |
| | | | | | 19. హోషేయ (చె)<br>730-721=9సం॥ (728-721). | 17:18-17అ |


-- ఉజ్జియా, యోతాము, ఆహాజు- [illegible]

పెకహుల పాలనలు తమ తండ్రుల పాలనతో కలిసినవి తలంతురు. కాని బ్రాకెట్లులో చూపిబడిన పాలన కాలములలో ఉజ్జియా కుష్ఠురోగి కాగ కుమారుడైన యోతాము ఒక్కడు మాత్రమే 14సం॥ తండ్రితో పాటి రాజుగా నుండెను.

దక్షిణ ఇశ్రాయేలీయులు 721లో అష్షూరుకు రెండవసారి చెరకు వెళ్ళుట.

## డి. ఎనిమది మంది యూదారాజులు


| వరు నెం. | రెండవ దినవృత్తాంతము | 8 మంది యూదారాజులు | 2వ రాజుల గ్రంథము | ప్రవక్తలు |
|---|---|---|---|---|
| 13. | 29-32అ | హిజ్కియా (మ) 726-697=29సం॥ (714-687) . | 18-20అ. | - |
| 14. | 33అ | మనష్షే (చె) 697-642=55సం॥ (687-636) ... | 21:1-18 | |
| 15 | 33:21-25అ | ఆమోను (చె) 641-640=2సం॥ (636-635) | 21:18-26 | - |
| 16. | 34-35అ | యోషీయా (మ) 639-608=31సం॥ (636-608) .. | 22:1-23:30 | నహూము 630 |
| 17. | 36:1-4 | యెహోయాహజు (చె) 608(3నెలలు) | 23:31-35 | యిర్మియా 626-586 |
| 18. | 36:5-8 | యెహోయాకీము (చె) 608-597=11సం॥ క్రీ.పూ. 606బబులోనుకు మొదటి చెర | 23:36-24:7 | జెఫన్యా 625-608 హబక్కూకు |
| 19. | 36:9-10అ | యెహోయాకీను (చె) క్రీ.పూ. 597లో బబులోను రెండవ చెర | 24:8-17 | 607 |
| 20. | 36-11-23అ | సిద్కియా (చె) 597-586=11సం॥ క్రీ.పూ. 586లో బబులోనుకు మూడవ చెర | 24·18-25 | యెహెజ్కేలు 592-572 దానియేలు 606-530. |




బబులోను పట్టణము - నెబుకద్నెజరు రాజు భవన ముఖద్వారము

# దానియేలు గ్రంథ ధ్యానము

# అన్యజనుల కాలము



క్రీపూ.606
బబులోను సామ్రాజ్యము
దాని 7:1-4
బంగారు
యూదుల 70 ఏండ్ల బబులోను చెర
క్రీపూ.536
మాదీయ పారసీక సామ్రాజ్యము
క్రీ.పూ.445
7 + 397
వెండి
దాని 8:1-7
దాని 7:5
క్రీ.పూ.330
గ్రీకుల సామ్రాజ్యము
దాని 8:1-7
దాని 7:6
క్రీ.పూ.323
గ్రీకుల నాలుగు విభాగములు
దాని 8:8-12
ఇత్తడి
క్రీ.పూ.163 - 40
దక్షిణ రాజ్యము
దాని 7:7-8
క్రీపూ.30
రోమా సామ్రాజ్యము
క్రీ.శ. 30
క్రీ.శ.70
చెదిరి పోయిన యూదులు
సంఘము
క్రీస్తు విరోధి
దాని 11:36-45
మన్ను ఇనుము
ఇశ్రాయేలీయుల పునఃకూర్పు
చేతి సహాయము లేకుండా తీయబడిన రాయి
3 1/2 సం॥
3 1/2 సం॥
దానియేలు 70 వ వారము

# దానియేలు గ్రంథ పరిచయము



ఇశ్రాయేలు 12 గోత్రముల వారిని సౌలు రాజు (క్రీ.పూ. 1050-1010) దావీదు రాజు (క్రీ.పూ. 1010-970), సొలమోను రాజు (క్రీ.పూ. 970-930) పరిపాలించిన తదుపరి రాజైన రెహబాము కాలమందు రాజ్యము రెండు భాగములై యూదా, బెన్యామీను గోత్రాలవారు యూదావారని పిలవబడిరి. యూదా ప్రజలను 20 మంది రాజులు యెరూషలేము నుండి క్రీ.పూ. 930-586 వరకు పాలించిరి. వారిలో 8 మంది మంచివారు, 12 మంది చెడ్డవారు. మిగిలిన 10 గోత్రాల ప్రజలు ఇశ్రాయేలు వారని పిలువబడి 19 మంది రాజులచే షోమ్రోను, తిర్సాల నుండి క్రీ.పూ. 930-721 వరకు పాలించబడిరి. వారందరు చెడ్డవారు. అందుచేత వారు (క్రీ.పూ.732,721) లో అష్షూరు చెరకు వెళ్ళి నేటికి తిరిగిరాలేదు. యూదా రాజులు పాలించిన వివరములు తదుపరి యూదా వారిని పాలించిన ఇతర అన్య రాజులగు 1). బబులోను (క్రీ.పూ 606-536) 2). మాదీయపారశీక (క్రీ.పూ.536-330) 3). గ్రీకులు (క్రీ.పూ. 330-30) 4). రోమా (క్రీ.పూ.30-నేటి వరకు) వారి వివరముల క్రింద ఇవ్వబడినవి.

**యూదా వారిని పాలించిన 20 మంది రాజులు (క్రీ.పూ.930-586)**

యూదా రాజులు పాలించిన సంవత్సరములు రెండురకములుగా లెక్కించవచ్చును.

1. పాలించిన కాలమును బట్టి సంవత్సరములు లెక్కించబడినవి (నాల్గవ కాలము)

2. యూదుల సంవత్సరమునకు 354 దినములు అనగా ప్రతి సంవత్సరము 365 దినములు గల ఇంగ్లీషు సంవత్సరముల కన్న 11 దినములు తక్కువ. 31 సంవత్సరములకు 350 దినములు తక్కువ అనగా 31 యూదుల సంవత్సరములకు 30 ఇంగ్లీషు సంవత్సరములగును. ఈ లెక్క చొప్పున పరిపాలించిన ఇంగ్లీషు సంవత్సరములు ఎన్ని సం॥లు తగ్గించబడినవో అన్ని చుక్కలుగా ఆరవ కాలములో చూపబడినది. (క్రీ.పూ. 106 సంవత్సరము నుండి ప్రతి 3 సంవత్సరములకు 1నెల ఎక్కువగాను (రెండవ ఆదారు) 19వ సంవత్సరములో మరొక నెల ఎక్కువగాను లెక్కించుట ద్వారా యూదుల సంవత్సరములు ఇంగ్లీషు మాసము గల సంవత్సరములతో సవరించబడినవి.) యూదులు తమ పరిపాలన కాలమును లెక్కించునప్పుడు పరిపాలన ప్రారంభ సంవత్సరమును, ముగించిన సంవత్సరమును రెండింటిని లెక్కింతురు. కనుక సౌలు పాలన క్రీ.పూ. 1050-1011, దావీదుపాలన క్రీ.పూ. 1011-972, సొలొమోను పాలన క్రీ.పూ. 972-933 తొముగిసి రెహబీము పాలన క్రీ.పూ. 933/934తో ప్రారంభమగును.

| క్ర.సం<br>1 | రాజుపేరు<br>2 | పాలించిన కాలము (సంవత్సరాలు)<br>3 | పాలించిన సంవత్సరాలు క్రీ.పూ.<br>4 | రాజు గుణము<br>5 | తగ్గించబడిన పాలనాసం॥లు (చుక్కలగురుతులు) క్రీ.పూ.<br>6 |
|---|---|---|---|---|---|
| 1. | రెహబాము | (17) | (933-916) | చెడ్డవాడు | 934-918 |
| 2. | అబీయా | (03) | (916-914) | చెడ్డవాడు | 918-916 |
| 3. | ఆసా | (41) | (914-874) | మంచివాడు | 916-878•• |
| 4. | యెహోషాపాతు | (25) | (874-850) | మంచివాడు | 878-855• |
| 5. | యెహోరాము | (08) | (850-843) | చెడ్డవాడు | 855-848 |
| 6. | అహజ్యా | (01) | (843) | చెడ్డవాడు | 848 |
| 7. | అతల్యా | (06) | (843-837) | చెడ్డవాడు | 848-843 |
| 8. | యోవాషు | (40) | (837-798) | మంచివాడు | 843-806•• |
| 9. | అమజ్యా | (29) | (798-770) | మంచివాడు | 806-779• |
| 10. | ఉజ్జియా ★ | (52) | (787-736) | మంచివాడు | 779-729 |
| 11. | యోతాము ★ | (16) | (749-734) | మంచివాడు | 743-728 |
| 12. | ఆహాజు ★ | (16) | (737-722) | చెడ్డవాడు | 728-714• |
| 13. | హిజ్కియా | (29) | (722-694) | మంచివాడు | 714-687• |
| 14. | మనష్షే | (55) | (694-640) | చెడ్డవాడు | 687-636••• |
| 15. | ఆమోను | (02) | (640-639) | చెడ్డవాడు | 636-635 |
| 16. | యోషీయా | (31) | (639-608) | మంచివాడు | 635-606• |
| 17. | యెహోయాహాజు | (3నెలలు) | (608) | చెడ్డవాడు | 606 |
| 18. | యెహోయాకీము | (11) | (608-597) | చెడ్డవాడు | 606-596 |
| 19. | యెహోయాకీను | (3నెలలు) | (597) | చెడ్డవాడు | 596 |
| 20. | సిద్కియా | (11) | (597-586) | చెడ్డవాడు | 596-586 |

★ <u>గమనిక</u> : ఉజ్జియా, యోతాము, ఆహాజు రాజుల పాలనలను నాల్గువ కాలములో ఉన్నట్లు తమ తండ్రుల పాలన కాలములోనే ప్రారంభమైనట్లు తలంతురు. కాని 6వ కాలములో ఉజ్జియా కుష్ఠరోగి కాగా తన కుమారుడైన యోతాము మాత్రమే తండ్రితో పాటి 14 సంవత్సరములు రాజుగా ఉన్నాడు. యూదా వారి రాజులలో 8మంది మంచివారు. మిగిలినవారు, ప్రజలు చెడ్డవారైనందున దేవుడు వారిని క్రీ.పూ. 606,597,586లో మూడు విడతలుగా బబులోనుకు చెరకు పంపెను. సొలొమోను రాజు క్రీ.పూ 967-960 వరకు యెరూషలేములో కట్టించి

క్రీ.పూ. 959లో ప్రతిష్ఠించిన మందిరము క్రీ.పూ. 586లో పడగొట్టబడెను. యెరూషలేము పట్టణము కాల్చబడెను. 70 ఏండ్ల పిదప క్రీ.పూ 536లో బబులోను నుండి తిరిగి వచ్చిరి. క్రీ.పూ. 606 నుండి క్రింద కనపరచిన అన్యరాజులచే యూదులు పరిపాలించబడిరి.

**1) బబులోను సామ్రాజ్యమును పరిపాలించిన రాజులు (క్రీ.పూ. 606-536):**

దానియేలు, షద్రకు, మేషాకు, అబేద్నెగోలు క్రీ.పూ. 606 లో బబులోనుకు చెరకు వెళ్ళిరి. బబులోను రాజులు దైవత్వ శక్తిని వీరి ద్వారా గుర్తించిరి. కనుక దైవత్వమును సూచించు బంగారుతో ఈ రాజ్యము దానియేలు. 2వ అధ్యా లోనున్న ప్రతిమలో చూపబడెను. పాలించబడిన రీతిని బట్టియు ఈ రాజ్యము బంగారువంటిదే.

| <u>రాజులు</u> | <u>క్రీ.పూ.పాలించిన కాలము</u> |
|---|---|
| 1). నెబుకద్నెజరు | 606 - 561 |
| 2). ఎవీల్మెరోదకు | 561 - 560 |
| 3). నెరిగ్లిసర్ | 559 - 556 |
| 4). లాబెషిమర్దుక్ | 556 |
| 5). నెబోనిడాస్ మరియు కుమారుడుబెల్షస్సరు | 556 - 536 |

**2) మాదీయ-పారశీక సామ్రాజ్యమును పాలించిన రాజులు (క్రీ.పూ.536-330):**

మాదీయ పారశీకుల రాజుల దినములలో క్రీ.పూ. 535 నుండి 515 వరకు యెరూషలేములో జెరుబ్బాబేలు, యెహోషువల ద్వారా మందిరము మరలా కట్టించబడెను. <u>(మందిర విమోచన)</u>. క్రీ.పూ. 457లో ఎజ్రా చే మందిరము అలంకరించబడెను. క్రీ.పూ. 445 లో నెహెమ్యా కాలమున యెరూషలేము పట్టణ ప్రాకారము కట్టిరి. <u>(పట్టణ విమోచన)</u> క్రీ.పూ. 485-465 మధ్యయూదులు ఎస్తేరు ద్వారా సంహారము నుండి విమోచించబడిరి. <u>(ప్రజల విమోచన).</u> మొర్దెకై ప్రధాన మంత్రిగా నుండి యూదులను <u>కాపాడెను.</u> క్రీ.పూ. 397 వరకు అనగా ప్రవక్త మలాకీ కాలము వరకు వారి జీవితాలు కట్టబడెను. అందువలన విమోచనకు గురుతుగా దానియేలు 2 అధ్యాయములోనున్న ప్రతిమలో ఈ రాజ్యమువెండిగా చూపబడినది.

**<u>రాజులు - క్రీ.పూ. పాలించిన కాలము</u>**

| | | | |
|---|---|---|---|
| 1) కోరెషు | 536-529 | 2) కేంబిసిస్ | 529-522 |
| 3). దర్యావేషు | 521-485 | 4) అహష్వేరోషు-I | 485-465 |
| 5) అర్తహషస్త-I | 465-425 | 6) అహష్వేరోషు-II | 424 |
| 7) దర్యావేషు-II | 424-405 | 8). అర్తహషస్త - II | 405-358 |
| 9) అర్తహషస్త-III | 358-338 | 10) అర్తహషస్త - IV | 338-335 |
| 11) దర్యావేషు-III | 335-330 | | |

### 3). గ్రీకుల రాజ్యము (క్రీ.పూ. 330-30):

అలెగ్జాండర్ క్రీ.పూ. 330-323 వరకు పరిపాలించి మరణించగా అతని నలుగురు సైన్యాధిపతులు 1) తూర్పు రాజ్యమును (ఆసియా) లిసిమెకస్ పాలించెను. (క్రీ.పూ.190లో ఉత్తర రాజ్యములో కలిసి పోయెను). 2.పడమర రాజ్యమును (థెస్సలోనిక), కస్సెందరు పాలించెను. (క్రీ.పూ.190లో ఉత్తర రాజ్యములో కలిసి పోయెను). 3) దక్షిణ రాజ్యమును (ఈజిప్టు) టాలమిలు పరిపాలించిరి. 4) ఉత్తర రాజ్యమును (సిరియా) సెల్యూకస్ - ఆంటియోకస్‌లు పాలించెను. అలెగ్జాండర్ కఠినుడు గనుక దానియేలు 2వ అధ్యాయములో గ్రీకుల రాజ్యము లోహములలో కఠినమైన ఇత్తడిగా చూపబడినది.

#### దక్షిణ రాజ్యము (క్రీ.పూ 323-30)

| | | | |
|---|---|---|---|
| 1) I టాలమి | 323 - 285 | 2) II టాలమి | 285 - 247 |
| 3) III టాలమి | 247 - 221 | 4) IV టాలమి | 221 - 203 |
| 5) V టాలమి | 203 - 182 | 6) VI టాలమి | 182 - 146 |
| 7) VII టాలమి | 146 | 8) VIII టాలమి | 169-164/146 - 116 |
| 9) IX టాలమి | 116 - 80 | 10) X టాలమి | 80 - 46 |
| 11) XI టాలమి | 46 - 30 (క్లియోపాత్ర) | | |

#### ఉత్తర రాజ్యము (క్రీ.పూ 312-130-60)

#### ఆరుగురు సెల్యూకస్‌లు ఏడుగురు ఆంటియోకస్‌లు

| | | | |
|---|---|---|---|
| 1) I సెల్యూకస్ | 312 - 280 | 2) I ఆంటియోకస్ | 280 - 261 |
| 3)II ఆంటియోకస్ | 261 - 246 | 4) II సెల్యూకస్ | 246 - 225 |
| 5)III సెల్యూకస్ | 225 - 223 | 6) III ఆంటియోకస్ | 223 - 187 |
| 7) IV సెల్యూకస్ | 187 - 176 | 8) IV ఆంటియోకస్ | 175 - 164 |
| 9) V ఆంటియోకస్ | 163 - 161 | 10) V సెల్యూకస్ | 161 - 146 |
| 11)VI ఆంటియోకస్ | 146 - 143 | 12) VI సెల్యూకస్ | 143 - 139 |
| 13)VII ఆంటియోకస్ | 139 - 130 | రాజ్యము పతనమై రోమీయుల వశమగుట. | 130 - 60 |

**4) రోమా రాజ్యము (క్రీ.పూ.30-నేటి వరకు) :** క్రూరులైన రోమీయులు అన్ని లోహములను సాగగొట్టు ఇనుముగా 2వ అధ్యాయములో చూపబడిరి. వీరు యూదులను తదుపరి క్రైస్తవులను బహుగా హింసించిరి. క్రీ.పూ.30 నుండి క్రీస్తు జీవించిన దినములలోను పిదప క్రీ.శ.395 వరకు రోమీయులు పరిపాలించిన తరువాత తూర్పు, పడమరలు విడిపోయి తూర్పు రోమారాజ్యము క్రీ.శ. 395-1453 వరకు పాలించెను. పడమర రాజ్యము బార్బేరియన్ల వల్ల క్రీ.శ. 476లో పతనమై క్రీ.శ. 480 తర్వాత మత పరమైన రోమా రాజ్యముగా మారి నేటికిని ప్రపంచమును పాలించుచున్నది.

మొదటి శతాబ్ద కాల రోమాచక్రవర్తులు (1) ఔగుస్తు క్రీపూ.27 - క్రీశ.14 (2) తిబెరికైసరు క్రీశ.14-37 (3) క్రీ.శ. కలిగ్యులా 37-41 (4) క్లౌదా క్రీశ 41-54 (5) నీరో క్రీ.శ 54-68 (6)వెస్పెనియన్ క్రీ.శ. 69-79 (7) తీతు క్రీశ 79-81 (8) డామిటన్ క్రీశ 81-96

## పాలస్తీనాను పాలించిన క్రొత్త నిబంధన కాల రాజులు-గవర్నరులు

| గలిలయ | యూదయ (గ అనగా గవర్నర్లు) |
|---|---|
| క్రీ.పూ.37-4 మహా హేరోదు రాజు | క్రీపూ.37-4 మహా హేరోదు రాజు |
| క్రీ.పూ. 4-క్రీ.శ 39 హేరోదు అంతిప రాజు | క్రీపూ.4-క్రీశ 6 అర్కెలా రాజు<br>క్రీశ 6-9 కోపోనియస్ (గ) క్రీశ 9-12 అంబివియస్(గ)<br>క్రీశ 12-15 రూఫస్ (గ) క్రీశ 15-26 వలేరియస్(గ)<br>క్రీశ 26-36పొంతిపిలాతు(గ) క్రీశ 36-37మరూలస్ (గ)<br>క్రీశ 37-41 హెరేనియస్ కపిటో (గ) |
| క్రీశ 39-44రాజైన అగ్రిప్ప1 | క్రీశ 41-44 రాజైన అగ్రిప్ప 1 |
| క్రీశ 45-47కుమేనస్ (గ) | క్రీశ 45-47 కుమేనస్ (గ) |
| క్రీశ 48-70రాజైన అగ్రిప్ప2. | క్రీశ 48-59 పేలిక్సు (గ) క్రీశ 60-64 ఫేస్తు (గ)<br>క్రీశ 64-70 గేసియన్ ఫ్లోరసు (గ) |

| మందిరములు - | నిర్మాణ కాలము - | {ఆరాధన కాలము} |
|---|---|---|
| 1. ప్రత్యక్ష గుడారము- | 7 నెలలు (నిర్గ 19-40అ) - | {క్రీ.పూ. 1440-960} |
| 2. సొలొమోను మందిరము - | 7సం॥(967-960. 1 రాజులు 6:38వ) - | {క్రీ.పూ.959-586} |
| 3. జెరుబ్బాబేలు మందిరము - | 20 సం॥ (535-515. ఎజ్రా 3:8-6:15 - | {క్రీ.పూ.515-20} |
| 4. హేరోదు మందిరము - | 46సం॥ (క్రీ.పూ. 20-క్రీ.శ 26. యోహాను 2:20వ) - | {క్రీ.పూ20 క్రీ.శ.70} |
| 5. ప్రస్తుత సంఘము(ఆత్మీయ మందిరము) - | క్రీ.శ. 2000 సం॥లు | {2000 సం॥} |
| 6.యెహెజ్కేలు మందిరము | (యెహెజ్కేలు 40-44అ) | {వెయ్యి సం॥} |
| 7.నూతన యెరూషలేము మందిరము | (ప్రకటన 21:22వ) | {సదాకాలము} |

### ప్రపంచమును పాలించిన ఏడు సామ్రాజ్యములు

| | పుట్టుక క్రీ.పూ. | పాలన క్రీ.పూ. | | పుట్టుక క్రీ.పూ. | పాలన క్రీ.పూ. |
|---|---|---|---|---|---|
| 1. ఐగుప్తు | 3000 | 1800 -1400 | 2. అష్షూరు | 2000 | 900-606 |
| 3. బబులోను | 2500 | 606 - 536 | 4. మాదీయపారశీక | 900/700 | 536-330 |
| 5. గ్రీకులు | 1200 | 330 - 30 | 6. రోమా | 753 | 30-క్రీ.శ.480 |
| 7. మతపరమైన రోమా | క్రీ.శ.476 | 480-1800 | | | |

## దానియేలు గ్రంథము

గ్రంథకర్త : దానియేలు    కాలము : క్రీ.పూ. 606-530

దానియేలు గ్రంథములో లూకా 21:24లో చెప్పబడిన అన్యజనుల కాల వివరములు కలవు. దేవుడు ఇశ్రాయేలును తన జనాంగముగా చేసికొని భూమి మధ్యవారి నుంచి, వారి మధ్య తన సింహాసనము నుంచి, యూదావారిని రాజులుగా దానిపై కూర్చుండబెట్టెను. (1 దిన. 29:23) యూదా రాజులు, ప్రజలు పాపము చేసినందున వారిని పరిపాలన కేంద్రముగా నుంచక క్రీ.పూ. 606 నుండి అన్యజనులకు ప్రపంచ పరిపాలన బాధ్యతనప్పగించెను. వివరములు యెషయా, యిర్మియా గ్రంథములలో కలవు. లేఖనముల ప్రకారము మరలా క్రీస్తు యుగయుగములు పాలించవలసిన దినములు ముందున్నవి. ఈ రెండు పాలనల మధ్య అన్యజనులకు ప్రపంచ పాలన నప్పగించిన కాలమే అన్యజనుల కాలము. ఈ కాలములోని ప్రపంచ చరిత్రయే దానియేలు గ్రంథచరిత్ర. అన్యజనులలో (1) బబులోను వారి పాలన క్రీ.పూ. 606-536 (2) మాదీయ పారశీకుల పాలన క్రీ.పూ. 536-330 (3) గ్రీకుల పాలన క్రీ.పూ. 330-30 (4) రోమీయుల పాలన క్రీ.పూ. 30 - క్రీ.శ.480. (5) మతపరమైన రోమా రాజ్యపాలన (క్రీ.శ.480-ప్రభువు రాకడవరకు) కలవు. ఈ కాలములో అన్యజనులు తమ కప్పగించబడిన పరిపాలన ఏ రీతిగా కొనసాగించిరో రెండవదిగా ఈ కాలములో యూదా ప్రజల చరిత్ర వివరములు దానియేలు గ్రంథ సారాంశముగా చూడగలము. అన్యులు పాలించినను ఈ గ్రంథమందు పరలోకపు దేవుడు, పరలోకపు రాజు, పరలోకమందున్న దేవుడు రాజ్యములను అన్యరాజులకు అప్పగించెనని చదువుచున్నాము. ఈ గ్రంథమందునెరవేరిన ప్రవచన సారాంశమును ముందుగా అర్థము చేసికొనుట గ్రంథధ్యానమునకు సహాయకరము. యూదావారి పాపమును బట్టి దేవుడు వారిని బబులోనుకు మూడు విడతలుగా చెరకు పంపెను. మొదటి విడత (క్రీ.పూ.606)లో బబులోను చెరకు వెళ్ళిన దానియేలు షద్రకు,మేషాకు, అబేద్నెగోలకు రాజు కల్దీయుల విద్యను, భాషను నేర్పించి పరీక్షించాడు. వీరు తన రాజ్యమందుండు వారికంటే 10 అంతల శ్రేష్ఠులని మొదటి అధ్యాయములో తెలియబడెను. బబులోనును 5 గురు రాజులు (1) నెబుకద్నెజరు క్రీ.పూ.606-561 వరకు (2) ఎవీల్మెరోదేకు క్రీ.పూ. 561-560 వరకు (3) నెరిగ్లిసర్ క్రీ.పూ.559-556 వరకు (4) లాబెషి మర్డుక్ క్రీ.పూ.556 (5) నెబోనిడాస్ మరియు అతని కుమారుడు బెల్షస్సరు క్రీ.పూ. 556-536 వరకు పాలించిరి. నెబుకద్నెజరుపాలన 1-4 అధ్యా. బెల్షస్సరు పాలన 5వ అధ్యా. లోను [illegible]

5వ అధ్యాయము చివర బబులోను సామ్రాజ్యము మాదీయుడగు దర్యావేషుచే క్రీ.పూ.536లో పతనమాయెను. మాదీయ పారశీకులు 536లో ప్రపంచ అధికారమును పొందిరి. పారశీక రాజగు కోరెషు క్రీ.పూ. 536 నుండి 529 వరకు పాలించెను. పారశీకుడుగు కోరెషు కాలములో మూడవ సంవత్సరము వరకు అనగా క్రీ.పూ. 533 వరకు ఆ తరువాతను దానియేలు ప్రవచించినట్లు దానియేలు 10:1 వచనములో కనబడును. దానియేలు క్రీ.పూ. 606–533 వరకు ఆ తరువాత అనగా 74 ఏండ్లు పైబడి రమారమి 80 ఏండ్లు ప్రవచించినట్లు చూడగలము.

మొదటి రాజ్యమగు <u>బబులోను రాజ్యము</u> అన్ని భూలోక రాజ్యములలో శ్రేష్టమైనందున రెండవ అధ్యాయములో బంగారు శిరస్సుగాను, ఏడవ అధ్యాయములో సింహముగాను (మృగరాజు) చూపబడెను. రెండవ రాజ్యమగు <u>మాదీయ పారశీక రాజ్యము</u> రెండవ అధ్యాయములో వెండిగాను, ఏడవ అధ్యాయములో ఎలుగుబంటి గాను, ఎనిమిదియవ అధ్యాయములో పొట్టేలుగాను చూపబడెను. మూడవ రాజ్యమగు <u>గ్రీకుల రాజ్యము</u> రెండవ అధ్యాయములో ఇత్తడిగాను, ఏడవ అధ్యాయములో రెక్కలు గలచిరుతగాను, ఎనిమిదవ అధ్యాయములో బొచ్చుగల మేకపోతుగాను, చూపబడెను. చిరుతపులి నాలుగు రెక్కలు, మేకపోతునాలుగు కొమ్ములు అలెగ్జాండర్ తరువాత అతని రాజ్యమును విభాగించి పరిపాలించిన నలుగురు రాజులను, నాలుగు రాజ్యములను సూచించెను. అందులో రెండు రాజ్యములు ముఖ్యము. ఒకటి సెల్యూకస్, ఆంటియోకస్ అనుపేరులుగల 13 మంది రాజులచే అంతియోకయ పట్టణము నుండి పాలించిన రాజ్యము. వీరు ఉత్తరరాజులు అని దానియేలు 11వ అధ్యాయములో పిలువబడిరి. మరొక రాజ్యము అలెగ్జాంద్రియా నుండి టాలమిలని పిలువబడు 11 మంది రాజులచే పాలించిన రాజ్యము. వీరు దక్ష్యణ రాజులని దానియేలు 11వ అధ్యాయములో పిలువబడిరి. వారి మధ్య జరిగిన యుద్ధ వివరములు 11వ అధ్యాయము 5–35 వచనములలో కలవు. నాల్గవ రాజ్యమగు <u>రోమా రాజ్యము</u> రెండవ అధ్యాయములో ఇనుముగాను, ఏడవ అధ్యాయములో ఘోరమైన మృగముగాను చూపబడెను. రెండవ అధ్యాయములో పాదముల పదివ్రేలులు, ఏడవ అధ్యాయములోని ఘోర మృగమునకున్న పది కొమ్ములు, యుగాంత మందుండు పది రాజ్యముల కూటమిని సూచించుచున్నది. యూదుడైన దానియేలుకు నీజనమునకు అని 9వ అధ్యాయము 25వ వచనములో చెప్పబడినందున ప్రస్తుత సంఘ కాల వివరములు అనగా క్రీ.శ. 30–ప్రభువురాకడ వరకు ఈగ్రంథమందులేవు. కనుక యుగాంతమందలి ఏడేండ్ల శ్రమల కాలమందుండు ఈ పది రాజ్యముల కూటమి తేటగా కనబడును. 9వ అధ్యాయములో యూదా జనాంగమునకు యుగాంతమందు జరుగ బోవు వివరములను వరుసగా గమనించుట సహాయకరము. 1. ప్రభువైన యేసు ఆకాశమండలమునకు <u>దిగివచ్చుట.</u>

2. సంఘము ఆకాశమండలమునకెత్తబడి ప్రభువుచే ఏడేండ్ల కాలము తీర్పు తీర్చబడి బహుమానములు పొందుట 3. ఈ ఏడేండ్ల కాలము భూమిపై మిగిలిన యూదులను అన్యులను క్రీస్తు విరోధి పాలించుట 4. మొదటి $3^1/_2$ సం॥లు లేక 42 నెలలు లేక 1260 దినములు లేక అర్ధవారము క్రీస్తు విరోధి యూదులతో నిబంధన చేసి కొనును 5. తరువాత నిబంధనభంగ పరచి తనను హెచ్చించుకొని యెరూషలేము దేవాలయమునందలి బలిపీఠమును అపవిత్రపరచి బలినినైవేద్యమును నిలిపివేసితానే దేవుడనని ప్రకటించుకొని $3^1/_2$ ఏండ్లు (రెండవ అర్ధవారము) పూజించబడగోరును. (దానియేలు 9:27) నాశనకరమైన హేయవస్తువు పరిశుద్ధ స్థలములో నిలుచుట అని దానియేలు 9:27వ వచనములోను మత్తయి 24:15వ, II థెస్స 2:3-4 వచనములోను చెప్పబడిన ప్రవచన నెరవేర్పుఇదియే. ఇదియే ఏడేండ్లశ్రమల మహాశ్రమలకాలము. ఆకాశమండలమందు క్రీస్తు ఈ ఏడేండ్లు తన పరిశుద్ధులతో నుండి వారిని తీర్పు తీర్చి బహుమానములిచ్చిన పిదప ప్రకటన 19:1-10వ ప్రకారము సంఘమను కన్యను వివాహమాడి భూలోకమునకు ఒలీవలకొండపైకి దిగి వచ్చును. క్రీస్తు విరోధికి భయపడిన యూదులు దాగియుండగా క్రీస్తు విరోధిని, అబద్ధ ప్రవక్తను పట్టుకొని క్రీస్తు అగ్నిగుండములో వేయును (ప్రకటన 19:20). కడమ వారిని అనగా క్రీస్తు విరోధిని అనుసరించిన వారిని తన నోటినుండి వచ్చు ఖడ్గముచే సంహరించును. తదుపరి భూమి మీద వేయి ఏండ్లపాలన జరుగును. నూతన యెరూషలేము పట్టణము (అలంకరించబడిన సంఘము) భూమిపైకి దిగిరాగా అందులో క్రీస్తు తానే ఉండి నిత్యపాలన జరిపించును. (ప్రకటన 20,21 అధ్యాయము) క్రీస్తు విరోధిముందుగా చెప్పబడిన పది రాజ్యముల కూటమిలోని 10మంది రాజులలో నుండియే ముగ్గిరిని పెరికివేసి వచ్చునని దానియేలు 7:8వ వచనములోనున్నది. కనుక క్రీస్తు విరోధి రోమారాజ్య సంబంధమైనవాడుగా నుండును. ఎనిమిదవ అధ్యాయములో గ్రీకుల రాజ్యమును సూచించు మేకపోతు నాలుగు కొమ్ములలో ఒక కొమ్ము నుండి (అంటియోకస్‌లను దక్షిణ రాజులు) చిన్న కొమ్ము మొలిచిన వివరములు 8:9-14వచనములలోను, 8:22-26వ వచనములలోను కలవు. ఈ చిన్న కొమ్ము క్రీస్తు విరోధి గనుక క్రీస్తు విరోధి గ్రీకుల గుణములను కూడా కలిగియుండును. క్రీస్తు విరోధి యూదులలో నుండి వచ్చునని తలంచగలము. పై భాగములను బట్టి క్రీస్తు విరోధి రోమారాజ్యమునకు గ్రీకుల రాజ్యమునకు (సిరియాకు) కూడా చెందిన యుదుడైయుండును.క్రీస్తు విరోధి ప్రవచనము అంత్యకాలములో నెరవేరుననితలంచితిమి. కాని ప్రవచనమునకు సమీపనెరవేర్పు కూడా యుండును. ఈ ప్రవచన సమీప నెరవేర్పుగా క్రీ.పూ. 167-164 మధ్య ఆంటియోకస్ ఎపిఫనెస్ అను అంతియోకయ పట్టణము నుండి పాలించిన ఉత్తరరాజు ప్రవర్తించుట దానియేలు 11 :21-35 వచనములలో చూతుము. అంత్యకాలమందలి క్రీస్తు విరోధిపాలన దానియేలు 11:35-45వచనములలో చెప్పబడినది. ఆలాగే దానియేలు 11:6-20 వచనములలో ఉత్తర దక్షిణ రాజుల

## దానియేలు గ్రంథమందలి విశేషణములు

### I. దానియేలు గ్రంథమందలి 40 వేరువేరు దేవుని పేరులు గమనించదగినవి.

1.తమదేవుడు (1) 11:32
2. నా దేవుడు (1) 9:20
3.మా దేవా(1) 9:17 (2) 9:18
4. ప్రభువా (1)9:15 (2) 9:18 (3) 9:19
5.పరలోకమందున్న దేవుడు (1) 2:18 (2) 2:19 (3) 2:37 (4) 2:44
6.పితరులదేవుడు (1) 2:23
7.మర్మములను బయలు పరచు దేవుడు (1) 2:28(2) 2:47
8.మహాదేవుడు (1) 2:45
9.దేవతలకు దేవుడు (1) 2:47
10.రాజులకు ప్రభువు(1) 2:47
11.విడిపించు దేవుడు (1) 3:15 (2) 6:27
12.మేముసేవించుదేవుడు(1)3:17
13.దేవతల రూపము గలవాడు (1) 3:25
14.మహోన్నతుడైన దేవుడు (1) 3:26 (2) 4:2 (3) 4:17 (4) 5:18 (5) 5:21 (6) 7:22(7) 7:25 (8) 7:25 (9) 7:27
14) ఎ. ఏలినవాడు (1) 12:8
15.పూజార్హుడైన దేవుడు (1)3:28
16.రక్షించుటకు సమర్థుడైన దేవుడు(1) 3:29 (2) 6:27
17.పరిశుద్ధ దేవుడు(1)4:8(2)4:9(3)4:18(4)5:11
18.అధికారియైన దేవుడు (1) 4:17
19.సర్వోన్నతుడైన దేవుడు (1) 4:24 (2) 4:25 (3) 4:26 (4) 4:32 (5) 4:34
20.చిరంజీవి (1) 4:34
21.పరలోకపురాజు (1) 4:37
22.పరలోకమందున్న ప్రభువు(1)5:23
23.అనుదినము తప్పక సేవించు దేవుడు(1) 6:16
24.జీవముగల దేవుడు(1) 6:20 2) 6:26
25.నిత్యము సేవించుచున్న దేవుడు(1) 6:20
26.దానియేలు దేవుడు (1) 6:26
27.యుగయుగములు ఉండు దేవుడు (1) 6:26
28.ఆకాశమేఘారూఢుడైన దేవుడు(1) 7:13
29.మనుష్య కుమారుడైన దేవుడు1) 7:13
30.సైన్యములకు అధిపతి (1) 8:11
31.ప్రభువైన దేవుడు (1) 9:3 (2) 9:15
32.నా దేవుడైనయెహోవా (1) 9:3 (2) 9:9 (3) 9:10 (4) 9:13 (5) 9:14(6) 9:20
33.మహాత్మ్యము గల దేవుడు (1) 9:4
34.కృపాకటాక్షములు గల దేవుడు (1) 9:10
35.నిత్య జీవి (1) 12:7
36.స్త్రీలకాంక్షితదేవత (దేవుడు) (1) 11:37
37.దేవాది దేవుడు (1) 11:36
38.జ్ఞాన బలముగల దేవుడు (1) 2:20
39.భీకరుడైన దేవుడు (1) 9:4
40.అభిషిక్తుడు (1) 9 : 25
41. రాజాధి రాజు (1) 8:25

### II. ఈ గ్రంథమందు రాజ్యము - రాజు అను పదములు

| | 1అ | 2అ | 3అ | 4అ | 5అ | 6అ | 7అ | 8అ | 09అ | 10అ | 11అ | 12అ | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రాజ్యము | 01 | 13 | - | 12 | 06 | 06 | 10 | - | - | 01 | 09 | 01 | 59 |
| రాజు | 18 | 43 | 23 | 13 | 15 | 25 | 08 | 09 | 03 | 02 | 27 | - | 186 |
| మొత్తం | 19 | 53 | 23 | 25 | 21 | 31 | 18 | 09 | 03 | 03 | 36 | 01 | 245 |

### III. ఈ గ్రంథ మందు దర్శనము (36) స్వప్నము (4) కల (22) మొత్తము (62) :

| | 1అ | 2అ | 3అ | 4అ | 5అ | 6అ | 7అ | 8అ | 9అ | 10అ | 11అ | 12అ | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| దర్శనం | 01 | 02 | - | 06 | - | - | 05 | 13 | 03 | 05 | 01 | - | 36 |
| స్వప్నం | 01 | 02 | - | 01 | - | - | - | - | - | | - | - | 04 |
| కలలు | - | 15 | - | 04 | 01 | - | 02 | - | - | - | - | - | 22 |
| మొత్తం | 02 | 19 | - | 11 | 01 | - | 07 | 13 | 03 | 05 | 01 | - | 62 |

### IV. దానియేలు గ్రంథమందు మరియు ఇతర బైబిల్ గ్రంథములందు ప్రధానదూతలగు గబ్రియేలు, మిఖాయేలు పేరులు కనిపించు లేఖనములు

1. గబ్రియేలు: (1-3) దానియేలు 8:16,9:21,12:4 (4-5) లూకా1:9,1:26.
2. మిఖాయేలు (1-4) దానియేలు 10:13,21,11:1,12:1(5) యూదా1:9, (6) ప్రక 12:7

**దానియేలు గ్రంథమందలి కొన్నిపదములు, వాటి సూచనలు :-**

1). **2:32వ. మేలిమి బంగారు :-** బంగారు లోహములలో శ్రేష్ఠమైనది, అమూల్యమైనది. ఈ గ్రంథమందు లోకమును పాలించిన శ్రేష్ఠమైన బబులోను సామ్రాజ్యమును సూచించును. బంగారము అమూల్యమైనందున బైబిల్ గ్రంథమం తటిలో అమూల్యమైన దేవునిని, దేవుడగు యేసును, దైవత్వమును సూచించును.

2). **2:32,39వ. వెండి :-** నిర్గ30:16వచన ప్రకారము వెండి ప్రాయశ్చిత్తార్థమైనది. అనగా పాపమును కప్పునది. కనుక వెండి పాపము నుండి విమోచనను సూచించును. ఈ గ్రంథమందు మాదీయ పారశీక రాజ్యము ద్వారా 70 ఏండ్ల బబులోనుచెరనుండి యూదులకు విమోచన కలిగెను. మందిర ఉపకరణములు ఎజ్రా 1:7-11 వచనములలో బబులోనునుండి విడిపించబడెను. ఎజ్రా 6:15లో పడిపోయిన యెరూషలేము దేవాలయము కట్టబడెను. (విమోచించబడెను) ఎజ్రా 7:27 వచనములో ఆలయము అలంకరించబడెను. ఎస్తేరు గ్రంథమందు యూదులు విమోచించబడిరి. కనుక దానియేలు 2వ అధ్యాయమందు మాదీయ పారశీక రాజ్యము వెండిగా చూపబడినది.

3). **2:32వ. ఇత్తడి :-** ఇత్తడి కఠినమైనదైనందున దేవాలయములో బలిపీఠము ఇత్తడితో చేయబడినది. సంఖ్యా 21:9, యోహాను 3:15 వచనములో అరణ్యములో మోషే ఎత్తిన ఇత్తడి సర్పము సిలువపైకెక్కి దేవుని తీర్పును భరించిన క్రీస్తును సూచించుచున్నది. కనుక సర్వసాధారణముగా ఇత్తడి దేవుని తీర్పును భరించగల గట్టి తనమును, కాఠిన్యమును సూచించును. దానియేలు గ్రంథమందు కఠినుడైన గ్రీకుల మొదటిరాజగు అలెగ్జాండర్‌ను తదుపరి పాలించిన గ్రీకుల రాజులను సూచించుచున్నది.

4). **2:33వ. ఇనుము - మన్ను :-** ఇనుము సమస్తమునుదంచి విరుగగొట్టునని 2:40లో ఉన్నది. ఈ ఇనుము ముందున్న అన్ని రాజ్యములను పడగొట్టిన రోమా రాజ్యమును సూచించుచున్నది. ఇనుముతో నున్న మన్ను "నీవు మన్ను అని ఆది 3:19వ. దేవుడు ఆదాముతో చెప్పినట్లు" మన్ను మానవత్వమునకు, బలహీనతకు గురుతు. యుగాంత మందుండబోవు ప్రజలచేత ఎన్నుకొనబడిన అధికారుల పాలనను సూచించును. ఇది కేవలము మానవ తలంపులు, ప్రయత్నములు కలదై బలహీనమైన పరిపాలనగానుండును.

5). **2:34,45వ. చేతి సహాయము లేకుండ తీయబడిన రాయి :-** రాయి కొన్ని పర్యాయములు మానవుని సూచించును. పేతురు అనగా గ్రీకులో రాయి అని అర్థము. కాని 1 పేతు 2:6-7వ ప్రకారము అమూల్యమైన రాయి క్రీస్తే. యెషయా 8:14-15వ లూకా 20:18, మత్తయి 21:42-44లో రాయిని క్రీస్తుగా చూచు చున్నాము. చేతి సహాయము లేకుండా తీయబడిన రాయి అనగా పురుషుని ప్రమేయము లేకుండ ఈ లోకమందు పుట్టిన క్రీస్తేనని గమనించగలము.

6) **4:22వ.చెట్టు :-** చెట్టు నిన్ను సూచించున్నది. చెట్లు బైబిల్ గ్రంథమంతటిలో మానవులకు సూచనగానున్నవి. దేవదారు వృక్షమును వృక్షరాజమందురు. తమాల వృక్షము వృక్షములకు రాణి అందురు.నీతిమంతులు తమాల వృక్షములని కీర్తన 92ః 12లో ఉన్నది. కనుక ఈ చెట్లు రాజులైన యాజక సమూహమగు నీతిమంతులైన దేవుని పిల్లలను సూచించును. ముండ్లచెట్లు (అది 3:12) దేవుని శాపమును బట్టి మొలిచినందున మానవుల శాపగ్రస్తమైనస్థితిని చూపించుచున్నది.

**7). 7:3వ. సముద్రజలములు :-** జలములు, జనములను ఆయాభాషలు మాటలాడు ప్రజలను సూచించును (ప్రక 17:15).

8). **7:4వ. సింహము :-** సింహము మృగరాజు ఈ గ్రంథమందు రాజ్యముల పోరాటమును మృగ పోరాటముగా చూతుము. సింహము రాజ్యములకు రాజైన బబులోను రాజ్యమును సూచించును. సామె 28:1వ ప్రకారము సింహము నీతి మంతులకు కూడ పోలికగానున్నది.

9) **7:5వ.ఎలుగు బంటి :-** సామె 17:11-12వ ప్రకారము ఎలుగుబంటి క్రూరమైనది. ఈ గ్రంథమందు క్రూరులైన మాదీయపారశీకులను సూచించును.

**10) 7:6వ. చిరుతపులి :-** అన్ని మృగములకంటే బహు వేగముగా (గంటకు 80 కి.మీ) వెళ్ళు చిరుతవలె అతి వేగముగా అతి చిన్న వయస్సులో అనగా 23-31 ఏండ్ల వయస్సులో రాజ్యములను జయించిన అలెగ్జాండర్‌ను సూచించును.

**11) 7:7వ. ఘోరమైన క్రూరమృగము :-** ఇది రోమారాజ్యమును సూచించెను.

**12) 7:20వ. కొమ్ము :-** కొమ్ము అధికారమునకు అనగా రాజరికమునకు గురుతు. కొమ్ము పోడుచుటను యుద్ధముచేయురాజులను సూచించును.

**13)8:20వ. పొట్టేలు :-** ఈ గ్రంథమందు మాదీయ పారశీక రాజులని చెప్పబడినది. పొట్టేలు సాధువైనది. దేవునికి బలిగా అర్పింపతగినది. యెషయా 53:6లో దారితప్పిన మానవులందరు గొర్రెలకు పోల్చబడిరి. 53:7లో సిలువకు వెళ్ళు క్రీస్తు గొర్రెకు పోల్చబడెను. యోహాను 1:29లో క్రీస్తు లోకపాపమును మోసికొని పోవు గొర్రెకు పోల్చబడెను. పారశీకరాజగు కోరెషు యూదులను చెర నుండి విడిపించెను. అతని పేరుకు సూర్యుడని అర్థము. యెషయా 44ః28వ వచనములో మంద కాపరి యని పిలువబడి నీతి సూర్యుడు, కాపరియైన క్రీస్తుకు సాదృశ్యముగా నున్నాడు.

14) **8:21వ.** మేక గ్రీకుల రాజుకు పోల్చబడెను. కాని మత్తయి 25:32-41లో మేకలు శపించబడిన ప్రజలకు పోల్చబడెను.

15) **9:2వ. గోనెపట్ట తగ్గింపునకు గురుతు**

16) **9:24-27వ. ప్రవచనదినము / వారము :-** అది 29:27-28వచనములో యాకోబుతో తనమామ లాబాను ఏడేండ్ల కొలువును గూర్చి చెప్పుచూ ఈమె యొక్కవారము సంపూర్ణము చేయుమనెను. అనగా వారమైన ఏడు ప్రవచన దినములు ఏడేండ్లకు సమానము. సంఖ్యా 14:34లో ఇశ్రాయేలీయులు కనానులో సంచరించిన 40 దినములకు గాను 40 ఏండ్లు అరణ్యములో తిరుగవలసి వచ్చెను. యెహెజ్కేలు 4:6లో దినమున కొక సంవత్సరమని ఉన్నది. పై వాటి నన్నిటిని బట్టి ప్రవచనవారము ఏడేండ్లని, 70 వారములు 7×70 = 490 సంవత్సరములని 7+62+1=70 వారములు 49+434+7= 490 సంవత్సరములని నేర్చుకొనుచున్నాము.

## ప్రాచీన ప్రపంచపు ఏడు వింతలు - బైబుల్

| వింతలు | లేఖనము | నిర్మాణకుడు |
|---|---|---|
| 1. బబులోనులోను వ్రేలాడు ఉద్యానవనములు | దాని 4:30వ. | దానియేలు |
| 2. ఐగుప్తులోనున్న పిరమిడులు | ఆది 50వ అధ్యా. | యోసేపు -యోబు |
| 3. అలెగ్జాండ్రియా ఓడరేవు నందలి దీపస్తంభం | దాని 11:6వ | II. టాలిమి |
| | అపో 27:6వ,28:11వ | - |
| 4. గ్రీసుదేశము నందలి ఒలంపియార్‌లోని | అపో 14:12వ, | - |
| జూపిటర్ విగ్రహము - (ద్యుపతి) | అపో 19:35వ. | - |
| 5. ఎఫేసులోని అర్థెమిదేవి (డయానా) గుడి | అపో 19:27వ. | - |
| 6. రోడెస్‌లోనున్న కొలాసుస్ (సూర్యదేవత) విగ్రహం | - | |
| 7. మాన్‌సోలస్ రాజు సమాధి. | - | |

17)• 7:12 **బైబుల్ గ్రంథము నందలి కాలములు**

(కాలము అనుబడు "AION" అను గ్రీకు పదమునకు నిర్ణయకాలము అని అర్థము)

(1) నిష్కల్మష కాలము ఆది1:28వ. (2) మనస్సాక్షి కాలము (1650సం॥) ఆది3:23వ (3) మానవ పాలన కాలము (3[illegible]0సం॥) ఆది 8:20-22వ. (4) కుటుంబ యాజకత్వకాలము (580 సం॥) ఆది 12:1వ (5) ధర్మశాస్త్ర కాలము (1470 సం॥) నిర్గ 19:8వ (6) కృప కాలము (2000 సం॥) యెహాను 1:17వ (7) తీర్పుల కాలము (7సం॥) ప్రకటన 4-19 అధ్యా., II కోరింథి 5:10వ (8) నీతి కాలము (1000సం॥) ప్రకటన 20:4వ (9) నిత్యకాలము (యుగయుగములు) ఎఫెసీ 1:10వ.

## 1వ అధ్యాయము 11+10 = 2+2+2+2+2+2+2+2+2+2+1 = 21వ

అంశము :- దానియేలు చరిత్ర. పవిత్రుడుగా ఉండగోరిన దానియేలు (1-10వ) - పరీక్షలలో జయమును పొందిన దానియేలు (11-21వ).

**1-2వ. యూదులు క్రీ.పూ. 606లో మొదటి విడతగా బబులోను చెరకు వెళ్ళుట :-** యూదావారు విగ్రహములను పూజించి యెహోవాను విసర్జించి భూమికి విశ్రాంతి సంవత్సరములు పాటించలేదు. కనుక దేవుడు వారిని ఈ రీతిగా శిక్షించెను. యెహోవా మందిరమందుండు ఉపకరణములు యూదావారిని సూచించును గనుక ఆ ఉపకరణములను బబలోను రాజు దేవతాలయపు బొక్కసమునకు అప్పగించెను. యూదా ప్రజలను బబులోను రాజుకు బానిసలుగా చేసి యూదావారి భూమి II దిన 36:21వ ప్రకారము 70 ఏండ్ల విశ్రాంతిని అనుభవించుటకై యూదా ప్రజలను బబులోను చెరకు పంపెను. ప్రతి ఏడవ సంవత్సరము మరియు ఏబదియవ సంవత్సరము విశ్రాంతి సంవత్సరములు. కనుక ఏబది సంవత్సరములకు 8 విశ్రాంతి సం॥ 400 సంవత్సరాలకు 64 విశ్రాంతి సంవత్సరములగును. ఆ తరువాత 42 సంవత్సరములకు ఆరు విశ్రాంతి సంవత్సరములు. కనుక మొత్తము 442 సం॥ సొలొమోను మందిరమును ప్రతిష్ఠించి ప్రార్థించిన క్రీ.పూ. 959 నుండి 516 వరకు భూమికి 70 ఏండ్లు విశ్రాంతిని ఇవ్వవలసినది. కాని విశ్రాంతిని ఇవ్వలేదు. యూదులందరు క్రీ.పూ. 586లో చెరకు వెళ్ళగా భూమి క్రీ.పూ. 586-516 మధ్య 70 ఏండ్లు విశ్రాంతిని పొందినది.

**3-4వ. దానియేలు అతని మిత్రులు రాజనగరులోనుండుట :-** బబులోను చెరకు వెళ్ళిన వారిలో ప్రముఖులు దానియేలు, షద్రకు, మేషాకు, అబేద్నెగోలు కలరు. వీరు రాజవంశములో ప్రముఖులు, రాజనగరములో నిలువదగిన సకల విద్యాప్రవీనత, తత్వశాస్త్రము ఎరిగిన బాలురైనందున బబులోను రాజు వీరిని నపుంసకుల అధిపతి కప్పగించి కల్దీయుల విద్యను భాషను నేర్పింపనాజ్ఞాపించెను. వారికి రాజ వంశములో ముఖ్యులు అనగా ఆదినములలో రాజులుగానున్న యెహోయాహాజు, యెహోయాకీము యెహోయాకీను, సిద్కియాలుముఖ్య బంధువులు, సమకాలికులు. ఈ నలుగురు రాజులు యెహోవాదృష్టికి చెడునడతనడిచిరి. కాని దానియేలు అతని ముగ్గురు మిత్రులు బాలురుగా దేవుని ఎరిగినవారని గమనించ గలము. విద్యార్థులుగా తత్వ శాస్త్రము అనగా దైవత్వ శాస్త్రములను నేర్చు కొనిరి. నేటి విద్యార్థులకు ఇది ఎంతో మాదిరిగానున్నది.

**5-6వ. దానియేలు అతని మిత్రులకు రాజునియమించిన భోజనము :-** రాజు వీరికి

తాను భుజించు భోజనము పానముచేయు ద్రాక్షారసమును ఆహారముగా నియమించి మూడు సంవత్సరములు శిక్షణ పొందిన తదుపరి తన యెదుట నిలువ బెట్టవలెనని ఆజ్ఞాపించెను.

**7-8వ బబులోనులో నలుగురిపేర్లు మార్చబడుట -వారు తమ పవిత్రతను కాపాడుకొన ఉద్దేశించుట:**

| అసలు పేరు- దాని అర్థము | మార్చబడిన పేరు- దాని అర్థము |
|---|---|
| 1.దానియేలు-దేవుడు నా న్యాయధిపతి. | బెల్తెషాజరు - బేలుదేవత |
| 2.హనన్యా-యెహోవా కృపగలవాడు. | షద్రకు-చంద్రదేవత నియమించినవాడు |
| 3.మిషాయేలు-దేవుని వంటివాడెవడు. | మేషాకు - శాంతికరమైన జలములు |
| 4. అజర్యా - యెహోవాసహాయకుడు. | అబేద్నెగో - నెబోదాసుడు |

బానిసలుగా పట్టుకొనినవీరిని తలలుకొరిగించి చేతులకు సంకెళ్ళు వేసి కనానుకు వేయి మైళ్ళ దూరముననున్న బబులోనుకు నడిపించి తీసికొని పోయినట్లు గమనించగలము. తదుపరి రాజు నిజదేవుని పేరులు గల ఈ నలుగురికి బబులోను దేవతలకు సంబధించిన పేరులు పెట్టెను. రాజు విగ్రహారాధికుడైనందున రాజు భుజించు భోజనములో ఎప్పుడైనను లేదా ప్రతి దినమైనను బలి అర్పింపబడినవి ఉండవచ్చును. కాని రాజు భుజించు భోజనము రమ్యముగా నుండగలదు. పరిస్థితులు తారుమారుగా నున్నను క్రుంగిపోక దానియేలు శోధించబడక శాకాధాన్యాదులను తినుటకు సెలవిమ్మని అడిగెను. కనుక దానియేలు అన్ని పరిస్థితులలో బాల్యము నుండి అపవిత్రతకు దూరముగానుండవలెనని ఉద్దేశించెను. దానియేలు వలె ప్రతివిశ్వాసి పరిశుద్ధముగా జీవించుట అను జీవిత ఉద్దేశము కలిగి యుండాలి. మన జీవిత ఉద్దేశమేదో నిశ్చయము చేసికొనుటకు జాగ్రత్తపడాలి.

**9-10వ దానియేలు పైనున్న దేవుని కటాక్షము :** " నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులైయుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధ పరచుకొనవలెను" లేవీ 11:44. " నేను పరిశుద్ధుడనైయున్నాను.గనుక మీరును పరిశుద్ధులైయుండుడి". 1 పేతురు 1:14. పై వాక్యములను బట్టి పరిశుద్ధముగా ఉండుట దేవుని చిత్తమైనందున దేవుని కటాక్షము అలాంటి వారిపైనుండును. అందువలన నపూంసకుల అధిపతికి దేవుడు వారిపై కటాక్షము అనుగ్రహించెను.

**11-12వ పరీక్షింపబడుటకై కోరుకొనుట-సిద్ధపడుట :-** శాకధాన్యాదులను తినినను

తమ్మును దేవుడు సౌందర్యముగాను, కళగాను ఉంచగలడని విశ్వసించి పది దినముల వరకు పరీక్షించమనికోరిరి.

**13-14వ పది దినముల పరీక్ష :-** నపుంసకుల అధిపతికి దేవుడు వారిపై కటాక్షము అనుగ్రహించినందున వారి మాటకు సమ్మతించి పది దినములు పరీక్షించెను.

**15-16వ సౌందర్య సంబంధమైన ఫలితము :-** మిగిలిన బాలుర కంటే ఈ నలుగురు బాలుర ముఖములు సౌందర్యముగాను కళగాను కనబడగా నపుంసకుల అధిపతి రాజు భుజించు భోజనమును తీసివేసి శాకధాన్యాదులను ఇచ్చెను.

**17-18వ జ్ఞాన సంబంధమైన ఫలితము :-** దేవుడు ఈ నలుగురు బాలురకు జ్ఞానమును, సకల శాస్త్ర ప్రవీణతయు దయచేసెను. దానియేలుకు ప్రత్యేకముగా స్వప్న భావములను గ్రహించు తెలివినిచ్చెను. 1 కొరింథీ 1:31వ ప్రకారము దేవుడు మనకు జ్ఞానము, నీతి, పరిశుద్ధత, విమోచన ఆయెను. విమోచించబడిన దానియేలు పరిశుద్ధత కలిగి నీతిగా జీవించ ఉద్దేశించినందున దేవుడు జ్ఞానమిచ్చెను. చదువుకొనుచున్న విద్యార్థులు గమనించ తగినది.

**19-20వ రాజుయొక్క విచారణలో తేలిన ఫలితములు :-** ఈ నలుగురు బాలుర వంటివారెవరు లేరని విచారణలో తేలెను. అందరికంటే వీరుపది అంతల శ్రేష్ఠులని తెలియ పరచబడెను. అనగా వీరికి నూటికి నూరు మార్కులు రాగా కల్దీయులకు నూటికి పది మార్కులు వచ్చెను. కీర్తన 75:7వ లో ఆయన ఒకని తగ్గించును ఒకని హెచ్చించును. కల్దీయులకు దేవుడు మార్కులు తగ్గించెను. వీరికి హెచ్చుమార్కుల నిచ్చెను. 15-16వచనములు Physical fitness test గాను 17-18 వచనాలు వ్రాతమూలకమైన పరీక్షగాను 19-20 వచనాలు Oral interview గాను చూడగలము.

**21వ నాల్గవ ఫలితము :-** బబులోను సామ్రాజ్యము 70 ఏండ్లు గడిచి పారశీక రాజగు కోరెషు ఏలుబడిలో మూడవ సంవత్సరము అనగా బబులోను పట్టణములోనే 73 ఏండ్లపైబడి జీవించెను. ఒకవేళ 17 ఏండ్ల వయస్సులో బబులోనుకు వచ్చిన యెడల 17+73=90 ఏండ్ల పైబడి జీవించెను. బబులోను రాజ్యములో 5గురు రాజులు పాలించిన తరువాత బబులోనులో రాజ్యముమారి పారశీకరాజ్యము వచ్చెను. రాజులు మారినను, రాజ్యములు మారినను దానియేలు జీవించుట దేవుడు ఆయన కిచ్చిన శ్రేష్ఠమైన ఫలితము అని గమనించగలము. యెషయా 39:7వ వచనములోని ప్రవచన ప్రకారము నెబుకద్నెజరురాజు ఈనలుగురిని నపుంసకులుగా చేసి యుండవచ్చును. అందుకే వారిని నపుంసకుల అధిపతి చేతికప్పగించెను.కాని దానియేలు దీని విషయము గ్రంథములో ఎక్కడను ప్రస్తావించలేదు. పేర్లు మారాయి, రూపుమారింది, శరీర జీవన విధానము మారింది. కాని ఆత్మీయ జీవిత విధానములో మార్పులేదు.

**2వ అధ్యాయము** 24+25 = 6+6+6+6+6+6+7+6 = 49వ

**అంశము :** నెబుకద్నెజరు రాజు ప్రతిమను గూర్చిన కలకని మరచుట (1-24వ)

దానియేలు కలనుదాని భావమును రాజుకు తెలుపుట (25-49వ).

**1-6వ రాజు ప్రతిమను గూర్చినకలకని మరచుట - కలను, భావమును తెలుపుమని బబులోను జ్ఞానులనడుగుట :-** రాజు కలలు కనిమరచి, కలతపడి మనోవ్యాకులమును బట్టినిద్ర పట్టకుండెను. బబులోను జ్ఞానులను పిలిచి కలను దాని భావమును తెలుసమని కోరెను. తెలిపిన యెడల బహుమానమిత్తునని లేనియెడల వారిని సంహరింతునని సెలవిచ్చెను. రాజు విచారించిన బబులోను జ్ఞానులలో దానియేలు అతని ముగ్గురు స్నేహితులు లేరు. 25వ వచనములో దానియేలు గూర్చి యూదులలోనుండి చెరపట్టబడిన మనుష్యుడని చెప్పబడినందున దానియేలు అతని స్నేహితులు 1:20వ వచనములో మిగిలిన వారి కంటే పది యంతల శ్రేష్ఠులని రాజు గ్రహించినను వారిని బబులోను రాజ్యమందు జ్ఞానులుగా నియమించలేదని గ్రహించగలము.

**7-12వ బబులోను జ్ఞానులు కలను, దాని భావమును తెలుపక కాలహరణ చేయుటను బట్టి బబులోను జ్ఞానులు చంపబడవలెనని రాజు ఆజ్ఞాపించుట :-** బబులోను జ్ఞానులు రాజుతో కలచెప్పిన యెడల భావము చెప్పగలమని, కలను భావమును దేవతలు కాక మరి ఏమనుష్యుడు చెప్పలేడని సెలవిచ్చిరి. రాజు కోపగించి బబులోను జ్ఞానులను చంపమని ఆజ్ఞాపించెను.

**13-18వ దానియేలును అతని స్నేహితులను వారు చంపప్రయత్నించగా దానియేలు అతని స్నేహితులు కటాక్షముకై దేవుని వేడు కొనుట :-** రెండవ తిమోతి 3:12వ ప్రకారము క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రతుకనుదేశించు వారందరు హింసపొందుదురు అన్నట్లు అనేక పర్యాయములు దానియేలు అతని మిత్రులను వారు హింస పెట్టిచంప తలంచిరి ప్రార్థన దానియేలు జీవిత రహస్యమని ఈ భాగమునుండి గ్రహించగలము. దానియేలు 9వ అధ్యాయము, ఎజ్రా 9వ అధ్యాయము, నెహెమ్యా 9వ అధ్యాయము ప్రార్థన అధ్యాయములు. ఎజ్రా, నెహెమ్యాలు ప్రార్థన ద్వారా కార్యములను సాధించిరని నేర్చుకొనగలము. దానియేలు ప్రార్థనా జీవితము మనకెంతో మాదిరిగానున్నది.

**19-24వ ప్రార్థించి దేవుని యొద్ద జవాబును పొందుట దేవునిస్తుతించుట - బబులోను**

**జ్ఞానులను నశింపచేయవలదని మనవి చేయుట :** 1) సామాన్యముగా మానవ ప్రయత్నములన్ని జరిగించి కార్యములను జరిగించవలెనని విశ్వాసులు ప్రయత్నించుదురు. అన్ని విధములుగా సాధ్యము కానపుడు ప్రార్థించుటకై పూనుకొందురు. 2). ప్రార్థనకు జవాబురాగా దేవునిస్తుతించుట మరచుదురు. దానియేలు ఆలాగు చేయక ప్రార్థించి స్తుతించిన విధము గమనించదగినది. దానియేలు జ్ఞానముకలవాడైనను దేవుని జ్ఞానబలమును జ్ఞావకము చేసికొని స్తుతించుచున్నాడు. ఎంత వరకు దేవుని నామముస్తుతించవలెనో (యుగములన్నిటను) జ్ఞాపకము చేసికొనుచున్నాడు. దేవుడు కాలములను, సమయములను మార్చువాడని స్తుతించుచున్నాడు. దానియేలుకు పదవి రావలసిన సమయము మార్చబడినదని దేవుని స్తుతించుచున్నాడని తలంచగలము. ప్రతిమను గూర్చిన కలలో రాజ్యములు మారుట ఎరిగినదానియేలు దేవుని స్తుతించుటలో మరొక అంశము ఉన్నదని గమనించగలము. యూదా రాజ్యము పతనమై యూదులు బబులోను వారి క్రిందనున్నను చింతపడక చివరకు దేవుడే రాజ్యము చేయునని ఎరిగి దేవుని స్తుతించుచున్నాడని తలంచగలము. రాజు మరచిన కలను దేవుడు దానియేలుకు చెప్పినందున అంధకారమందలి సంగతులను దేవుడు ఎరిగినవాడని దేవుని స్తుతించుచున్నాడు. వెలుగు యొక్క నివాసము ఆయన యొద్ద నున్నదనుటలో వెలుగు పవిత్రతకు గుర్తుగానున్నందున దేవుని పరిశుద్ధతను బట్టి దేవుని స్తుతించుచున్నాడు. మోషే కూడా నిర్గమ 15:11వ వచనమందు " పరిశుద్ధతను బట్టి నీవు మహనీయుడవని స్తుతి కీర్తనను బట్టి పూజ్యుడవు" అని పలికెను. రాజు యొక్క సంగతి మాకు తెలిపితివని తన స్నేహితులను కలపి పలికెను. 23వ వచనములో దేవుడు దానియేలుకు సంగతులు దాచక చెప్పినట్లు ఆది 18:17వచనములో నేను చేయబోవు కార్యమును అబ్రహాముకు దాచెదనా అని దేవుడు చెప్పుట గమనించగలము. 23వ వచనములో బబులోను జ్ఞానులు చంపబడిన దానియేలుకు అతని స్నేహితులకు బబులోను రాజనగరులో స్థానము దొరుకగలదని సామాన్యముగా తలంచగలము. కాని దానియేలు బబులోను జ్ఞానులను నశింపచేయుటకు నియమించబడిన అర్యోకునొద్దకు వెళ్ళి వారిని నశింపచేయవద్దని రాజునకు కలను భావమును తెలుపుదునని మనవి చేసెను. రోమా 12:17-18 వచనములలో నున్నట్లు కీడుచేయక మేలుచేసి వారందరితో సమాధానముగా నుండెను. కాని బబులోను జ్ఞానులు దానియేలు చేసిన మేలును లక్షపెట్టక 6వ అధ్యాయములో దానియేలుకే కీడు తలపెట్టిరి. విశ్వాసులైనవారు ఎవరికైను చివరకు తమ నాశనమును కోరిన వారికైనను కీడు

తలపెట్టకూడదని నేర్చుకొనుచున్నాము. కీడు చేయక పోయినను దానియేలు మౌనముగా నుండగలడు. అలాగుండక వారిని నాశనము నుండి తప్పించెను. ఇది విశ్వాసుల కెంతోమాదిరిగానున్నది. మత్తయి 5:46వ వచన ప్రకారము " మీరు పరలోకపు తండ్రి కుమారులైయుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి." అను మాట నెరవేర్చెను.

**25-30వ రాజు యెదుట దానియేలు తన్నుతాను తగ్గించుకొని దేవుని ఘనపరచుట :-** 25వ అర్యోకు రాజుతో కల భావము చెప్పగలమనుష్యుని నేను కనుగొంటిని అంటున్నాడు. ఇది అబద్ధము కనుగొనలేదు. డంబముగా పలుకుచున్నాడు. రాజు దానియేలును కల, దాని భావమును చెప్ప శక్యమా అని ప్రశ్నించగా, రాజు గతములో తనను జ్ఞానిగా గుర్తించిననూ జ్ఞానులు ....... చెప్పజాలరు అను చున్నాడు. అనగా దానియేలు తన జ్ఞానముపై ఆధారపడు వాడుకాడు. మర్మములను బయలుపరచగల దేవుడని క్రొత్త పేరుతో దేవుని గూర్చి పలుకు చున్నాడు. కలుగబోవు దానిని ఆయన (దేవుడు) రాజునకు తెలియజేసెననుటలో దేవుని ఘనపరచుచూ తాను కనబడకుండా జాగ్రత్తపడు చున్నాడు. 29వ వచనమందును మర్మములను బయలు పరుచువాడు కలుగబోవు దానిని తమరికి తెలియ చేసెనంటున్నాడు. 2:29లో బలము అధికారము గల రాజు మనోచింతగల వాడుగానున్నాడు. కాని అదే రాజ్యమందుండు షద్రకు, మేషాకు, అబేద్నెగోలు 3:16వ వచనములో మాకు చింతలేదని పలుకుట గమనించదగినది. ఇతరులకంటె పది యంతల జ్ఞానము గల వాడని రాజు 1:20వ వచనములో తెలిపినను, ఇతర మనుష్యుల కంటే నాకు కలిగిన విశేష జ్ఞానమును బట్టి ఈ సంగతులు బయలు పరచలేదనుటలో దానియేలు తాను కనబడకుండా తన జ్ఞానము మీద ఆదారపడకుండా జాగ్రత్తపడుట గమనించదగినది.

**31-36వ దానియేలు రాజుకు కలను తెలుపుట :-** శిరస్సు-మేలిమి బంగారము, రొమ్ము భుజములు - వెండి, ఉదరము తొడలు - ఇత్తడి, మోకాళ్ళు - ఇనుము, పాదములు వ్రేళ్ళు - ఒక భాగము ఇనుము, ఒక భాగము మన్నుయై మహాప్రకాశము గల గొప్ప భయంకర రూపముగల ప్రతిమను కలలో నెబుకద్నెజరు రాజుచూచెను. మరియు చేతి సహాయము లేకుండా తీయబడినరాయి ప్రతిమను తుత్తునియలుగా విరగగొట్టగా కళ్ళములోని చెత్తవలె గాలి వాటిని కొట్టుకొనిపోయెను. మరియు ఆరాయి సర్వభూతలమంత మహా పర్వతమాయెను.

**37-43వ దానియేలు రాజుకు కలయందలి భూ సంబంధమైన రాజ్యమును గూర్చిన భావము తెలుపుట :-** మేలిమి బంగారు శిరస్సు, నెబుకద్నెజరు రాజని (బబులోను సామ్రాజ్యమని) తెలిపెను. బబులోను పట్టణము 396 అడుగుల ఎత్తు 85 అడుగుల వెడల్పు గల ప్రాకారము కలది. ప్రాకారము చుట్టుగల కందకమునందు యూఫ్రటీస్ నది ప్రవహించును. ప్రాచీన ప్రపంచపు ఏడువింతలలో ఒకటగు వ్రేలాడు ఉద్యానవనములు ఇందు గలవు. (60వ పేజీ చూడుము) అందుకే రాజ్యము బలము ఘనత కలదని చెప్పబడినది. మొదటి రాజ్యము కంటే తక్కువైన రాజ్యముగా మాదీయ పారశీక రాజ్యము వెండి రొమ్ము భుజములుగానుండెను. మాదీయులు ఎడమ భుజముగాను పారశీకులు కుడి భుజముగాను గుర్తించగలము. మాదీయుడగు దర్యావేషు 5వ అధ్యాయము చివరలో బబులోనును ఓడించెను. పారశీకుడగు కోరెషు దర్యావేషు యొక్క కుమార్తెను వివాహమాడెను కనుక తదుపరి రాజ్యపాలన భారమంతటిని పారశీకులు క్రీ.పూ. 536-330 వరకు జరిగించిరి. వివరములు దానియేలు పరిచయ వాక్కులు గల పేజీలో కలవు. లోకమంతటిని ఏలునట్టి మూడవ రాజ్యముగా గ్రీకుల రాజ్యము రెండు తొడలుగానున్నందున రాజ్యము విభాగించబడునని అర్థము. గ్రీకుల రాజైన అలెగ్జాండర్ క్రీ.పూ.330-323 వరకు పరిపాలించి మరణించగా అతని నలుగురు సైన్యాధిపతులు రాజ్యమును పంచుకొనిరి. తూర్పు పడమర రాజ్యములు చిన్నవి. అవి క్రీపూ 190లో ఉత్తర రాజ్యములో కలిసిపోయెను. కనుక ఉత్తర దక్షిణ రాజ్యములు ప్రతిమలో రెండు తొడలని గమనించగలము ఉత్తర రాజులగు 13 మంది అంటియెకస్- సెల్యూకస్‌లు 75 రాజ్యములను అంతియోకయ రాజధానినుండి క్రీ.పూ. 312-130 వరకు, దక్ష్యిణ రాజులగు 11మంది టాలమిలు అలెగ్జాండ్రియా రాజధాని నుండి 25 రాజ్యములను క్రీ.పూ. 323-30 వరకు పాలించిరి. వివరములు దానియేలు గ్రంథ పరిచయములో కలవు. ఇనుము వంటి బలమైన కఠినమైన మిలిటరీ సేనలు విస్తారముగాగల నాలుగవ రోమా రాజ్యము ఇనుప మోకాళ్ళుగా నుండెను. ఈ రాజ్యము అన్ని రాజ్యములను పగుల గొట్టును. సుత్తె సమస్తమును సాగగొట్టి విరగగొట్టినట్లు ఇనుప రాజ్యమగు రోమా రాజ్యము యేసు క్రీస్తును, తదుపరి క్రైస్తవులను హింసించెను. కాని మోకాళ్ళు రెండుగానున్నందున రోమా రాజ్యము కూడ విభజించబడును. వివరములు దానియేలు గ్రంథ పరిచయములో కలవు. పై నాలుగు రాజ్యముల వివరములు 7,8వ అధ్యాయములలో కలవు. మోకాళ్ళ నుండి పాదముల వరకు వివరములు చెప్పబడలేదు. ఇది ప్రస్తుత సంఘకాలము. సంఘము యూదులకు చెందినది కాదు. కనుక వివరించబడలేదు.

కాళ్ళుకూడా రెండు గనుక సంఘములందును విభజనలుండును. తలకంటే, రొమ్ము భుజములు వీటికంటె ఉదరము లేక నడుము వైశాల్యమందు పెద్దవి. గనుక బబులోను కంటే మాదీయ పారశీక, దాని కంటె గ్రీకుల రాజ్యము, విశాలమందు పెద్దవి. రాజ్యములు విస్తీర్ణమందు పెద్దవైనను సాంద్రతను బట్టి లోహములు ఒకదాని కంటే మరొకటి తక్కువ గనుక రాజ్యములు బలహీనములు. పాదములు వ్రేళ్ళు కొంతమట్టుకు మన్నుగాను కొంత మట్టుకు ఇనుముగా నుండుట యుగాంతమందుండు రాజ్యముల అనైక్యతను సూచించును మన్ను ఇనుముతో అతకకుండుట రాజ్యములోని బలహీనతను సూచించును. ప్రజా పాలనలో ఒకరికొకరు పొసగకయుందురు. బంగారు (19.5), వెండి (10.5), ఇత్తడి (8), ఇనుము(5), మన్ను (1.93), ల సాంద్రతను చూడగా ప్రతిమపైన బరువుగాను క్రింద బలహీనముగానున్నందున ప్రతిమ అస్థిరముగా నున్నదని తలంచగలము. దీని భావము భూలోక రాజ్యములన్నియు అస్థిరములు. బబులోను రాజ్యము బంగారు. బంగారము దైవత్వమును సూచించును. దేవుడు తన దాసుడైన దానియేలు ద్వారా రాజ్యపాలనలో సహాయము చేసెను. పాదములు ఇనుము, మన్ను. మన్ను మానవత్వమును సూచించును. చివరి దినములలో మానవ తెలివితేటలపై మానవ యంత్రములపై రాజ్యముండునే గాని దేవుని ఇష్టాను సారముగా ఉండదు. రాజ్యముల పాలన మానవ పద్ధతులు, మానవ బలముపైనే ఆధారపడును.

**44-49వ దానియేలు రాజుకు కలలోని పరసంబంధమైన రాజ్యముల భావమును తెలుపుట :-** 34,35వచనములలో చెప్పబడిన చేతి సహాయము లేకుండా తీయబడిన రాయి మానవ ప్రమేయము లేకుండా ఈ లోకములో పుట్టిన యేసును సూచించును. ఏడేండ్ల శ్రమల కాలము అంతమందు యేసుక్రీస్తు భూలోకమునకు దిగివచ్చి క్రీస్తు విరోధి రాజ్యమును అనగా భూలోక రాజ్యములన్నిటిని నాశనము చేయును. ప్రకటన 17వ అధ్యాయము, 19:20-21వచనములలో దీని నెరవేర్పును చూడగలము. చేతి సహాయము లేకుండా తీయబడిన రాయి, బంగారు, (బబులోను) వెండి(మాదీయ-పారశీక) ఇత్తడి (గ్రీకు), ఇనుము (రోమా), మన్ను ఇనుము మిళితమైన (యుగాంతమందుండబోవు పది రాజ్యములకూటమి) విగ్రహమును పడగొట్టి దంచివేయుట గాలి వాటిని కొట్టుకొని పోవుటను గూర్చిన వివరము. ప్రతిమను విరుగగొట్టిన చేతి సహాయము లేకుండా తీయబడిన ఆ రాయి సర్వభూతలమంత మహాపర్వతమగుట (35వ) పరలోకమందున్న దేవుడగు యేసు మానవ ప్రమేయము లేకుండా (చేతి సహాయము లేకుండ) తానే ఒక రాజ్యమును భూలోకములో స్థాపించును. అది రానున్న వేయి ఏండ్ల పాలనను సూచించును.

దానికి అంతముండదు అనగా తదుపరి క్రీస్తే నిత్యము తన బిడ్డలను ప్రకటన 21వ అధ్యా ప్రకారము నూతన యెరూష లేములో కాపాడుటను సూచించును. పాదములలోనున్న ఇనుము, మన్ను: లోకమును సూచించెను. అంత్యకాలమందు దేవుని భయములేని రాజ్యపరిపాలన, దేవదూషణకరమైన పరిపాలన యుండుటను సూచించును.

నన్నుఘనపరచు వానిని నేను ఘనపరచుదునన్న 1సమూ 2:30వ ప్రకారము దానియేలు 2:25-30వచనములలో దేవుని ఘనపరచినందున 46-47 వచనములలో దానియేలు ఘన పరచబడెను. 48,49వ వచనములలో దానియేలు, షద్రకు, మేషాకు, అబేద్నెగోలు హెచ్చించబడిరి. నెబుకద్నెజరురాజు దానియేలును ఘనపరచినాడే కాని దానియేలు యొక్క దేవుని ఘన పరచలేదు, ఆయనయందు విశ్వాసముంచలేదు. 48వ వచనమందు దానియేలుకు బహుగా హెచ్చింపు అనేక గొప్పదానములు లభించెను. ప్రధానునిగాను, అధిపతిగాను నియమించెను అనువదము ఇంగ్లీషులో " CHIEF OF THE GOVERNERS " అని " RULER OVER ENTIRE PROVINCE OF BABYLON" అని ఉన్నది. దేవుడు తన బిడ్డను అన్యదేశములో ఎంతగా ఘనపరచెనో గమనించదగినది. 49వ వచనములో దానియేలు రాజుతో మాటలాడి షద్రకు,మేషాకు, అబేద్నెగో అనువారిని విచారణ కర్తలుగా ADMINISTRATORS OVER THE PROVINCE OF BABYLON నియమించెను. అని ఉన్నది.

**2వ అధ్యాయములోనున్న దేవుని పేరులు :-** 1) యుగములన్నింటికి దేవుడు 20వ 2). పరలోకమందున్న దేవుడు 18వ,19వ,37వ,44వ. 3) పితరులదేవుడు 23వ 4). మర్మములను బయలు పరచుదేవుడు 28వ,47వ 5). మహాదేవుడు 45వ 6). దేవతలకు దేవుడు 47వ. 7). రాజులకు ప్రభువు 47వచనము.

**దేవుని గుణములు :-** 1). జ్ఞానబలములు కలవాడు 20వ. 2). కాలములను సమయములను మార్చువాడు 21వ. 3). రాజులను త్రోసివేయుచు నియమించువాడు 21వ. 4). వివేకులకు వివేకము, జ్ఞానులకు జ్ఞానము అనుగ్రహించువాడు 21వ. 5). మరుగుమాటలు, మర్మములు బయలు పరచువాడు 6) అంధకారమందలి సంగతులు తెలిసినవాడు 22వ 7). వెలుగు యొక్క నివాస స్థలము కలవాడు 22వ.

**3వ అధ్యాయము** 15+15 = 3+3+3+3+3+3+3+3+3+3 = 30వ

**అంశము :** షద్రకు, మేషాకు, అబేద్నెగోలు అగ్నిగుండములో వేయబడవలెనన్న తీర్మానము(1-15వ)-అగ్నిగుండము నుండి రక్షించిన దేవుడు (16-30వ)

**1-3వ, 4-6వ రాజు బంగారు ప్రతిమ చేయించగా ప్రతిష్ఠించుటకు ప్రముఖులందరు వచ్చుట :-** దానియేలు దేవుడు దేవతలకు దేవుడని, మర్మములను బయలుపరచువాడని చాటించినను ఆదేవుని లక్షపెట్టక రాజు60 మూరల ఎత్తు, 6 మూరల వెడల్పు గల బంగారు ప్రతిమను చేయించి దాని ప్రతిష్ఠ సందర్భమున అందరు సాగిలపడి నమస్కరించవలెనని ఆజ్ఞాపించెను. 3:12వ ప్రకారము ఆ విగ్రహమును తనదేవతగా రాజు ప్రకటించినట్లున్నది. నిజదేవుని ఎరిగి, హృదయములో చేర్చుకొని నమస్కరించుటకు బదులు అలాగుచేసెను. రాజు విగ్రహారాధన యందు మనసు కలిగినవాడు. కలలో దేవుడు పలులోహముల కలయికగానున్న ప్రతిమను చూపించి తన రాజ్యము పతనమైధానున్న పలు రాజ్యముల వివరములను తెలిపినను లక్ష పెట్టక తన రాజ్యమే స్థిరముగా నుండవలెనని నిలువెల్ల మేలిమి బంగారముతో సుమారు 200 టన్నుల బరువు గల ప్రతిమను చేయించెను. నేటి దినములలో దీని వెల 20,000 కోట్ల రూపాయలు. తన ఇష్టప్రకారము రాజ్యమును కాపాడుకొనగలనని తలంచెను. అధిపతులందరును ప్రతిష్ఠ సందర్భముగా సాగిలపడి నమస్కరించవలెనని ఆజ్ఞాపించెను. సాగిలపడి నమస్కరించనివాడు మండుచున్న వేడిమి గల అగ్నిగుండములో వేయబడునని దూత ద్వారా సెలవిచ్చెను.

**7-9వ 10-12 ప్రతిమకు నమస్కరించిన ప్రముఖులు :- నమస్కరించని షద్రకు మేషాకు, అబేద్నెగోలు :-** దూత సెలవియ్యగా ప్రముఖులందరు ప్రతిమకు సాగిలపడి నమస్కరించిరి. కాని ఈ ముగ్గురు నమస్కరించనందున కల్దీయులలో కొందరు ముఖ్యలు రాజు దగ్గరకు వచ్చి యూదులపై ఈ విధముగా కొండెములు చెప్పిరి. 1). రాజాజ్ఞను వీరు లక్ష్యపెట్టుటలేదు. 2). రాజుయొక్క దేవతను పూజించుట లేదు 3). రాజు నిలువబెట్టిన ప్రతిమకు నమస్కరించుటయేలేదు. దానియేలు అతని మిత్రులు 2:17-21వ కల్దీయుల జ్ఞానులు చంపబడకుండా కాపాడిరి. కానీ కల్దీయులలో ముఖ్యులు ఇక్కడ దానియేలు మిత్రులను చంపుటకు ప్రయత్నించుట అన్యాయము. దానియేలు మిత్రులు ఎప్పుడును ఎవరికిని కీడు చేయలేదు.

**13-15వ ప్రతిమను పూజించని యెడల అగ్ని గుండములో వేయబడుదురని ఏ దేవుడు విడిపించలేడని రాజు సెలవిచ్చుట :-** షద్రకు, మేషాకు, అబేద్నెగోలను రాజు పిలిపించి నాచేతిలోనుండి మిమ్మును విడిపించగల దేవుడెక్కడ ఉన్నాడనెను. రాజు తనను గూర్చి దేవుని కంటే గొప్పగా తలంచుకొనుట, రాజు యొక్క భక్తి హీనతకు చిహ్నముగానున్నది. ఈ ముగ్గురు స్నేహితులకు హాని కలుగకుండా విడిపించ గల దేవుడు వారితోనే ఉన్నాడని రాజు 25వ వచనములో చూచెను.

**16-18వ దేవుడు వారిని అగ్నిగుండము నుండి తప్పించుటకు సమర్థుడని వారు రాజుకు చెప్పుట :-** షద్రకు, మేషాకు, అబేద్నెగోకు ఇది ఒక పెద్ద చిక్కుతో కూడిన శోధన. ఒక్కసారి ప్రతిమకు సాగిలపడుట చిన్న విషయమేయని ఆలాగుచేయుటకు తీర్మానించు కొనవచ్చును. లేదా దేవునికి సాక్షిగా నిలిచి అగ్ని గుండములో వేయబడుటకు సిద్ధముగానుండాలి. ఆది 22వ అధ్యాయములో పరీక్షగా దేవుడు అబ్రహాముతో ఇస్సాకును దహనబలిగా అగ్నిలో కాల్చవలెనని చెప్పెను. అబ్రహాము విశ్వాసమును బట్టి ఇస్సాకును బలిగా అర్పించెనని హెబ్రీ 11:17వ వచనములో వున్నది. కాని దేవుడు ఇస్సాకును తప్పించెను. దేవుడు రక్షించగలడు. కాని ఒకవేళ హతసాక్షులుగా మరణించుట దేవుని ఉద్దేశము అయి ఉండవచ్చును. విశ్వాసము అనునది దేవునికి విధేయత చూపు వైపునకే నడిపించును. కనుక దేవునికి విధేయత చూపుటయా ? లేదా కొద్దిసేపు దేవుని ప్రక్క పెట్టి రాజుకు విధేయత చూపుటయా ? అను తమముందున్న సమస్యకువారు దేవునికే విధేయతచూపుదుమని విగ్రహమునకు నమస్కరించమని చెప్పిరి. మత్తయి 10:28వ ప్రకారము ఆత్మను చంపనేరక దేహమును చంపువారికి భయపడకుడి. కాని ఆత్మను దేహమును నరకములో నశింపచేయు వారికి మిక్కిలి భయపడవలెనను మాట నెరవేర్చిరి. ఈ ముగ్గురు కీర్తన 118:18 లోనున్నట్లు "మనుష్యులను నమ్ము కొనుట కంటె యెహోవాను ఆశ్రయించుట మేలు, రాజులను నమ్ము కొనుట కంటె యెహోవాను ఆశ్రయించుట మేలను వాక్యమును నెరవేర్చిరి. మొదటి పేతురు 5:7వ వచనప్రకారము మనందరికి అగ్ని పరీక్షలేకపోయినను అగ్నివంటి మహాశ్రమలు కలుగవచ్చును. ఆశ్చర్యపడక దానియేలు మరియు అతని మిత్రులవలె నమ్మకముగా నుండవలెనని నేర్చుకొనుచున్నాము.

**19-21వ షద్రకు, మేషాకు, అబేద్నెగోలను అగ్నిగుండములో వేయుట :-** రాజు ఆగ్రహించి గుండమును ఎప్పటికన్నా ఏడంతల వేడిమి చేయుమని ఆజ్ఞాపించాడు. మనుష్యుల శవములను కాల్చు " క్రిమేషన్ ఫర్నేస్ " 815°C / 1500°F వేడిమి కలిగియుండును. ఈ అగ్నిగుండము ఏడంతల వేడిమి అనగా 5705°C వేడిమి కలిగి యుండును. 100°C కునీరు ఆవిరిగా మారితే 57 అంతల నీరు ఆవిరిగామారు నంతటి వేడిమి గల గుండము. అందుకే వీరిని విసిరిన బలిష్ఠులైన సైనికులును అగ్నిజ్వాలల నాలుకలచేకాల్చబడిరి. ఆ ముగ్గురిని అంగీలు, నిలువు టంగీలు, పై వస్త్రములు, తక్కిన వస్త్రములు తియ్యకయే బంధించి అగ్నిగుండములో వేసిరి. దానియేలు గ్రంథమునకు అను బంధముగానున్న ముగ్గురు బాలుర సంకీర్తన అనుగ్రంథములో దేవుడు అగ్ని గుండములో చల్లటి గాలి విసరునట్లు చేసెనని ఉన్నది. తదుపరి ముగ్గురు బాలురు దేవుని స్తుతించిరని వ్రాయబడినది.

**22-24వ రాజు ఆశ్చర్యముతో వారిని చూచుట :-** అగ్నిలో ఉండగా వారి బంధకములు మాత్రమే కాలిపోయెను కాని వస్త్రములు, కాలిపోలేదు. వెంట్రుకలకు అగ్ని వాసనయైనను సోకలేదు. కనుక అగ్నివంటి శ్రమలలో మనకున్న బంధకములు పోవునే కాని ఏ నష్టము కలుగదు. వారు 1) అంగీలు 2) నిలువుటంగీలు 3) పైవస్త్రములు తక్కిన వస్త్రములు తీయకయే అగ్ని గుండములో వేయబడినను బంధకములు కాలిపోవుట తప్ప ఏనష్టము వారికి కలుగకుండుట ఆశ్చర్యము.

**25-27వ దేవుడు వారిని కాపాడిన విధము :-** రాజుచూడగా ముగ్గురు మనుష్యులు బంధకములు లేక అగ్నిలో సంచరించుచుండిరి. వారి మధ్య నాలుగవవాడు దేవతల రూపమును పోలినవాడుగా యుండెను. దేవతల రూపము లేదా దేవుని స్వరూపము కలిగినవాడు యేసేయని ఫిలిప్పీ 2:5 వచనము నుండి గ్రహించగలము. ఇంగ్లీషు బైబిలులో The form of the fourth is like the Son of God ఉన్నది. రాజు వారిని బయటకు తీయించి పరీక్షచేయించగా శరీరము, వస్త్రము, వెంట్రుకలు కాలి పోకుండుటయు అగ్ని వాసనయైనను సోకకయు ఉండిరి. లూకా 12:7లో మీ తలవెంట్రుకలన్నియు లెక్కించబడినవి. భయ పడకుడని ప్రభువు పలికెను. ఆ నాల్గవ వాడు యేసు ప్రభువే. రక్షించగల దేవుడెక్కడ అని రాజు 15వ వచనములో అడిగిన ప్రశ్నకు జవాబుగా దేవుడైన యేసు ప్రభువు వారితో ఉండగా రాజు చూచెను.

**28-30వ రాజు దేవుని ఘనపరచుట - షద్రకు, మేషాకు, అబేద్నెగో అను ఆముగ్గురిని సంస్థానములో హెచ్చించుట :-** దేవునిపట్ల రాజు యొక్క అభిప్రాయములో మార్పు కలుగుట చూడగలము. 2:46-48వ రాజు దేవుని విషయము మాటలాడిన విధమునకు ఇక్కడమాటలాడిన విధమునకు మార్పు కనబడుచున్నది. దేవుడెక్కడ ఉన్నాడు అని 15వ వచనములో పలికినవాడు ఇప్పుడు 29వ వచనము ఈ విధముగా రక్షించుటకు సమర్థుడైన దేవుడుగాక మరి ఏదేవుడు లేడని పలుకు చున్నాడు. అంతేకాక ఈ దేవుని ఎవరు దూషించకూడదనియు పలికెను. ఈ ముగ్గురి యొక్క భక్తి జీవితము ప్రశంశింపబడినది. నిజదేవునికి సాక్షులుగా ఉండుటలో తమదేహములను అప్పగించిరి. రోమా 12:1వ వచనములోనున్నట్లు సజీవయాగముగా శరీరములను సమర్పించిరి. షద్రకు, మేషాకు, అబేద్నెగోలకు బబులోను సంస్థానములో హెచ్చింపు దొరికెను.

ఈ అధ్యాయములో ఉన్న దేవుని నూతనమైన పేరులు 1). విడిపించగల దేవుడు (15వ) 2). మేము సేవించుచున్న దేవుడు (17వ) 3). మహోన్నతుడైన దేవుడు (26వ) 4). పూజార్హుడైన దేవుడు (28వ) 5). రక్షించుటకు సమర్థుడైన దేవుడు (29వ).

దేవుడు రక్షించువాడని, ఆత్మీయముగాను శారీరకముగాను రక్షించువాడని తేలినది. ఏ విధముగా రక్షించునోకూడా చెప్పబడినది. బైబిలు గ్రంథమంతటిలో ఈ ముగ్గురు పేరులు దానియేలు గ్రంథమొదటి మూడు అధ్యాములలో ఇరువది పర్యాయములు కనిపించును. కాని ఇరువది పర్యాయములు వారి పేరులు కలిసి కనిపించుట వారి ఐక్యతకు గురుతుగానున్నది. సహోదర జీవితంలో ఐక్యత ప్రాముఖ్యము. సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంతమేలు ఎంతమనోహరము (కీర్తన 133:1).

మొదటి అధ్యాయములో దానియేలు షద్రకు, మేషాకు, అబేద్నెగోలు పరిశుద్ధత కొరకైన తీర్మానము ముఖ్యముకాగా, రెండవ అధ్యాయములో దానియేలు భక్తి విధానము, (ప్రార్థన), మూడవ అధ్యాయములో షద్రకు, మేషాకు, అబేద్నెగోల పవిత్రత ప్రాముఖ్యమైనవి. మొదటి మూడు అధ్యాయములచివరలో వారు దేవునిచేత రాజు ద్వారా హెచ్చించబడుట చూడగలము.

దేవుడు " ఎవరిని హెచ్చించగోరునో వారిని హెచ్చించును " దాని 5:19వ. " తూర్పు నుండి యైనను, పడమట నుండియైనను దక్ష్యణము (అరణ్యము) నుండియైనను హెచ్చుకలుగదు. ఆయన ఒకని తగ్గించును. ఒకని హెచ్చించును ". కీర్తన 75:7వ.

## 4వ అధ్యాయము 18+19 = 6+6+6+6+6+7 = 37వ

**అంశము :** నెబుకద్నెజరు చెట్టును గూర్చిన కల (1-18వ) భావము (19-37వ).

**1-6వ,రాజు చెట్టును గూర్చిన కలకని దాని భావము తెలుపుటకై జ్ఞానులను పిలిపించుట:-** 1-3వచనములలో నెబుకద్నెజరు రాజు యెహోవా దేవుని, మహోన్నతుడైన దేవుడని సంబోధించుచున్నాడు. దేవుడు రాజుపట్ల జరిగించిన ఘనమైన అద్భుతములు సూచక క్రియలను తెలియజేయుటకు రాజు మనసు కలిగినట్లు ప్రతి విశ్వాసి మనస్సు కల్గిఉండాలి. 4-6వచనములలో రాజు ఒక కలకని, దాని భావము తెలుపుమని బబులోను జ్ఞానులందరిని అడిగెను.

**7-12వ. రాజు దానియేలును పిలిపించి కలను చెప్పుట :-** రాజుకలకని బబులోను జ్ఞానులకు చెప్పినను దాని భావమును తెలుపలేకపోయిరి. రెండవ అధ్యాయములో ఈ జ్ఞానులు కలను తెలిపిన దాని భావమును చెప్పుదుమనిరి. కాని రాజు ఈసారి కలను తెలిపినను వారు భావము చెప్పలేకపోవుట వలనవారి మోసము బయలుపడెను. రాజుకూడా దానియేలును అడుగకుండా వారినే అడుగుట మానవ బలహీనతను సూచించుచున్నది. మనుష్యులు తమప్రయత్నములన్ని జరిగించి వీలుకానపుడు దేవుని సమీపించెదరు. అలాగే రాజు బబులోను జ్ఞానులు చెప్పలేకపోవుట చూచి రాజు దేవుని ఆత్మగల దానియేలును సంప్రదించెను. రాజుకలలో భూమి మధ్య మిగుల బ్రహ్మాండమైన, ఆకాశమంత ఎత్తు

భూతలమంత విశాలముగా ఎదిగి సొగసైన ఆకులు, విస్తారమైన పండ్లు గల చెట్టును చూచెను. ఆ చెట్టులో సమస్త జీవకోటికి చాలినంత ఆహారము కలిగియుండెను. దాని కొమ్మలమీద పక్షులు కూర్చుండుట, దాని నీడలో అడవి జంతువులు పండుకొనుట చూచెను.

**13-18వ ఆకాశము నుండి దిగి వచ్చిన పరిశుద్ధుడు చేసిన ప్రకటన :-** చెట్టును, కొమ్మలను నరికి ఆకులు పండ్లు తీసిపారవేయుడి. పక్షులను, పశువులను తోలివేయుడి. చెట్టుమొద్దును, ఇనుము ఇత్తడి కట్టుతోకట్టి పొలములో తడిసి పశువువలె పచ్చికలో నివసించునట్లు, భూమిలో విడువుడని జాగరూకుడగు పరిశుద్ధుడు ప్రకటించెను. 16వ వచనములో ఏడు కాలములు గడుచు వరకు మానవమనసుకు బదులు పశువు మనసు వానికి కలుగును అన్నట్లు ఈ విషయమంతయూ ఒక మానవునికి కలుగునని తెలిసికొనవచ్చును. దీనిని Boanthropy అందురు. మహోన్నతుడగు దేవుడు మానవులపై అధికారియై సమస్తమును జరిగించునని మనుష్యులందురు తెలిసి కొనువరకు ఇది జరుగును అని జాగరూకుడగు పరిశుద్ధుడు ప్రకటించెను. రాజు దీని భావము చెప్పుటకు నీవేసమర్థుడవని దానియేలును కోరెను.

**19-24వ చెట్టు విస్తరించుటను గూర్చిన భావము దానియేలు రాజుకు చెప్పుట :-** దానియేలు కలను విని మనస్సులో కలతపడగా రాజు కలవరపడక భావము చెప్పమని కోరెను. దానియేలు ఈ కల భావము తమరి శత్రువులకు చెందును గాకనెను. తదుపరి భావము చెప్పుచూ 22వ వచనములో ఆచెట్టు విస్తరించి అనేకులకు ఆహారమిచ్చు రాజైన నెబుకద్నెజరును సూచించుచున్నదని తెలిపెను. ఈ వచనా ధారముగా బైబిల్ గ్రంథమందలి ఏ చెట్టయినను మనుష్యులను సూచించునని తెలియుచున్నది. చెట్టు వ్యాపించుట బబులోను సామ్రాజ్య వ్యాప్తిని, ప్రభావమును సూచించును. 23,24వచనములలో జాగరూకుడగు పరిశుద్ధుడు 14వ వచనములో పలికిన విషయములు కలవు. ఆ చెట్టు మీదపండ్లు తీసి పారవేయుట నెబుకద్నెజరు అడివి జంతువుల మధ్యనున్నపుడు ఆహారము లేక గడ్డి తినుటను సూచించును.

**25-30వ ఆకాశమునుండి దిగివచ్చిన పరిశుద్ధుని ప్రకటన భావమును, తన సలహాను దానియేలు రాజుకు తెలుపుట- రాజు దానియేలు సలహాను నిర్లక్ష్యపెట్టుట :-** రాజును రాజ్యము నుండి అడవిలోనికి మనుష్యులు తరుముదురు. రాజు అడవి జంతువుల మధ్య నివసించి గడ్డిమేయును. సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపై అధికారియని నెబుకద్నెజరు గ్రహించు ఏడు కాలముల వరకు ఈలాగు జరుగును. ఈ గ్రంథమందు కాలము అనగా ఒక సంవత్సరము. కనుక ఏడు కాలములగు ఏడు సంవత్సరములలో రాజు ఆలాగు తెలుసుకొనిన తరువాత రాజుకు మరలా రాజ్యము వచ్చును అని దానియేలు


భావమును తెలిపెను. రాజుపాపములు మాని నీతి, న్యాయములు జరిగించిన యెడల దేవుడు రాజును క్షమించి క్షేమముగా కాపాడునని చెప్పెను. దేవుడు కొన్ని పర్యాయములు మనకును అవకాశమిచ్చును. దేవుడిచ్చిన సమయములోనే దిద్దుకొనుట మంచిది. కాని రాజు ఈ సలహా లక్ష్యము చేయలేదు. 12 నెలలు దేవుడు కనిపెట్టెను. 12అనగా పరలోకపు పరిపూర్ణత. 12నెలలు అనగా పరిపూర్ణా కాలము గడచిన తరువాత రాజు తన నగరములో సంచరించుచూ బబులోను పట్టణ విశాలతను, తన బలమును, తన ప్రభావమును తలంచి ఆ మహాపట్టణమును తాను కట్టించితినని తలంచుచుండెను.

బబులోను పట్టణ గొప్పతనము గూర్చిన వివరములు గమనించదగినది. ఈ పట్టణము పొడవు, వెడల్పులు సమానముగా 13 మైళ్ళు. ప్రాకారము ఒక్కొక్క దిక్కున 13 మైళ్ళు పొడవు 85 అడుగుల వెడల్పు, 396 అడుగుల ఎత్తుగా నుండి ఇత్తడి తలుపులు ఇనుప గడియలు గలది. ప్రాకారము పైన 85 అడుగుల వెడల్పు కనుక దానిమీద ఆరు రథములు ఒకదాని ప్రక్క ఒకటి వెళ్ళు Six lane రోడ్డు కలదు.పట్టణము చుట్టూ గల కందక మందు యూఫ్రటీసునది ప్రవహించుచుండును. లోపల నిలువైన వీధులు క్రమమైన అడ్డ వీధులు గలపట్టణము. అనేక అంతస్తులు గల కట్టడములతో నిండిన పట్టణము. ఈ పట్టణమందు బయలుదేవత గుడి కలదు. రాజ భవనములు, ప్రాచీన ప్రపంచపు ఏడు వింతలలో ఒకటైన వ్రేలాడు ఉద్యానవనములు ఇందుకలవు. ([redacted] పేజీ) నెబుకద్నెజరు రాజు మాదీయురాలైన తన భార్యయగు సెమిరామన్ నిమిత్తము ఈ వ్రేలాడు ఉద్యానవనములు నిర్మించెను. ఆమె కొండ ప్రాంతములకు చెందినదైనందున చెట్లు, పచ్చదనమును ఇష్టపడును. యూఫ్రటీసునది ఎత్తుగానున్న ప్రదేశము నుండి నీరును అనేక ఆనకట్టలు, నీటిని పైకి తోడు యంత్రముల ద్వారా ఎత్తైన కట్టడముపైకి నీళ్ళు మళ్ళించిరి. ఇటుకలతో నిర్మించిన ఎతైన కట్టడములపై రంగురంగు రాళ్ళతో చూడముచ్చటగా నుండి వ్రేలాడు నట్లుండు చెట్లను వేయించెను. ఇది ప్రపంచపు ఏడు వింతలలో ఒకటిగా నుండెను. దీని నిర్మాణము జ్ఞానియైన దానియేలు ద్వారా జరిగి యుండవచ్చును. రాజు 30వ వచనములో నారాజధానినగరము నా ప్రభావము, నాబలాధికారము గల మహావిశాలపట్టణమని అతిశయముగా పలికెను.

**31-37వ దేవుడు ముందుగా సెలవిచ్చిన ప్రకటననెరవేరుట- పరలోకము నుండి మరొక ప్రకటన - రాజుకు ముందుగా పశువుమనసు ఏడు కాలముల తరువాత మానవ మనసుకలుగుట-రాజు దేవుని ఘనపరచిస్తుతించుట** :- 12 నెలల తరువాత రాజు తన ప్రభావమును గూర్చి తనలో తాను తలంచుచుండగా దేవుని తీర్పు వెలువడెను. రాజునుండి రాజ్యము తొలగిపోవుట మనుష్యులు రాజును అడవిలోనికి తరుముట. రాజు అడవి జంతువుల మధ్య నివసించుట, పశువులవలె గడ్డిమేయుట. ఏడుకాలములు జరిగిన మీదట రాజు సర్వోన్నతుడైన దేవుని తెలిసికొనిన తరువాత రాజ్యము మరలా రాజుకు

# దానియేలు గ్రంథ విభజన

## 1-6 అధ్యా. అన్యరాజుల పాలన కాల చరిత్ర. 7...




| | | |
|---|---|---|
| 1వ అధ్యాయము | దానియేలు చరిత్ర - పవిత్రుడుగా వుండగోరిన దానియేలు | 1-16 2+2+ 2+ |
| 2వ అధ్యాయము | నెబుకద్నెజరు రాజు ప్రతిమను గూర్చిన కల కని మరచుట | 1-౨ 6+6+ 6 |
| 3వ అధ్యాయము | షద్రకు, మేషాకు, అబేద్నెగోలను అగ్నిగుండములో వేయవలెనన్న రాజు తీర్మానము | 1-10 3+3+3 3+3 |
| 4వ అధ్యాయము | నెబుకద్నెజరు చెట్టును గూర్చిన కల | 1-18 6+6+ / 1-16 4+4+ 4 |
| 5వ అధ్యాయము | \`Ç\`Ç^Î=›~¡#„¬ రాజైన బెల్షస్సరు విందు - కలవరపరచు వ్రాతలు | 1-1 5+5 |
| 6వ అధ్యాయము | | |
| 7వ అధ్యాయము | దానియేలు నాలుగు గొప్ప జంతువుల కల | 1-14 4+4+ 2 |
| 8వ అధ్యాయము | దానియేలు రెండు జంతువుల కల | 1-14 4+4+ 2 |
| 9వ అధ్యాయము | దానియేలు ప్రార్థనలో పాపము ఒప్పుకొనుట | 1-14 7+7 |
| 10వ అధ్యాయము | క్రీస్తు మరియు దూతల గూర్చిన దర్శనము | 1-11 3+3+ 2 |
| 11వ అధ్యాయము | గ్రీకుల రాజ్యముల వివరములు - ఉత్తర దక్షిణ రాజుల యుద్ధములు | 1-౨0 5+1 |
| 12వ అధ్యాయము | అంత్యకాలమును గూర్చిన దర్శనము - గ్రంథము ముద్రించబడుట | 1-7 4+3 |

గమనిక :- ప్రతి అధ్యాయము ఇంచుమించు రె

# . 3+6 = అధ్యాయాలు

## -1|12 అధ్యా. దానియేలుకు చూపబడిన ప్రవచనము.

| | | |
|---|---|---|
| వ 2+ | పరీక్షలో జయము పొందిన దానియేలు | 11-21 వ 2+2+2+2 2+1 |
| మ 6+ | రాజుకు కలను దాని భావమును చెప్పిన దానియేలు  | 25-49 వ 6+6+7+6 |
| | అగ్ని గుండము నుండి రక్షించిన దేవుడు | 16-30 వ 3+3+3+3+3 |
| | భావము | 19-37 వ 6+6+7 |
| + | భావము | 17-31 వ 4+4+4+3 |
| | సింహముల గుహనుండి రక్షించిన దేవుడు | 15-28 వ 5+5+4 |
| + | రానున్న నాలుగు రాజ్యముల భావము | 15-28 వ 4+4+4+2 |
| + | రానున్న రెండు రాజ్యముల భావము | 15-27 వ 4+4+4+1 |
| | ప్రార్థనలో దానియేలుకు తెలుపబడిన 70 వారముల ప్రవచనము - భావము | 15-27 వ 7+6 |
| | వివరము | 12-21 వ 3+3+2+2 |
| | అంటియోకస్ IV మరియు, క్రీస్తు విరోధిని గూర్చిన ప్రవచనము | 21-45 వ 15+10 |
| | మెలుకడగా ఉండుటను గూర్చిన హెచ్చరిక | 8-13 వ 2+4 |



...డు సమభాగములు చేయుట గమనించగలరు

అనుగ్రహించబడుట దేవుని ప్రకటన సారాంశము. ఆ గడియలోనే నెబుకద్నెజరుకు ఆలాగుసంభవించెను. పక్షిరెక్కలవంటి ఈకలు, గోరులు, కలిగినవాడై మానవుల మధ్య నుండి తరుమబడి అడవిలో సంచరించెను. ఆ కాలము గడిచిన తరువాత మరలా మానవ బుద్ధి కలుగగా దేవునిస్తుతించెను. స్తుతి విధానములో తన్ను తాను తగ్గించుకొనుట దేవునిఘనపరచుట, కొనియాడుట, స్తుతించుట చూచినపుడు రాజు దేవుని వైపు తిరిగి యెహోవాను తన దేవుడుగా స్వీకరించెనని అన్ని విధములుగా తలంచవచ్చును. చరిత్ర నుండి సుమారు 20 సంవత్సరములు దేవుని స్తుతించుచూ జీవించెనని నేర్చుకొను చున్నాము. 35వ వచనములో "భూనివాసులందరు ఆయన దృష్టికి ఎన్నికకురానివారు" అని తన్ను తాను తగ్గించుకొనెను. "ఆయన చేయి పట్టుకొని నీవుయేమి చేయుచున్నావని ఆయనతో చెప్పుటకు ఎవడు సమర్థుడు కాడు" అనెను. యోబు 9:12 వచనములో శ్రమలలోనున్న యోబుకూడా "నీవేమిచేయుచున్నావని ఆయనను అడుగ తగినవాడెవడు" అని పలికెను. దానియేలు అతని మిత్రులు మొదటి మూడు అధ్యాయములలో 1వ అధ్యాయము - <u>పవిత్రత,</u> 2 అధ్యాయము - <u>ప్రార్థన,</u> 3వ అధ్యాయము - <u>ప్రత్యేకత</u> కలిగియుండినందున నాల్గవ అధ్యాయము లో <u>ఫలము</u>గా నెబుకద్నెజరు నిజదేవుని వైపు తిరుగుట గమనించదగినది. 5 అధ్యాయములో దానియేలు పై నున్నవాటిమీద మనస్సు కలిగినవాడుగను 6వ అధ్యాయములో ప్రఖ్యాతినొందినవాడుగను చుచూచున్నాము.

**ఈ అధ్యాయములో దేవునికి గల క్రొత్తపేరులు :-**

1). పరిశుద్ధ ఆత్మ (8వ) 2). రాజ్యములపై అధికారి (17వ) 3). సర్వోన్నతుడైన దేవుడు (17వ,24వ,25వ,26వ,32వ,34వ) 4). చిరంజీవి(34వ)

## 5వ అధ్యాయము 16+15 = 4+4+4+4+4+4+4+3 = 31వ

**అంశము :** బెల్షస్సరు విందు, కలవరపరచు చేవ్రాతలు (1-16వ)
- దాని భావము (17-31వ)

**1-4వ, బెల్షస్సరు రాజు విగ్రహములను స్తుతించుచు దేవుని ఆలయ పాత్రలలో ద్రాక్షారసము త్రాగుట :-** 4వ అధ్యాయము చివరలో నెబుకద్నెజరు రాజు పరలోకపు దేవుని స్తుతించి కొనియాడి ఘనపరచెను. (క్రీపూ 561) కాని నెబుకద్నెజరు యొక్క మునిమనుమడగు బెల్షస్సరు క్రీపూ 536లో బంగారు, వెండి, ఇత్తడి, ఇనుము, కర్ర, రాయి అను వాటితో చేసిన దేవతలను స్తుతించుచు ద్రాక్షారసము త్రాగుట రాజు యొక్క భక్తి హీనతను నిజదేవుని అలక్ష్యము చేయుటను సూచించుచున్నది. పైగా యెరూష లేములోని ఆలయము నుండి తెచ్చిన బంగారు, వెండి పాత్రలు ద్రాక్షారసము త్రాగుటకు విగ్రహములు స్తుతించుటకు వాడుట దేవునికి కోపము తెచ్చుటకు కారణమాయెను.

**5-8వ మానవ హస్తము గోడమీద వ్రాతలు వ్రాయుట - బబులోను జ్ఞానులు భావము చెప్పలేక పోవుట:**-రాజు నిజదేవుని తృణీకరించిన ఆఘడియలోనే మానవ హస్తపు వ్రేళ్ళు కనబడి రాజనగరు గోడమీద ఏమో వ్రాయుట రాజుచూచెను. రాజు ముఖము వికారమాయెను. మనస్సు కలత చెందెను. నడుము కీళ్ళు సడలి త్రాగిన మత్తులోనే మోకాళ్ళు గజగజ వణకుచుండెను. రాజు బబులోను జ్ఞానులను పిలిపించి ఈ వ్రాతను చదివి దీని భావము చెప్పిన వారికి బహుమానము ఇత్తునని చెప్పెను. కాని బబులోను జ్ఞానులకు ఆ వ్రాత చదువుట అయినను దాని భావము చెప్పుట అయినను చేత కాలేదు. రెండవ, నాల్గవ అధ్యాయములలో రాజు కలను చెప్పినను భావము చెప్పలేక పోయిరి. ఇప్పుడా గోడమీది వ్రాతలు చూపించినను దాని చదివి భావము చెప్పలేక పోయిరి. లోకస్తులు తమ జీవిత కాలమంతయు మోసముతోనే జీవించి కాలము గడుపుదురు.

**9-12వ రాజు భయాక్రాంతుడగుట - రాణిగారు రాజును దానియేలుకు పరిచయము చేయుట :-** ఈ రాణి బెల్షస్సరు భార్య కాకపోవచ్చును. నెబుకద్నెజరు రాజు కాలమునాటి రాణికావచ్చును. 4వ అధ్యాయము చివర నెబుకద్నెజరు దేవుని ఎరిగినపుడు ఈ రాణియు నిజదేవుని ఎరిగెను. కనుక క్రీపూ 536లో అనగా దేవుని ఎరిగిన బహుశ 40 ఏండ్లకు ఈ విగ్రహారాధన విందులో ఈమె పాల్గొనక పోవుట ఆమె ఆత్మీయతను తెలుపుచున్నది. రాలేదు. దానియేలు ఈ రాణి గారికి పరిచయము గనుక బెల్షస్సరు రాజుకు దానియేలును పరిచయము చేయుచు దానియేలు శ్రేష్ఠమయిన బుద్ధిగలవాడని, కలలు తెలియజే యగలడని, మర్మములు బయలు పరచగలడని రాణి చెప్పెను. దానియేలు రాజ్యమందున్న ప్రత్యేకమైన వ్యక్తి అని పరిశుద్ధ ఆత్మ పూర్ణుడని (పరిశుద్ధ దేవతల ఆత్మ గలవాడు) సాక్షమిచ్చుట గమనించదగినది. ఈ రాణి గారిని గూర్చి ప్రత్యేకముగా ధ్యానించండి.

**13-16వ రాజు దానియేలును వ్రాతలు చదివి దాని భావము తెలుపమని ప్రతిఫలముగా బహుమానమిత్తునని చెప్పుట :-** బెల్షస్సరు రాజు దానియేలుతో మర్మములను బయలుపరచుటకు నీవు సమర్థుడవని నిన్ను గూర్చి వినియున్నాను. కనుక ఈ వ్రాతను చదివి దాని భావము తెలుపమని ప్రతి ఫలముగా బహుమానములు పొంది రాజ్యములో మూడవ అధిపతిగా ఉందువని సెలవిచ్చెను. నెబొనిడాస్ అతని కుమారుడు ఇద్దరు కలిసిపాలించిరని పరిచయములో చూచితిమి. వారిద్దరి తరువాత దానియేలు మూడవ అధిపతిగా నుండుట ఎంత గొప్ప హెచ్చింపో గమనించ గలము.

**17-20వ దేవుని గొప్పతనమును గూర్చి దానియేలు రాజుకు చెప్పుట:-** దానియేలు దానములైనను బహుమానములైనను తనకు అక్కరలేదని రాజుకు చెప్పెను. కొలొస్సయి 3:2లో ఉన్నట్టు దానియేలుపైనున్న వాటి మీదనే గాని భూసంబంధమైన వాటి మీద మనస్సు కలిగిన వాడుకాదు. కనుక నీ బహుమానము అక్కరలేదన్నాడు. విశ్వాసులందరు

 అలాగుండాలి. దేవుని యొక్క గుణములను ఈ క్రింది విధముగా తెలిపెను.

1. మహోన్నతుడగు దేవుడు, మహాదశను నెబుకద్నెజరు రాజుకు ఇచ్చెను.(5:18)
2. దానియేలు 5:30 దేవుడు ఎవరిని చంపగోరెనో వారినే చంపెను.
3. దేవుడు (6:20) ఎవ్వరిని రక్షింపగోరెనో వారినే రక్షించెను.
4. (కీర్తన 75:7) ఎవరిని హెచ్చించగోరెనో వారిని హెచ్చించును.
5. ఎవ్వరిని పడద్రోయ గోరునో వారిని పడద్రోయును. (5:19)
6. ఎవ్వరిని స్థాపించగోరునో వారిని స్థాపించును. (5:21)

దానియేలు 4:32 చెప్పబడిన మాటలలో కొన్ని నెబుకద్నెజరు కాలములో నెరవేరెను.

**21-24వ రాజైన నెబుకద్నెజరు భక్తిహీనతలను గూర్చి రాజైన బెల్షస్సరు భక్తి హీనతను గూర్చి చెప్పుచు గోడమీద చేవ్రాతలు చదువుట :-** రాజైన నెబుకద్నెజరు పశువువంటి మనస్సు కలిగి (Boanthropy) పశువువలె గడ్డిమేయుటకు అరణ్యమునకు తరమబడి ఆకాశపు మంచు చేత తడిచిన శరీరము కలిగిన వాడాయెను. రాజు మానవ బుద్ధి గలవాడై దేవుని ఎరిగిన పిదప దేవుడు ఆయనకు రాజ్యమును మరల అనుగ్రహించెను. రాజైన బెల్షస్సరు ఈ సంగతి అంతయు ఎరిగినను తన మనస్సును అణచుకొనక దేవుని మీద తనను తానే హెచ్చించుకొని విగ్రహములను స్తుతించెనేగాని నిజదేవుని ఘనపరచలేదు. 1సమూయేలు 2:30వ లో "నన్ను ఘనపరచు వారిని నేను ఘనపరచుదును, తృణీకరించువారు తృణీకారమొందెదరు," అను మాట ప్రకారము బెల్షస్సరు పైకి దేవుని తీర్పువచ్చెను. దేవుని తీర్పు గోడమీద వ్రాయబడిన వ్రాతల ద్వారా బయలుపరచబడెను.

**25-31వ వ్రాతల భావము తెలుపుట - నెరవేర్పు-దానియేలు హెచ్చించబడుట:-** మెనే మెనే టెకేల్ ఉఫార్సీన్ అనగా నీ ప్రభుత్వ విషయములో లెక్కలు చూచి ముగించబడెను. టెకేల్ నిన్ను త్రాసులో తూచగా నీవు తక్కువగా కనబడితివి. ఫెరేస్= నీ రాజ్యము విభాగించబడి మాదీయులకు పారశీకులకు ఇవ్వబడుతుంది. రాజు ఈ సంగతి విని దానియేలును ఘనపరచెనేగాని, నిజదేవుని ఘనపరచి తననుతాను తగ్గించుకున్నవాడు కాదు. అందుచేత ఆరాత్రియే రాజైన బెల్షస్సరు హతుడై 62 యేండ్ల వయస్సు గలిగిన మాదీయుడగు దర్యావేషు రాజయ్యెను. చరిత్రలో 200వ పేజిలో గల బబులోను పట్టణ నాశనము ఈ రీతిగా వివరించబడినది. శత్రువులు భూమిలోపల ఒక సొరంగమును త్రవ్వి పట్టణ ప్రాకారము చుట్టు కందకములో ప్రవహించు యూఫ్రటీసు నదిని ప్రక్కకు మళ్ళించిరి. ఆ పట్టణము ఇత్తడి తలుపులు ఇనుప గడియలు కలది కాని రాజు విందులో త్రాగి మత్తుగా ఉండగా కావలివారును త్రాగి మత్తులై ఆరాత్రి పట్టణ ప్రాకారపు తలుపులను గడియలను వేయలేదు. శత్రువులు సులభముగా లోపల ప్రవేశించి రాజును చంపినను ఈ వార్తను మూడు దినముల వరకు పట్టణ ప్రజలు నమ్మలేదు.

## 6వ. అధ్యాయము 14+14= 5+5+4+5+5+4= 28వ.

అంశము :- దానియేలును సింహాల గుహలోవేయవలెనన్న ఆలోచన (1-14 వ) - సింహములగుహ నుండి రక్షించిన దేవుడు (15-28వ.)

**1-5వ రాజ్యవ్యవస్థలో ప్రముఖుడైన దానియేలు - పాలనలో ప్రవర్తనలో లోపము లేని దానియేలు :-** మాదీయుడగు దర్యావేషు తన ఆధిపత్యము క్రిందనున్న 120 సంస్థానములకు 120 మంది అధిపతులను నియమించెను వారి అందరిపై ముగ్గురు ప్రధానులను (PRESIDENT) నియమించగా ఆముగ్గురు ప్రధానులలో దానియేలు ముఖ్యుడు (PRINCIPAL PRESIDENT) గాను ప్రఖ్యాతినొందినవాడు గాను ఉన్నాడు. మన భాషలో ఇది ప్రధాన దేశ అధ్యక్షుడు అని చెప్పవచ్చును. దానియేలుపై ప్రధానులందరు అనగా 122 మంది అసూయ కలిగి రాజ్యపాలనలో దానియేలుపై తప్పు మోపవలెనని విఫలులైరి. ఒక్క వ్యక్తికి విరోధముగా 122 మంది నిలిచి ఓడిపోయిరి. దానియేలు ఇప్పుడు రమారమి 85-90 ఏండ్ల వయస్సు గలవాడై, ఇంతవరకు అధిపతుల దగ్గర తన సాక్ష్యమును కాపాడు కొనుట గమనించదగినది. రాజ్యపాలనలో తప్పు పట్టలేని అధిపతులు దేవుని పద్ధతిలో తప్పుమోపవలెనని తలంచిరి. ఉద్యోగస్తులుగా నున్న దేవుని పిల్లలకిది హెచ్చరిక

**6-10వ. ఏ దేవునికి ప్రార్థించకూడదను రాజాజ్ఞ - ప్రార్థనలో కొనసాగిన దానియేలు :-** అధిపతులందరు రాజు యొద్దకువెళ్ళి ముప్పది దినముల వరకు రాజుకుతప్ప మరెవరికి ఏమనవి చేయకూడదు. ఆలాగు చేసిన యెడలసింహముల గుహలో వేయబడుదురను శాసనము వ్రాయించి రాజుచే సంతకము చేయించిరి. అన్యరాజులు దేవునికంటే తమ్మును తాము హెచ్చించుకొను విధము చూచుచున్నాము. మానవులు దేవునికి ప్రార్థనలు చెల్లించాలి. కాని 30 దినముల వరకు రాజు తనకుకాక ఏదేవునికి మనవి చేయకూడదన్నాడు. దానియేలు ఈశోధనలో 30 దినములు ప్రార్థన మాని మౌనముగా నుండి రాజును తృప్తి పరచవచ్చును. కాని పై గది కిటికీలు యెరూషలేము తట్టు తెరచి దేవునికి దినమునకు ముమ్మారు మోకాళ్ళూనిప్రార్థించుట దేవుని బిడ్డలమైన మన కెంతో మాదిరి. కీర్తన 55:17వ, 119:146, 164వ చదవండి. 90 ఏండ్ల వయస్సులో కూడా దానియేలు వలె మోకాళ్ళూని ప్రార్థించుట అలవరచుకొందుము గాక. పై భాగములలో దానియేలు సాటి మానవుల మధ్య లోపము లేని వాడుగాను, దేవుని యెడల సహవాసములో లోపము లేక ప్రార్థనలో ముందుకు

**11 - 14వ. అధిపతులు, ప్రధానులు దానియేలుపై నేరారోపణచేయుట దానియేలును సింహముల గుహలోవేయుటకు రాజును ఒప్పించుట :-** దానియేలు ప్రార్థనచేయుట గమనించిన అధిపతులు రాజుకు కొండెములు చెప్పి దానియేలు శిక్షించుటకు ప్రయత్నించిరి రాజు ముందుగా ఇష్టపడక దానియేలును విడిపించుటకు ప్రయత్నము చేసెను. కాని ఆ మనుష్యులు రాజు శాసనములు మార్చకూడదని చెప్పి దానియేలును శిక్షించుటకు రాజును ఒప్పించిరి. బబులోను రాజనగరులో నున్న జ్ఞానులను దానియేలు అతని మిత్రులు 2 : 24వచనములో చంపబడకుండా తప్పించిరి. కాని బబులోను జ్ఞానులు దానియేలు మిత్రులను 3వ అధ్యాయములో చంపచూచిరి. ఇప్పుడు 6వ అధ్యాయములో దానియేలును చంపచూచిరి. కాని దానియేలు ఎప్పుడైనను ఎవరికైనను కీడు చేసిన వాడుకాదు. ఇది విశ్వాసులకెంతో మాదిరిగాయన్నది.

**15-19వ. సింహముల నుండి దేవుని ద్వారా కాపాడిబడనదానియేలు :-** రాజు ఆజ్ఞ ఇవ్వగా దానియేలును సింహములగుహలోవేసిరి. యూదుడైన దానియేలు మాదీయుల దేశమందు బబులోను ప్రాంతములో సింహములగుహలో వేయబడి చనిపోవుదుననితలంచిన యెడల దానియేలు ఎంతగనో క్రుంగిపోవలసినది. కాని దానియేలు క్రుంగలేదు. రాజు తీర్మానము మారకుండ అధిపతులు పెద్దరాయి గుహ ద్వారమునకు పెట్టిదానికి ముద్రవేసిరి. హెబ్రీ 11:33లో విశ్వాసము ద్వారా సింహముల నోళ్ళను మూసిరి అని ఉన్నది. 11:35లో కొందరైతే మరిశ్రేష్ఠమైన పునరుత్థానము పొందగోరి విడుదల పొందకయాతన పెట్టబడిరి అని ఉన్నది. డేవిడ్ లివింగ్‌స్టన్ ఆఫ్రికాలో సేవచేయుచుండగా ఒక సింహము ఆయనను చంపి ఎముకలను కొరికిపోడి చేసెను. శరీరము సమాధికి కూడా రాలేదు. అటువంటి వారి పునరుత్థానము, వారు బహుమానములు పొందుట మరిశ్రేష్ఠమైన పునరుత్థానము అని నేర్చు కొనుచున్నాము. 3వ అధ్యాయములో ముగ్గురు స్నేహితులు దేవుని ప్రార్థించి స్తుతించినట్లు, ఈ సమయములో దానియేలు సింహములగుహలోను దేవునికి ప్రార్థించి స్తుతించినట్లు తలంచగలము. దానియేలు 9:2వ వచనములో యిర్మియా గ్రంథము చదువు చున్నందున సింహముల గుహలోకూడ ప్రార్థనలోను యిర్మియా గ్రంధపఠనలోను గడిపినట్లు తలంచగలము. (టైటిల్ మొదటి పేజి చూడుము) రాజు గుహ ద్వారమునకు తెల్లవారుజామున వచ్చి దానియేలును పిలిచెను. రాజు దానియేలును పిలిచిన విధానము

21. ముప్పదిఐదు: లూకా 10:1-3వ సేవకు పంపబడిన 35 జతల పనివారు
22. ముప్పది తొమ్మిది : పాతనిబంధన గ్రంథమందలి పుస్తకములు
23. నలుబది : <u>శోధన</u>-కఠిన పరీక్ష-యేసు 40రోజులు శోధించబడుట-<u>దీర్ఘకాల పరిమితి</u>

గమనించదగినది. జీవముగల దేవుని సేవకుడవైన దానియేలు, నిత్యము నీవు సేవించుచున్న దేవుడు నిన్ను రక్షింపగలిగెనా అనిపలికెను. రాజు మాటలలో నుండి గమనించదగిన విషయములు 1) ఈ దేవుడు జీవము గలదేవుడు, మిగిలిన వారు జీవము లేని దేవుళ్ళు 2) నిత్యము నీవు సేవించు నీ దేవుడు. దానియేలు మాదీయ పారశీకరాజ్యములో ప్రధాన అధ్యక్షుడై రాజునుసేవించుచున్నాడు. ఆరాజును సేవించుచున్ననూ, ఆరాజే నీవు నిత్యము నీ దేవుని సేవించుచున్నావని చెప్పుట దానియేలు భక్తి జీవితమును (23వ), సేవా జీవితమును (20వ) సూచించును. ఉద్యోగము చేయు ప్రతి క్రైస్తవునికి ఇది ఎంతోమాదిరి.

**20-24వ. దానియేలు చక్కని జీవితసాక్ష్యము - దానియేలు పై నిందలు మోపిన వారికి శిక్ష :-** రాజు తనను సింహములగుహలోవేసినను రాజు చిరంజీవి యగును గాకని దానియేలు పలుకుట గమనించదగినది. దానియేలు దేవుని దృష్టికి నిర్దోషి, రాజు దృష్టికి నిర్దోషి. దేవుని దూతయైన క్రీస్తు వచ్చి సింహముల నోరు మూయించెను. దానియేలు పై నిందలు మోపిన వ్యక్తులు వారి కుటుంబములు సింహముల గుహలో వేయబడిరి. సింహములు వారి ఎముకలను సైతము కొరికి పొడిచేసెను.

**25-28వ. దేవుని గొప్పతనమును గూర్చి రాజు శాసనము వ్రాయించుట - దాని యేలు బహుకాలము వర్ధిల్లుట:-** రాజు వ్రాయించిన శాసనములో దేవునికి గల పేరులు గమనించదగినది. 1) దానియేలు దేవుడు (26వ) 2) జీవము గల దేవుడు (20వ, 26వ) 3) యుగయుగములు ఉండు దేవుడు (26వ) 4) విడిపించు దేవుడు (27వ) 5) రక్షించు దేవుడు (27వ) 6) నీవు అనుదినము తప్పక సేవించుదేవుడు (16వ) 7) నిత్యము నీవు సేవించు నీదేవుడు (20వ) 8) పరమందును భూమి మీదను అద్భుతములు చేయుదేవుడు. ఈ దానియేలు దర్యావేషు కాలమందును పారశీకుడగు కోరెషు ప్రభుత్వ కాలమందును వర్ధిల్లెను. దానియేలు 10:1 వచనము లో కోరెషుపాలనలో మూడవ సంవత్సరమందు మూడు వారములు దానియేలు ఉపవాస ప్రార్థనలో ఉండగా నీవు బహుప్రియుడవని దేవుడు ముందుగా 1) 9:23లోను తదుపరి 2) 10:11 లోను 3) 10: 18 లోను పలుకుట గమనించదగినది. నెబుకద్నెజరు పాలన ప్రారంభము నుండి బబులోను సామ్రాజ్య కాలమంతయు అనగా 70 ఏండ్లు, కోరెషుపాలనలో మూడవ సం॥ అనగా మరొ 3 సం॥ మొత్తము 73 ఏండ్లు లేక రమారమి 75/80 ఏండ్ల కాలము అన్యరాజుల యొద్ద వర్ధిల్లుట గమనించదగినది. బబులోను సామ్రాజ్య మందు ఐదు లేక ఆరుగురు రాజులు పాలించినట్లు గ్రంథపరిచయమందు గమనించితిమి. దర్యావేషు,

కోరెషుతో కలిపి మొత్తము ఏడు మంది అన్య రాజుల కాలమందు దానియేలు వర్ధిల్లుట ఆత్మీయులందరు గమనించదగినది. 1వ అధ్యాయము నుండి 6వ అధ్యాయము వరకు ప్రతి అధ్యాయముచివరలో నియమించబడుట కాని దానియేలు అతని ముగ్గురు మిత్రులు హెచ్చించబడుట కాని దేవుడు తన బిడ్డల పట్ల కలిగిన శ్రద్ధను చూపించుచున్నది. దానియేలు 1:20, 6:2వ.లో శ్రేష్ఠుడుఅని, 2:47వ, 4:18వ, 5:16వలో సమర్ధుడని ఉన్నది. దానియేలు జీవిత కాలమందు పొందిన సాక్ష్యములు గమనించదగినది. 1) 6:4వ. వచనములలో దానియేలు నమ్మకస్తుడని, పాలనలో ఏ తప్పు మోపలేమనిరి. 2) 6:22వ. వచనములలో దేవుని దృష్టికి నిర్దోషి అని ఉన్నది. యెహె 14:14వలో దానియేలు, యోబు నోవహులవంటి నీతిమంతుడని ఉన్నది. 3) 6:22వ వచనములో రాజు దృష్టికిని నేరము చేయని వాడని ఉన్నది. 4) 6 :16వ, 20.వ వచనములో అనుదినము నిత్యము తప్పక దేవుని సేవించువాడని ఉన్నది. 5) 6:23వ. వచనములో దేవుని యందు భక్తి కలవాడని ఉన్నది. 6) 4:8,4:9, 5:11 లోను పరిశుద్ధ దేవతల ఆత్మకలవాడని ఉన్నది. అనగా పరిశుద్ధాత్మపూర్ణుడని భావము. 7) 6:10 వచనములో దానియేలు ప్రార్థనాపరుడు 8) 9:2లో యిర్మీయాగ్రంథము చదువు చుండెను. దేవుని వాక్యమును ధ్యానించువాడు. 9) 9వ అధ్యాయములో తన ప్రజల క్షేమముకై ఆలోచనకలవాడు. 10) ఎవరికి ఎప్పుడైన కీడుచేయనివాడు. ఆది 39 నుండి 50 అధ్యాయములలో ఐగుప్తులో నున్న యోసేపు, దానియేలు గ్రంధమునందు బబులోను లోనున్న దానియేలు ఇరువురు అన్యరాజుల మధ్య పరదేశులుగా జీవించి మంచి సాక్ష్యము పొందిరి. కోరెషు ప్రభుత్వములో దానియేలు వర్ధిల్లినందున ఎజ్రా 1:3వ వచనములో మందిర నిర్మాణమునకు ఆజ్ఞాన ఇవ్వబడినందున అందులోను దానియేలు పాత్ర యుండునని తలంచగలము.

**7వ అధ్యాయము 14+14= 4+4+4+2+4+4+4+2= 28వ.**

అంశము :- దానియేలుకు కలిగిన నాలుగు గొప్ప జంతువుల కల (14వ)- రానున్న నాలుగు రాజ్యముల గూర్చిన భావము (14వ)

**1-4వ, 5-8 వ నాలుగు జంతువుల రూపముల వివరమును గూర్చిన కల :-** బెల్షస్సరు పాలనకాలములో దానియేలు రాజుతో నేరుగా సంబంధము లేనివాడుగను 5:13వ లో రాజ్యపాలన భారము లేనివాడుగను ఐదవ అధ్యాయ వివరముల నుండి తలంచగలము. దానియేలు నెబుకద్నెజరు కాలములో 45 ఏండ్ల రాజ్యపాలనలో ప్రముఖస్థానములో నుండెను. 8:27వ వచన ప్రకారము రాజు కొరకు కార్యములు చేయుచుండెను కాని రాజ్యపాలన ప్రముఖస్థానము ఇప్పుడు లేకపోయినను చింతించలేదు. ఈ కాలమందు దేవుడు రాబోవుకాలమందు ప్రపంచమును పాలించు నాలుగు రాజ్యములను గూర్చిన ప్రవచనమును కలలద్వారా దానియేలుకు తెలిపెను. కనుక దేవుని ప్రజలకు ఎద్దైనను దైవచిత్త ప్రకారము క్షేమము కొరకే కలుగును అని తలంచవలెను. భూమినలు దిశల

నుండి సముద్రము పైకి గాలి విసరగా నాలుగు మిక్కిలి గొప్ప జంతువులు సముద్రము నుండి భూమి మీదికి ఎక్కెను. నాలుగు అను సంఖ్య భూమి యొక్క నాల్గు దిశలను సూచించును. ప్రకటన 17:15వ వచన ప్రకారము జలములు, జనములను సూచించును. కనుక ప్రజలలో నుండియే భూలోకమంతటిని పరిపాలించు నలుగురు రాజులు లేదా మిక్కిలి గొప్ప సామ్రాజ్యములు వచ్చునని దీని భావము. 4వ మొదటిది పక్షి రాజువంటి రెక్కలు గల సింహము. దాని రెక్కలు తీయబడుట మానవ మనసును కలిగియుండుట మనుష్యుని వలె పాదములపై నిలువ బడుట దానియేలు చూచెను. ఇది క్రీ.పూ. 606 - 536 మధ్య నున్న బబులోను సామ్రాజ్యమని, దానియేలు 2వ అధ్యాయములోని ప్రతిమ యొక్క బంగారు సిరస్సును సూచించుచున్నదని తలంచగలము. 5వ. రెండవ జంతువు ఎలుగుబంటిని పోలినది. ఒక పార్శ్వము పై పండుకొని తననోట మూడు ప్రక్కటెముకలను పట్టుకొని విస్తారమైన మాంసము భుజించుమని చెప్పబడెను. ఈ జంతువు రెండవ అధ్యాయమునందలి ప్రతిమలోని రెండు భుజములగు మాదీయ పారశీకరాజ్యమును (క్రీ.పూ. 536 - 330) సూచించుచున్నది. ఒక పార్శ్వము పై పండుకొనుట పారశీకరాజ్య ప్రాముఖ్యతను సూచించుచున్నది. ఎలుగుబంటి గాయపరచి చంపునది. మాదీయులు క్రూరులు. అనేక రాజ్యములను సంహరించిరి. ఇతర రాజ్యములు ఒకలక్ష సైన్యమును కలిగియుండగా వీరు 50 లక్షల సైన్యము కలవారు. నోటి పండ్ల మధ్య నున్న మూడు ఎముకలు ఈ సైన్యము కదలి వెళ్ళునపుడు మార్గమందు సమూలనాశనము చేయుటను సూచించును. మూడు ఎముకలు తమ కంటె ముందున్న మూడు రాజ్యములగు ఐగుప్తు, అష్షూరు, బబులోనుల నాశనమును సూచించును. 6వ. మూడవ జంతువు పక్షి రెక్కల వంటి నాలుగు రెక్కలు గల చిరుతపులిని పోలినది. ఇది క్రీ.పూ. 330 - 30 మధ్య గల గ్రీకుల రాజ్యమును సూచించుచున్నది. గ్రీకుల రాజు చిరుతపులివలె వేగముగా వెళ్ళును. చిరుత గంటకు 80 కి.మీ. వేగముగా వెళ్ళును. రెక్కలు గల చిరుత మరి వేగముగా వెళ్ళును. అలెగ్జాండర్ క్రీపూ. 330 నుండి ఏడు సంవత్సరములలో అనగా కొద్ది కాలములోనే అతివేగముగా ప్రపంచ రాజ్యము లన్నిటిని జయించి క్రీ.పూ. 323 లో చనిపోయెను. అతని నలుగురు సైన్యాధిపతులు తరువాత రాజ్యమును పంచుకొని పాలించుట నాలుగు తలలను సూచించును. తల అధికారమునకు గురుతు. వివరములు గ్రంథపరిచయములో కలవు. ఆ నలుగురిలో ఉత్తర, దక్షిణరాజులు ముఖ్యులు. 7వ. ఘోరమును భయంకరమైన నాలుగవ రాజ్యము రోమా రాజ్యమును సూచించుచున్నది. దాని పది కొమ్ములు యుగాంతమందుండ బోవు పది రాజ్యముల కూటమిని సూచించుచున్నది. 8వ. అందులో మూడు కొమ్ములు పెరికి వేయబడి మరొక చిన్న కొమ్ము మానవకన్నులు గర్వముగా మాటలాడు నోరు గలదిగా పుట్టెను. ఈ కొమ్ము

ఏడేండ్ల శ్రమలు, మహాశ్రమల కాలమందుండ బోవు క్రీస్తు విరోధిని సూచించుచున్నది. ప్రవచన సమీప నెరవేర్పుగా క్రీపూ. 175 - 164 మధ్య నున్న అంటియోకస్ ఎపిఫనేసును కూడా సూచించును. రెండవ అధ్యాయములో అన్య రాజుకు రానున్న రాజ్యములను విలువగల లోహములుగా చూపించెను. కాని ఏడు, ఎనిమిదవ అధ్యాయములలో దైవజనుడైన దానియేలుకు రాజ్యములను పోట్లాడు జంతువులుగా చూపించెను. ఆధిపత్యము, అనైక్యత లోకములో ఉన్నవి. అది జంతువుల గుణమైనందున ఆత్మీయులు ఎన్నడు అలాగు ప్రవర్తించకూడదు. అలాగు ప్రవర్తించువారు జంతువుల గుణము గలవారు.

**9-12వ. మహావృద్ధుని గూర్చిన దర్శనము:-** సింహాసనముపై కూర్చున్న మహావృద్ధుడు తండ్రియైన దేవుడే అని 9వ. వచనమందలి వివరముల వలన తెలిసికొనగలము. 10వచనములో ఆయన తీర్పు తీర్చు అధికారము గలవాడని తెలియుచున్నది. యోహాను 5:22వ ప్రకారము తండ్రి ఎవరికి తీర్పు తీర్చడు. తండ్రి ఆజ్ఞతో కుమారుడు తీర్పుతీర్చును. 11వ వచనములో క్రీస్తువిరోధి శ్రమల మహాశ్రమలకాలచివర అగ్ని గుండములో వేయబడుట ప్రకటన 19:20వ వచనములో గమనించగలము. 12వ. వచనము భూలోకరాజ్యములన్నియు ఒక కాలము తరువాత తొలగిపోవును అని ఉన్నది. ఈ కాలంమే తీర్పుల కాలము (కాలముల వివరములు 14వ పేజీలో చూడుము.) దీని తర్వాత క్రీస్తు వేయి ఏండ్ల పాలన జరుగును.

**13-14వ మనుష్య కుమారుని గూర్చిన దర్శనము :-** ఆకాశ మేఘారూఢుడైన మనుష్య కుమారుడు మహా వృద్ధుని సన్నిధిని ప్రవేశించి, ప్రభుత్వమును, మహిమను, ఆధిపత్యమును పొందుట ప్రకటన 19:15లో భూలోకమునకు వచ్చు క్రీస్తు యేసును ప్రకటన 20:1-4 వచనములో క్రీస్తు భూలోకమందు చేయబోవు వేయి ఏండ్ల పాలనను సూచించును. 14వ. వచనములో ఈ ప్రభుత్వము శాశ్వతము గనుక వేయి ఏండ్ల పాలన తదుపరి చేయబోవు నిత్య రాజ్యపాలనను సూచించును.

**15-18వ రాజ్యములను గూర్చిన దర్శన భావము :-** దానియేలునకు దర్శన భావమును దగ్గర నిలిచినవారిలో ఒకరు తెలిపిరి. జంతువుల రాజ్య వివరములను 1-8వవచనములలోను, క్రీస్తు విరోధిపాలనను 9-12వ వచనములలోను వేయి ఏండ్ల పాలనను 13-14వ వచనములలో చూచితిమి. వేయి ఏండ్ల పాలనలో క్రీస్తుతో కూడా మహోన్నతుని పరిశుద్ధులమైన మనము పాలన చేయుదుమని నేర్చుకొనుచున్నాము.

**19-22వ నాల్గవ జంతువు యొక్క భయంకరత్వము :** పది కొమ్ములు యుగాంతమందుండు పది రాజ్యముల కూటమియని ఏడేండ్ల శ్రమలకాల మందుండునని ఆ చిన్న కొమ్ము క్రీస్తు విరోధియని చూచుచున్నాము. మహోన్నతుడైన దేవుడు ఏడేండ్ల చివరలో యూదులకు తీర్పు తీర్చు వరకు ఈలాగు జరుగును. తరువాత వేయి ఏండ్ల పాలనలో మహోన్నతుని

పరిశుద్ధులు ప్రకటన 20:1-6వ ప్రకారము పాలన చేయుదురు.అటు తరువాత ప్రకటన 21:9-22. వచనములలో చెప్పబడిన యుగయుగములుండు దేవుని పాలన జరుగును.

**23-26వ. నాల్గవ జంతువు యొక్క మరికొన్ని వివరములు :-** 23-24వ వచనములలో విషయములను 7వ వచనములోను 15-18వ. వచనములలోను చూచితిమి 25వ. వచనములోనున్నట్లు క్రీస్తువిరోధి కాలములు = 2సం॥+ కాలము= 1 సం॥+ అర్ధకాలము = 1/2 సం॥.మొత్తము $3^1/_2$ అనగా ఏడేండ్లలోని చివరి $3^1/_2$ ఏండ్లు యూదులకు వ్యతిరేకముగా లేచి దేవాలయములో తానే దేవుడనని కూర్చుండి నిజదేవునికి బల్యర్పన చేయకుండ ఆటంకపరచి యూదులను నలుగగొట్టును అనగా మహాశ్రమలపాలు చేయును. ప్రకటన 12:14, 13:5 వచనములు కలిపి ధ్యానించిన యెడల కాలము 1 సంవత్సరమని, అర్ధకాలము అర్ధ సంవత్సరమని, కాలములు రెండు సంవత్సరములని తలంచగలము. ఏడేండ్ల చివర క్రీస్తువిరోధి రాజ్యము కొట్టి వేయబడును. క్రీస్తు విరోధి అగ్నిగుండములో పడవేయబడెను. (ప్రక 19:20వ)

**27-28వ ముగింపు :-** శ్రమల కాలము తరువాత రాబోవు వేయి ఏండ్ల పాలనలో క్రీస్తుతో కూడా పరిశుద్ధులు రాజ్యము చేయుదురు. తదుపరి క్రీస్తు నిత్యపాలన యుండును. దానియేలు ఈదర్శన విషయమై కలతచెంది దీనిభావమును మనసులో ఉంచుకొనెను. 7వ. అధ్యాయములో దేవునికి గల క్రొత్తపేరులు 1) ఆకాశమేఘారుఢుడైన దేవుడు 13వ 2)మనుష్య కుమారుడు 13వ

---

## 8వ అధ్యాయము 14+13= 4+4+4+2+4+4+4+1=27వ

అంశము : దానియేలుకు కలిగిన రెండు జంతువులకల (14వ) - రానున్న రెండు రాజ్యముల భావము (13వ).

**1-4వ పొట్టేలును గూర్చిన దర్శనము :** - నదిప్రక్కన నిలిచిన పొట్టేలు పడమరగాను, ఉత్తరముగాను, దక్షిణముగాను పొడుచుచుండెను. ఒకపొట్టి కొమ్ము తరువాత మొలిచిన పొడుగుకొమ్ము ఉండెను. ఇది మాదీయ పారశీకరాజ్యమును సూచించును. చిన్న కొమ్ము మాదీయ, తరువాత పుట్టిన పెద్దదైన కొమ్ము పారశీకమును సూచించును. 2వ అధ్యాయములో వెండి రొమ్ము భుజములు గాను 7వ. అధ్యాయములో ఎలుగుబంటిగాను ఇక్కడ అందరిని పొడుచు పొట్టేలుగానున్నది. అందరిని పొడుచుట అనేక రాజ్యములను వశపరచుకొనుటను సూచించును. దానియేలు 6:1వ. లో 120 సంస్థానములు, ఎస్తేరు 1:1వ.లో హిందూదేశము మొదలుకొని కూషుదేశము వరకు 127 సంస్థానములున్నందున అనేక రాజ్యములను జయించిన రాజ్యముగా మాదీయ పారశీకరాజ్యమున్నది. మనము

ముందుగా చూచినట్లు 50 లక్షల సైన్యము యుద్ధమునకై ముందుకు సాగి వెళ్ళునపుడు సులభముగా జయింతురు.

**5-8వ మేక పోతు పొట్టేలును గెలిచి అణగద్రొక్కుట :-** పడమట నుండి వచ్చిన మేకపోతు గ్రీకులరాజని 21వ వచనములో ఉన్నది. ఈ బొచ్చుగల మేకపోతు రెండుకన్నుల మధ్యనున్న కొమ్ము అలెగ్జాండర్ రాజును సూచించును. (క్రీపూ. 330-323) అలెగ్జాండర్ ప్రపంచమంతటిని క్రీ.పూ. 330-323 వరకు జయించి, క్రీ.పూ. 327లో ఇండియాను సైతము జయించిపాలించి చనిపోయెను. ఆ కొమ్ము పెరికివేయబడి నాలుగు ప్రసిద్ధమైన కొమ్ములు ఆకాశపు నలుదిక్కులకు పెరుగుట నలుగురు సైన్యాధి పతులు రాజ్యమును పంచుకొని క్రీపూ 323 నుండి క్రీపూ. 30 వరకు పరిపాలించుటను సూచించును.

**9-12వ మేకపోతు కొమ్ములలో ఒకదానిపైనున్న చిన్న కొమ్ము :-** నలుగురు సైన్యాధిపతులలో ఒకడగు సెల్యూకస్, సెలూకయ అను ఓడరేవును, అంతియోకయ అను రాజదాని పట్టణమును క్రీపూ. 310 లోకట్టించి బహుమంది సైన్యము కలిగి 75 సామ్రాజ్యములను వశపరచుకొనెను. దక్షణముననున్న టాలమీతో యుద్ధము చేయుటకు యూదాదేశము గుండా తరచుగా వెళ్ళువాడు. నిజదేవునికి విరోధముగా హెచ్చించుకొనిన ఆంటియోకస్ ఎపిఫనేసు (క్రీ.పూ. 175-164) దేవాళయములో అనుదిన బలిని క్రీపూ. 168లో నిలిపివేసి బలిపీఠముపై పంది రక్తమునర్పించి ఆలయమును క్రీపూ165 వరకు$3^1/_2$ సంవత్సరములు అపవిత్రపరచెను. ఈరాజు తనకిష్టము వచ్చినట్లు యూదులపట్ల ప్రవర్తించెను. ఇతడు అంత్యకాలములో రానున్న క్రీస్తు విరోధికి సాదృశ్యముగానున్నాడు. క్రీస్తు విరోధి $3^1/_2$ సం॥ నిబంధన భంగపరచి యూదులను శ్రమపెట్టు అంత్య కాలమందలి ఏడేండ్లలోని చివరి $3^1/_2$ ఏండ్ల మహాశ్రమల కాలమునకు ఇది సాదృశ్యముగానున్నది.

**13-14వ పరిశుద్ధులు మాటలాడుకొనిన విషయము :-** నాశనకరమైన హేయ వస్తువును గూర్చిన ఈదర్శనము, అనుదిన బలినిలుపు చేయుట 2300 ఉదయ సాయంకాలములు పట్టును. అనుదినబలి అనగా ఉదయమొకటి సాయంత్రము ఒకటి చొప్పున దినమునకు రెండు బలులు జరుగును. ఆలాగైతే 2300 బలులు 1150 దినములలో జరుగును. ఇది సుమారు $3^1/_2$ ఏండ్ల కాలమునకు సమానము. ఇది అంత్యకాల నేరవేర్పుగా $3^1/_2$ ఏండ్ల మహాశ్రమల కాలమును సూచించును. ప్రవచన సమీపనెరవేర్పుగా ఆంటియోకస్ ఎపిఫనేసు ద్వారా కలుగు నష్టమును సూచించును. తదుపరి మక్కబీయుల ద్వారా క్రీ.పూ.165 నుండి క్రీ.పూ. 63 వరకు ఆలయ కార్యక్రమములు జరిపించబడును.

**15-18వ దర్శన భావము తెలుపుటకై గబ్రియేలునకు ఆజ్ఞ :-** గబ్రియేలు దూత ఈదర్శన భావము అంత్య కాలమునకు చెందినదని చెప్పెను. కనుక అంత్య కాలములోని ఏడేండ్ల శ్రమల కాలము అందులోని చివరి $3^1/_2$ ఏండ్ల కాల వివరములు దానియేలునకు తెలుపబడినవని గమనించవలెను.

**19-22వ. పొట్టేలు - మేకపోతుల భావము :-** పొట్టేలు మాదీయ పారశీక సామ్రాజ్యమును (క్రీపూ. 536-330) బొచ్చు గల మేక పోతు గ్రీకుల రాజ్యమును (క్రీపూ 330-30) సూచించును. మేకపోతు యొక్క పెద్ద కొమ్ము అలెగ్జాండర్ రాజును (క్రీపూ 330-323) తరువాత పుట్టిన నాలుగు కొమ్ములు అలెగ్జాండర్ మరణించినపిదప అతని రాజ్యమును పంచుకొని పరిపాలించిన నలుగురు సైన్యాధిపతులను సూచించుచున్నది. ఈ నలుగురు అలెగ్జాండర్ కంటే తక్కువ బలముకలవారు గానుందురు. ఈ ప్రవచనము క్రీ.పూ.554లో దానియేలుకు తెలుపబడెను. క్రీ.పూ. 330లో అనగా 224 ఏండ్ల తదుపరి అలెగ్జాండరు చూచి ఆశ్చర్యపడెనని చరిత్రలో ఉన్నది.

**23-26వ. చిన్న కొమ్మును గూర్చిన భావము :-** ఈ చిన్న కొమ్ము 9-12వలో చూచిన ఆంటియోకస్ ఎపిఫనేసునే గాక యుగాంతము నందుండబోవు క్రీస్తు విరోధిని కూడా సూచించుచున్నది. 17వ వచనములోను, 19వ వచనములోను ఈ దర్శనము అంత్యకాలమును గూర్చినదని స్పష్టముగా నున్నది. 23వ. వారి ప్రభుత్వ అంత్యకాలమందు అనగా అన్యజనుల ప్రభుత్వ అంత్యకాలమందు క్రూరముఖము కలిగినయుక్తి గల రాజుపుట్టును. ఇది 9:27వ. వచనమందలి 70వ. ప్రవచన వారపు ఏడేండ్ల శ్రమల, మహాశ్రమల కాలమందుండు క్రీస్తు విరోధిని సూచించును. అతడు యుక్తిగా ముందు $3^1/_2$ ఏండ్లు యూదులతో సంధి చేసికొని శత్రువులను నాశనము చేయుట యందు బలము పొందును.ఉపాయము చేత తనకుతాను లాభము తెచ్చుకొనును.మొదటి $3^1/_2$ ఏండ్లు గడచిన పిదప అతిశయపడి తన్ను తాను దేవుని కంటే ఎక్కువగా హెచ్చించుకొని తనక్షేమ కాలమున పరిశుద్ధ జనమును సంహరించును. ఏడేండ్ల చివర యేసుక్రీస్తు రాజులరాజుగా ఒలీవలకొండ మీదకు దిగిరాగా క్రీస్తువిరోధి, రాజుల రాజైన యేసుతో యుద్ధము చేయును. చివరకు క్రీస్తు విరోధి కొట్టి వేయబడి అగ్ని గుండములో వేయబడును ప్రకటన 19:20. దీని వివరములు ప్రకటన 19: 16-21 వచనములలో కలవు కాని ఈ ప్రవచన సమీప నెరవేర్పుగా దానియేలు గ్రంథపరిచయములో చెప్పిన ఆంటియోకస్ ఎపిఫనేసును కూడా ఈ చిన్న కొమ్ము సూచించును. ఈ దర్శనము వెల్లడిచేయకుమని దేవుడు సెలవిచ్చెను.

**27వ ముగింపు :-** దానియేలు రాజుకొరకు చేయుపని చేయుచునే దేవుని యొద్ద కనిపెట్టి వీటి వివరములను తెలిసికొనెను.

8వ అధ్యాయములో దేవునికి గల కొత్తపేరులు 1) సైన్యములకధిపతి (11వ)

## 9వ అధ్యాయము 14+13=7+7+7+6 = 27వ.

అంశము :- దానియేలు ప్రార్థనలో పాపములు ఒప్పుకొనుట (1-14వ) - ప్రార్థనలో 70 వారముల ప్రవచనమును గూర్చిన దర్శనము చూచుట, భావమును తెలిసికొనుట (15-27వ)

**1-7వ. పాపమును బట్టి, తిరుగుబాటును బట్టి దేవుడు తరిమివేసెనని గుర్తించి ప్రార్థించుట** :- ప్రార్థనకైనసిద్ధపాటు (1-3వ) బబులోను రాజ్యము 70 ఏండ్లు పాలించిన పిదప మాదీయుడగు దర్యావేషు రాజైన మొదటి సంవత్సరమున దానియేలు, ప్రవక్త యైన యిర్మీయాగ్రంథమును చదువు చుండెను. అందులో యిర్మియా 25:11లో యూదులను దేవుడు బబులోనుకు పంపిన 70 ఏండ్ల చెరముగిసినదని 6వ అధ్యాయము చివరలో నేర్చుకొనినట్లు యూదుల క్షేమముకై కలిగిన చింతను బట్టి గోనెపట్టకట్టుకొని ధూళితలపై వేసుకొని (తగ్గింపునకు గురుతు) ఉపవాస ముండి ప్రార్థన విజ్ఞాపనచేయ మనసులో నిబ్బరము చేసుకొనెను. ప్రార్థన ప్రారంభములో తిరుగుబాటును, పాపమును ఒప్పుకొని దానియేలు ముందుగా దేవుని గొప్పతనమును జ్ఞాపకము చేసికొనుచున్నాడు. రెండవదిగా తాను వ్యక్తిగతముగా తిరుగుబాటు చేయకపోయినను జనాంగముగా యూదుల తిరుగుబాటును దేవునికి జ్ఞాపకము చేయుచుతానును వారితోకలిసి తిరుగుబాటు చేసినట్లు ఒప్పుకొనుచున్నాడు. దేవుని నీతిని జ్ఞాపకము చేయుచున్నాడు.

**8-14వ ధర్మశాస్త్రమునతిక్రమించినందున ధర్మశాస్త్రమందు వ్రాయబడిన కీడు సంభవించెనని గుర్తించుట** :- దేవుని మాట వినని పాపము (8-10వ) - ధర్మశాస్త్రమున తిక్రమించుట దేవునికి విరోధమైన పాపమని గుర్తించి మాకు సిగ్గేతగియున్న దని ప్రార్థించెను. ధర్మశాస్త్రమునతిక్రమించినందున కీడు కలిగినదని గుర్తించుట (11-14వ), కీడు కలిగినను చెడు తనమును మానలేదని ఒప్పుకొనుట దేవుడు న్యాయమును జరిగించెనని అంగీకరించుట.

**15-21వ. క్షమాపణ, కరుణ, కటాక్షముకై ప్రార్థన విజ్ఞాపనతో వేడుకొనుట** :- ప్రార్థన ఆలకించు దేవుని పరిశుద్దస్థలము మీదికి ప్రకాశమురానిమ్మని 15-17 వచనములలో ప్రార్థించెను. 18-21వ తమ స్వనీతిని బట్టికాక దేవుని గొప్ప తనమును బట్టియే పట్టణమునకు ఆలయమునకు ప్రజలకు కలిగిన నష్టమును దృష్టించుమని ప్రార్థించెను.

**22-27వ గబ్రియేలు దర్శన భావమగు 70 వారముల చరిత్రను గూర్చిన ప్రవచనమును వివరించుట :-** 22-24వ వచనములలో డెబ్బది వారముల వివరము చెప్పబడినది. 25-27వ వచనములలో వారముల విభజన చెప్పబడినది. ఇంగ్లీషు బైబిలులో 25వ. వచనముమందు యెరూషలేము మరల కట్టించవచ్చునన్న ఆజ్ఞబయలుదేరినది మొదలు అభిషిక్తుడగు అధిపతివరకు ఏడు వారములు మరియు 62 వారములు పట్టునని గ్రహించుమనియున్నది. తొందరగలసమయములందు పట్టణపు రాజవీధులు మరల కట్టబడును. (7వారములు)

యెరూషలేము మరలా కట్టించవచ్చునన్న ఆజ్ఞ క్రీ.పూ. 445 మొదలు 7 వారములతో తొందరగల సమయములో పట్టణరాజవీధులు కట్టబడుట అనగా యూదుల జీవితములు కట్టబడుట. పాత నిబంధనలో చివరి గ్రంధమగు మలాకీ గ్రంథ రచన కాలము వరకు అనగా క్రీపూ. 397 వరకు దేవుడు వారి జీవితములు కట్టెను. ఏడు ప్రవచన వారములు 7×7 = 49 ప్రవచన దినములు = 49 సంవత్సరములకు సమానము. క్రీ.పూ. 445 - 397= 49 సం॥

26 వచనములో ఈ 62 వారములు జరిగిన పిమ్మట అభిషిక్తుడగు అధిపతి నిర్మూలమగునని యున్నది. 62 వారముల జరిగినది. దేవుడు ఏ ప్రవచనమును ఇవ్వలేదు. అభిషిక్తుడగు క్రీస్తు నిర్మూలమయ్యను. 62×7=434 ప్రవచన దినములు 434 సంవత్సరములకు సమానము. ఇవి సంవత్సరమునకు 360 దినములు గల చంద్ర మాన సంవత్సరములు. వీటిని 365.25 (సూర్య మాన) గ్రెగేరియన్ సంవత్సరములలోనికి మార్చిన 7 సంవత్సరములు తగ్గి 427 సం॥ అగును. క్రీపూ. 397 నుండి క్రీశ 30కి 427 సంవత్సరములు. క్రీ.శ 30లో క్రీసు చనిపోయినట్లు ప్రవచనెరవేర్పుగా చూడగలము. మనము సంవత్సరములను లెక్కించితిమి. దినముల ప్రకారము లెక్కించి నను లెక్కలు సరిగా సరిపోవును. (ప్రక్క పేజీలో గమనించుము)

26 వచనము మధ్య వచ్చునట్టి రాజు ప్రజలు అనగా దానియేలుకు మరుగైన సంఘ కాలము తరువాత యుగాంతమందు క్రీస్తు విరోధి వచ్చునని ఒక వారము అనగా ఏడేండ్లు పరిపాలించునని నేర్చుకొనుచున్నాము. ఈ ఏడేండ్ల కాలములో గొప్ప నాశనము జరుగును. ప్రకటన 4 అధ్యా నుండి 19వ అధ్యాయము వరకు వ్రాయబడినవన్ని సంభవించును. 27వ వచనములో క్రీస్తు విరోధి ఒక ప్రవచన వారము అనగా ఏడు ప్రవచన దినములు (యెహెజ్కేలు 4:6, సంఖ్య 14:34వ ప్రకారము ప్రవచన దినము ఒక సంవత్సరము) ఏడు సంవత్సరములు నిబంధన చేసికొనును. అర్ధవారమునకు అనగా $3^1/_2$ సం॥ నిబంధన

**డెబ్బది వారముల వివరములు (దినములలో)** 7+62+1=70 వారములు (దాని 9:25–26వ)

| నెహెమ్యా 2:6వ | మలాకీ గ్రంథ రచన | అభిషిక్తుని నిర్మూలము | | ప్రకటన 4–12 అధ్యా శ్రమలకాలము | ప్రకటన13–19 అధ్యా మహాశ్రమల కాలము |
|---|---|---|---|---|---|
| క్రీ.పూ. 445 మార్చి 14 | క్రీ.పూ. 397 | క్రీ.శ. 30 ఏప్రెల్ 7 | | $3^1/_2$ సం॥ | $3^1/_2$ సం॥ |
| 7 వారములు | 62 వారములు | | (సంఘకాలము యూదులకు చెందనిది) | అర్ధవారము | అర్ధవారము |

= 49 ప్రవచన దినములు = 434 ప్రవచన దినములు

= 49 సంవత్సరములు = 434 సంవత్సరములు

ఒకవారము
= 7 ప్రవచనదినములు
= 7 సంవత్సరములు

69 ప్రవచన వారములకు యూదుల చంద్రమాన సంవత్సరములు 49+434+=483 సం॥
వీటిని గ్రెగేరియన్ (సూర్యమాన) సంవత్సరములలో చూచుట.
క్రీ.పూ. 445 నుండి క్రీ.శ. 30 సం॥ = 476 సం॥
= 476 × 365 దినములు
= 173740

116లీపు సంవత్సరములు కలవు 116
మార్చి 14 నుండి ఏప్రెల్ 07 వరకు 24
మొత్తము దినములు 173880

యూదుల సం॥నకు 360 దినములు 173880 / 360 = 483 చంద్రమాన సం॥
కనుక 360తో భాగించిన
ఇవి 476 గ్రెగేరియన్ (సూర్యమాన) సంవత్సరములకు సమానము

69 వారములు 483 సం॥
70 వ వారము 7 సం॥
70 వారములు 490 సం॥

గమనిక : 1) యెహెజ్కేలు 4:6వ, సంఖ్యా 14:34వ, ఆది 29:27, 28వచనములు ప్రకారము ప్రవచన దినము ఒక సంవత్సరమునకు సమానము
2) ప్రతి 100, 200, 300 సంవత్సరములు లీపులు కావు. కనుక 476 సూర్యమాన సంవత్సరములకు 119 లీపులు కాక 116 లీపులుగా లెక్కించబడినది.
3. యూదులు బబులోను చెరలోనున్నందున, బబులోను వారివలె యూదులకు కూడా సంవత్సరము 360 దినములుగా విభజించబడినది.

భంగము చేసి బలిని దేవాలయ నైవేద్యమును నిలుపు చేయించి దేవాలయ బలిపీఠమును అపవిత్ర పరచును. ప్రకటన 13:15-18వ వచనములోనున్న ప్రతిమను చేయించి పూజించి పూజింప నాజ్ఞాపించును. లేనియెడల యూదులను హింసించిమహాశ్రమల పాలుచేయును. దీనినే మహాశ్రమల కాలమందురు ($3^1/_2$ ఏండ్లు). ఈ చివరి వారము ఇంకనునెరవేర వలసియున్నది. ఈ ప్రవచనము మాదీయుదుగు దర్యావేషు పాలన మొదటి సంవత్సరము అనగా క్రీస్తు పూర్వము 536లో తెలుపబడినది. దానియేలు 6వ అధ్యాయములో సింహములగుహలోవేయబడుట అప్పుడే జరిగినదని దానియేలు 6:1-2 వచనముల ద్వారా గ్రహింతుము. దానియేలు విశ్వాసమునకు కలిగిన పరీక్షలో 6వ అధ్యాయములో జయము పొందిన పిదప ఈ దర్శన భావము తెలుపబడెనని గమనించగలము.

9వ అధ్యాయములో దేవునికి గల పేరులు 1) ప్రభువైన దేవుడు (3వ) నాదేవుడైన యెహోవా (4వ) 3) మహాత్మ్యము గలిగిన భీకరుడగు దేవుడు (4వ) 4) మాదేవుడైన యెహోవా (9వ, 10వ) 5) కృపాకటాక్షములు గల దేవుడు (10వ) 6) ప్రభువా మాదేవా (15వ) 7) అభిషిక్తుడగు అధిపతి (25వ)

**10వ అధ్యాయము** 11+10 = 3+3+3+2+3+3+2+2 = 21వ

అంశము :- క్రీస్తు మరియు దూతల గూర్చిన దర్శనము (11వ) - వివరములు (12-24)

**1-3వ ఉపవాసప్రార్థన :** దానియేలు ఉపవాసముండి ప్రార్థన విజ్ఞాపణ చేసెను. ఎజ్రా 1:3వ ప్రకారము కోరెషు ఏలుబడిలో మొదటి సం॥ అనగా క్రీపూ 536లో యెరూషలేము మందిరమును కట్టవలెనని రాజు ఆజ్ఞాపించెను. క్రీపూ 535లో యెరూషలేముకు వచ్చి ఎజ్రా 3:8వ. లో కోరెషు పాలన రెండవ సం॥ పునాదివేసిరి. ఆ పునాది చిన్నదని కొద్ది మంది ఏడ్చిరి (ఎజ్రా 3:12వ). కొద్ది దినములకే కోరెషు పాలనలో మూడవ సం॥ ఎజ్రా 4:24వ ప్రకారము పని ఆగిపోయెను. బహుషా ఈ సమయములో దానియేలు ఉపవాసముండి ప్రార్థించినట్లు తలంచగలము.

**4-6వ క్రీస్తును గూర్చిన దర్శనము :-** ఇక్కడ నారబట్ట ధరించుకొని మేలిమి బంగారు నడికట్టుకలిగినవాడు, రక్త వర్ణపురాయివంటి శరీరము, మెరుపువలెనున్న ముఖము, జ్వాలామయమైన దీపములు గల కన్నులు, తళతళలాడు ఇత్తడి భుజము, పాదములు గలవాడు దానియేలునకు కన్పించెను. ప్రకటన 1:13-16వచనములలో నున్న మనుష్యకుమారుని పోలికలు ఇక్కడ ఉన్నందన ఈయన క్రీస్తుఅని అన్ని విధములుగా తలంచవచ్చును. కాని తేటగా లేదని కొందరు ఆలాగు తలంచరు.

| దానియేలు 10:4-6వ | ప్రకటన 1:13-16వ |
|---|---|
| 1. నారబట్ట ధరించుకున్న ఒకడు మట్టుకు | 1. మనుష్యకుమారునిపోలి పాదముల దిగుచున్న వస్త్రము ధరించుకొన్న ఒకడు |
| 2. నడుమునకు మేలిమి బంగారు నడికట్టు | 2.రొమ్మునకు బంగారు దట్టి |
| 3. శరీరము రక్త వర్ణపు రాయి | 3. తలయు-వెండ్రుకలు,తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళము |
| 4. ముఖము మెరుపువలె ఉండెను | 4. ముఖము మహాతేజస్సుతో ప్రకాశించు సూర్యుని వలె ఉండెను. |
| 5. కన్నులు జ్వాలమయమైనదీపములు | 5.నేత్రములు అగ్నిజ్వాలల వలె ఉండెను. |
| 6. భుజములును పాదములును తళతళ లాడు ఇత్తడిని పోలిఉండెను. | 6. పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరియుచున్న అపరంజితో సమానము |
| 7. మాటల ధ్వని నరసమూహపు కంఠధ్వని | 7. కంఠస్వరము విస్తార జలప్రవాహముల ధ్వని |
| 8. దానియేలు ప్రతి చర్య: నాలో బలము ఏమియు లేకుండెను. | 8. యోహాను ప్రతిచర్య : చచ్చినవానివలె ఆయన పాదముల యొద్దపడెను. |

పైన తెలుపబడిన వివరములను బట్టి ఈయన క్రీస్తేనని అంగీకరించవచ్చును.

**7-9వ దర్శనమును బట్టి దానియేలుకు కలిగిన శరీర బలహీనత-గాఢనిద్ర:-** దానియేలుకు కలిగిన దర్శనమును బట్టి దానియేలుకు శరీర బలహీనత కలిగెను. దానియేలు నేలకు సాగిలపడి గాఢనిద్ర గలవాడాయెను.

**10-11వ దానియేలు బలపరచబడుట బహు ప్రియుడని రెండవసారి సాక్షము పొందెను.**

**12-14వ ప్రార్థనకు జవాబుగా దర్శన వివరము తెలుపుట :-** 9.వ అధ్యాయములో క్రీస్తు విరోధిని గూర్చిన దర్శన నెరవేర్పు అనేక దినములైన తరువాత యూద జనాంగమునకు జరుగునని తెలిపెను. ఈ విషయము తెలుపుటకై బయలుదేరి వచ్చిన దూతను పారశీకుల రాజ్యాధిపతి 21 దినములు ఎదిరించెనని, ప్రధాన దూత మిఖాయేలు సహాయము చేసెనని తెలిపెను. ఈ పారశీక రాజ్యాధిపతి దేవుని దూతను అడ్డగించినందున సాతాను దూతయని గమనించాలి.

**15-17వ నరస్వరూపియగు ఒకనితో దానియేలు మాటలాడుట :-** దానియేలు బలహీనుడుకాగా నరస్వరూపియగు ఒకడు దానియేలు పెదవులను ముట్టెను. (16వ) అతడు మరలముట్టి బలపరచెను.

**18-19, 20-21వ దానియేలు బహుప్రియుడవనిపలికి ధైర్యము తెచ్చుకొమ్మని చెప్పెను.** : ఈయన నా ప్రియకుమారుడని క్రీస్తు విషయమై తండ్రియైన దేవుడు రెండు మారులు పలికెను. (మత్తయి 3:17వ, 17:5వ). కాని బహుప్రియుడని దానియేలు విషయమై 9:23లోను 10:11లోను 10:19లోను ముమ్మారు చెప్పబడుట ఆశ్చర్యము. దూత పారశీకుడగు అధిపతివచ్చునని చెప్పెను. గ్రేకీయుల అధిపతియు వచ్చునని చెప్పెను. 13-20వ వచనమందలి పారశీక అధిపతితోను, 21వ వచనమునందలి గ్రేకీయుల అధిపతితోను మిఖాయేలు ఎదిరించినందున వీరు దేవుని దూతలు కారని సాతాను దూతలని తెలిసి కొనగలము సాతాను కూడా ప్రతి రాజ్యములో తనదూతల ద్వారా దేవుని కార్యములను ఆటంకపరచును. నిత్యము దేవుని దూతలకు సాతాను దూతలకు పోరాటమున్నదని గమనించగలము. ఎఫెసీ 6:12వ వచనము దీనికి అనుబంధముగా చదువుకొనవలెను. ఎఫెసీ 2:2వ వచన ప్రకారము సాతాను వాయుమండల సంబంధమైన అధిపతికనుక భూలోకమందలి ప్రతిరాజ్యమునకు తన అధిపతులను నియమించి దేవుని కార్యములను ఆటంక పరచును. వీటి వివరములు మనకంతగా తెలియవు. కాని మొదటి యోహాను 4:4వ వచన ప్రకారము మీలోనున్నవాడు లోకములోనున్న వాని కంటే గొప్పవాడు కనుక మీరు వానిని జయించియున్నారు. కనుక అంతిమ విజయము దేవుని పిల్లలదేనని గమనించవలెను.

## 11.వ అధ్యాయము 20+25=5+15+15+10 = 45వ

అంశము :- ఉత్తర దక్షిణ గ్రీకురాజుల యుద్ధములు - క్రీస్తు విరోధి.

ఈ అధ్యాయమును ధ్యానించుటకు గ్రీకులరాజ్య చరిత్రను తెలిసికొనుట అవసరము. అలెగ్జాండర్ క్రీ.పూ.330లో పారశీకరాజ్యమును జయించి, జయమునకు గుర్తుగా అలెగ్జాండ్రియా పట్టణము కట్టించెను. అలెగ్జాండర్ క్రీపూ 330-323 వరకు ప్రపంచమును జయించి, పాలించి మరణించెను. అతనికి క్రమమైన కుమారులు లేనందున అతనినలుగురు సైన్యాధిపతులు రాజ్యమును పంచుకొనిరి. యెరూషలేమును కేంద్రముగా తీసికొనిన ఐగుప్తు దక్షిణముగా నుండును. అందువలన అలెగ్జాండ్రియానుండి పాలించిన 11 మంది టాలమీలు దక్షిణరాజులని వారి రాజ్యము దక్షిణ రాజ్యమని పిలువబడును. దక్షిణ రాజ్యములో టాలమీ క్రింద ఒక చిన్న అధిపతిగా నుండిన సెల్యూకస్ 1. స్వతంత్రుడై క్రీపూ.312లో సిరియాకు వెళ్ళి క్రీపూ 310లో తన పేరున సెలూకయ ఓడరేవును కట్టించెను. అంతియోకయ పట్టణమును రాజధానిగా కట్టించి తన కుమారుడు ఆంటియోకస్ పేరును బట్టి దానికి అంతియోకయ అను పేరును పెట్టి 75 రాజ్యములకు బలమైన రాజాయెను. ఈ రాజ్యము సిరియారాజ్యమని అతని తరువాత వచ్చిన ఆరుగురు సెల్యూకస్‌లు, ఏడుగురు ఆంటియోకస్‌లు ఉత్తర రాజులని పిలువబడిరి. తూర్పు, పడమర రాజ్యములు చిన్నవి. క్రీ.పూ 190లో ఉత్తర రాజ్యములో కలిసి పోయినవి.

| దక్షిణ రాజు (ఐగుప్తు) | | ఉత్తర రాజు (సిరియా) | |
|---|---|---|---|
| టాలమి (1-11) క్రీ.పూ. 323-30 | | సెల్యూకస్-6,గురు ఆంటియోకస్7 గురు (5వ క్రీ.పూ. 312-130-60 | |
| | 6-20వచనములు | | |
| టాలమి -1(323-285) | | సెల్యూకస్ -1 (312-280) | (6వ) |
| | | ఆంటియోకస్1(280-261) | |
| టాలమి-11(285-247) | 252 → బెర్నైకె వివాహం | ఆంటియోకస్ II (261-245) | |
| టాలమి-III (246-222) | | సెల్యూకస్ II (245-225) | (7వ) |
| | | సెల్యూకస్ III (225-223) | (8,9వ) |
| టాలమి-IV (222-205) | | | (10వ) |
| టాలమి-V (205-182) | ← 197 క్లియోపాత్ర వివాహం | ఆంటియోకస్ III (222-187) | (11-17వ) |
| | | (18 -19వ) | |
| | 20-35వ చనములు | | |
| టాలమి-VI (182-146) | | సెల్యూకస్ IV (187-175) (20వ) | |
| టాలమి-VII (146) | | ఆంటియోకస్ IV (175-164) (20-35వ) | |
| టాలమి-VII (169-164/146-116) | | ఎపిఫనేసు | |

**1-5వ గ్రీకుల రాజ్యము :-** 1వ. :- మాదీయుడగు దర్యావేషు ఏలుబడిలో 1సంవత్సరములో అనగా క్రీ.పూ.536లో వర్తమానము తెలపబడింది.

2వ :- ముగ్గురు రాజులగు 1) కోరెషు క్రీ.పూ. 536-529 2) కేంబిసిస్ క్రీ.పూ.529 - 521 3. దర్యావేషు క్రీ.పూ.521-486 అటు పిమ్మట 4వ రాజగు అహష్వరోషు క్రీ.పూ.485-465 వరకు ధనికుడై పాలించి యుద్ధమునకు ఇతరులను సమకూర్చి సలామి అను స్థలములో క్రీ.పూ.480 సం॥ గ్రీకులతో యుద్ధమాడి గ్రీకులను లోపరచుకొనెను. 3వ. మాసిదోనియా మరియు గ్రీకు రాజు ఫిలిప్ యొక్క కుమారుడు అలెగ్జాండర్ 3వ వచనములోని శూరుడగు ఒకరాజు. 17 ఏండ్ల వయసులో తన తండ్రి ఫిలిప్పు రాజుకు సైన్యాధిపతిగానుండెను. క్రీ.పూ. 333 సం॥లో తన 20వ ఏట చిన్నవయస్సులోనే పారశీక దేశం పైకి వెళ్ళి క్రీ.పూ. 330లో తన నైపుణ్యమును బట్టి అనేక లక్షల సైన్యము గల పారశీక రాజ్యమును జయించెను. అలెగ్జాండర్ తన బలమును ఎరిగినవాడు. క్రీ.పూ. 330 నుండి 324 వరకు అనగా తన 23 ఏండ్లవయసు నుండి 31 ఏండ్ల వరకు రాజ్యములన్నిటిని, 7 సం॥ల కాలంలోనే ఇండియా వరకు ప్రపంచమంతటిని జయించి

జయించుటకు ఇక రాజ్యములు లేవని ఏడ్చి త్రాగుబోతుగా వ్యభిచారిగా జీవించి 323సం॥లో జ్వరపీడితుడై తన 31వ యేట మరణించెను.

4వ. అలెగ్జాండర్ మరణానంతరం తమ్ముడు అరిడియస్ మాసిదోనియా - గ్రీసుకు రాజు కాగా వారి తల్లి వలంపియస్, అరిడియస్‌ను చంపి అలెగ్జాండర్ ఇరువురు అక్రమ కుమారులను కూడా విషముచే చంపెను. కుటుంబము నాశనమాయెను. అలెగ్జాండర్ నలుగురు సైన్యాధిపతులు క్రీ.పూ. 323 - 305 వరకు 18సం॥ పోరాడిన పిమ్మట రాజ్యమును పంచుకొనిరి. 1. సిరియా :- ఆసియా ఖండములోని 75 రాజ్యములు సెల్యూకస్ - ఆంటియోకస్‌లు పాలించిరి. సెల్యూకస్‌లు 6గురు, ఆంటియోకస్‌లు 7గురు క్రీ.పూ. 312-60 వరకు ఉత్తర రాజులుగా పిలువబడి పాలించిరి. మొదటి సెల్యూకస్ ప్రారంభంలో ఐగుప్తు రాజ్యంలో టాలమి I క్రింద అధిపతిగా ఉండి స్వతంత్రుడై 75 రాజ్యములకు అనగా సిరియా రాజ్యమునకు బలముగల అధిపతి అయ్యాడు.

2. ఐగుప్తు :- క్రీ.పూ. 323-30 వరకు టాలమీలు II మందిరాజులు 25 రాజ్యములను పాలించిరి. చివరిదిగా IIటాలిమియగు క్లియోపాత్ర రాణి క్రీ.పూ. 46-30 వరకు పాలించి తన స్నేహితుడు మార్కు ఆంటోనీ రోమాచక్రవర్తియగు కైసరు ఔగుస్తు చేతిలో చనిపోగా క్లియోపాత్ర రాణి ఆత్మహత్య చేసుకొని చనిపోయినది. ఐగుప్తు రోమా వశమై గ్రీకుల రాజ్యము అంతరించెను.

3.గ్రీసు-మాసిదోనియా పడమర రాజ్యమును కసెండర్ క్రీ.పూ.305 నుండి పాలించెను. క్రీ.పూ. 190లో ఉత్తర రాజ్యములో కలిసిపోయినది.

4.చిన్న ఆసియా అను తూర్పు రాజ్యమును (దీనినే టర్కి అంటారు). లిసీమోకస్ క్రీ.పూ.305 నుండి పరిపాలించెను. క్రీపూ. 190లో ఉత్తర రాజ్యములో కలిసిపోయినది.

**6-20వ ఉత్తర దక్షిణ రాజ్యముల యుద్ధములు :-** 6వ. క్రీ.పూ. 305లో టాలమీ -I ఐగుప్తును వశపరచుకొనిన తరువాత యూదయను ఆక్రమించెను. పిదప ఒక్క విశ్రాంతి దినమున యెరూషలేమును చూచుటకై వెళ్ళి కుయుక్తితో ఆక్రమించెను. యెరూషలేము సిరియా ఐగుప్తుల సరిహద్దులలో ఉన్నందున సారి సారి యుద్ధములలో నలిగి పోయెను. రెండు గొప్ప రాజ్యములు తమ మధ్య సమాధానమును గోరి క్రీ.పూ.252లో టాలమి II రాజు తన కుమార్తె బెర్నికేను ఆంటియోకస్ II కు ఇచ్చెను. ఆంటియోకస్ II తన మొదటి భార్య ఓడిసును విడనాడి ఆమె కుమారునికి కాక బెర్నికే కుమారునికి రాజ్యమిచ్చు షరతుపై వివాహమాడెను. కానీ ఓడిస్ తన భర్తను విషముచే చంపగా క్రీ.పూ. 246లో సెల్యూకస్ II రాజయ్యెను.టాలమి III,సెల్యూకస్ II పైకి వెళ్ళి యుద్ధమాడి దోపుడును

దండిగా తెచ్చుకొనెను. 8వ. ఉత్తర రాజును ఎదిరించినను ఒక్కసారి అయినను టాలమి III ఓటమిని చూడలేదు. 9వ క్రీ.పూ. 225లో సెల్యూకస్ II చనిపోగా అతని కుమారుడు సెల్యూకస్ III రెండు సం॥పాలించిన పిదప రెండవ కుమారుడు ఆంటియోకస్ III రాజాయెను. ఆంటియోకస్ III టాలమి III పైకి యుద్ధమాడినను జయించలేక పోయెను. 10.వ క్రీ.పూ. 221లో టాలమి III మరణించగా టాలమి IV రాజాయెను. క్రీ.పూ. 217లో రఫియా యుద్ధములో ఉత్తర రాజును టాలమి IV ఓడించి అతిశయముతో సాగెను. కాని సంపూర్ణ జయము పొందలేదు. క్రీ.పూ. 203లో టాలమి IV మరణించెను. 11-15వ తన 4 యేండ్ల కుమారుడు టాలమి V రాజు కాగా ఆంటియోకస్ III బాలుడైన రాజును ఓడించెను.

16వ. కాని ఈ యుద్ధములలో 16వ వచన ప్రకారముగా అనంద దేశమైన యెరూషలేము సిరియా ఐగుప్తు మధ్యన ఉన్నందున బహుగా పాడైపోయెను.

17వ. ఐగుప్తుపై విజయమును అట్లే కలిగియుంచుటకు ఆంటియోకస్ III తన కుమార్తె క్లియోపాత్రను టాలమి V కు ఇచ్చి క్రీ.పూ. 197లో వివాహము జరిగించెను. కుమార్తె ఐగుప్తు పక్షమై టాలమి V రాజును బలపరచెను, గానీ తనకు సహాయము చేయలేదు. (ఈ క్లియోపాత్ర గ్రీకుల చరిత్రలో ప్రాముఖ్యత కల్గి క్రీ.పూ.46-30 మధ్య పాలించిన దక్షిణ దేశ రాణి కాదు) 18-19వ క్రీ.పూ. 190లో ఆంటియోకస్ III ఆసియా, గ్రీకు మొదలగు వాటిని జయించి రోమా వారిని అవమానపరచగా రోమా వారు ఆంటియోకస్ III ను ఓడించి అతని కుమారుడగు ఆంటియోకస్ IV ను, పలువురు జనులను చెరగొనిపోయిరి. ఆంటియోకస్ III తిరిగి రాజ్యమునకు వచ్చి రోమా వారికి కప్పము చెల్లించుటకై ఒప్పుకొని పన్నులు వసూలు చేయ తలపెట్టెను గానీ తనవారిచే క్రీ.పూ. 187లో చంపబడెను.

20వ. చెరలోని వారందరూ డబ్బు చెల్లించిన పిదప విడువబడిననూ ఆంటియోకస్ IV విడువబడలేదు. క్రీ.పూ. 187లో ఆంటియోకస్ III చనిపోగా కుమారుడు సెల్యూకస్ IV రాజాయెను. రోమా వారికి చెల్లించవలసిన భారమైన కప్పమును బట్టి పన్నులు హెచ్చించెను. ఆంటియోకస్ IV చెరనుండి పారిపోగా సెల్యూకస్ IV యొక్క ఏకైక కుమారుడైన దేమిత్రిని ఆంటియోకస్ IV కు బదులుగా రోమా వారు చెరగొనిరి. సింహాసనము ఎక్కవలెనన్న కోరికతో హెలీడోరస్ అను తన మంత్రి క్రీ.పూ. 176 సెల్యూకస్ IV రాజును చంపెను. రాజు ఏకైక కుమారుడైన దేమిత్రి రోము చెరలోనున్నందున హెలీడోరస్ అధికారి అయ్యెను.

**21-35వ. ఆంటియోకస్ ఎపిఫనేసును గూర్చిన ప్రవచనము :-** 21వ. ఆంటియోకస్ IV అనగా ఆంటియోకస్ ఎపిఫనేసు రాజు కావలసిన తన అన్న ఏకైక కుమారుడు దేమిత్రి రోములో చెరలో

ఉన్నందున మోసముగా హెలీడోరస్ నుండి తాను రాజ్యాధికారము పొంది రాజాయెను. ఆంటియోకస్ IV దేమిత్రికి బదులుగా రాజని పిలుచుకొని సిరియావారు ఒప్పక పోయినను మోసపు మాటలతో ఒప్పించి పొరుగు రాజులైన ఇవిమెన్స్ మరియు అల్లాబ్యాస్‌ల సహాయంతో హెలీడోరస్ నుండి రాజ్యం పొందెను.

22వ. - 35.వ సమాధానము పేరట ఐగుప్తుకు వెళ్ళి మోసముగా కొంత ముఖ్య ప్రాంతము ఆక్రమించెను. నైలునది వద్ద యుద్ధములో ఐగుప్తు రాజఅగు టాలమి VI ను ఓడించెను. ఐగుప్తు నందలి ప్రభువులు టాలమి VIII ని తాత్కాలికముగా క్రీ.పూ. 169లో రాజుగా చేయగా ఆంటియోకస్ IV భోజనపు బల్ల వద్ద టాలమి VI ను మరల రాజుగా చేయుదునని మోసముగా మాట్లాడి టాలమి VI ను అనగా ఐగుప్తును తన ఆధీనమందుంచుకొనుటకు ఉద్దేశించి టాలమి VIII పైకి యుద్ధముకై ఐగుప్తు వెళ్ళుచుండగా రోమా వారి సైన్యము ఎదురైనందున వెనుకకు మరలయెను. యెరూషలేముపై దండెత్తి యెరూషలేమును తన రాజ్యములో కలుపుకొనెను. క్రీ.పూ. 169-165 మధ్య యెరూషలేముతో పోరాటము కొనసాగెను. 31వ. ఆంటియోకస్ IV దేవాలయములో బలిని నిలుపదలచి ఆడపందిని బలిపీఠముపై అర్పించి సూర్యదేవతకు బలిపీఠము కట్టించి పూజింప ఆజ్ఞాపించెను.

32-35వ. యూదులనేకులు ఆంటియోకస్ IV ను వెంబడించిరి. మత్తతీయ అను యాజకుడు తన 5గురు కుమారులతో కలసి తమ దేవుని ఎరుగు వారు బలము కలిగి గొప్ప కార్యములు చేయుదురను మాటను (32వ) బట్టి పోరాడి యుద్ధములో క్రీ.పూ. 168-165 మధ్య రమారమి $3^1/_2$ సం॥ ఆంటియోకస్ నాలుగును తరిమి యెరూషలేమును వశపరచుకొని డిశంబరు 25, క్రీ.పూ.165వ సం॥ బలులు ప్రారంభించి ఆలయ ప్రతిష్ఠ పండుగ జరిపి క్రీ.పూ. 63 వరకు అనగా 100 సం॥ల పైబడి యెరూషలేమును తమ ఆధీనమందుంచుకొనిరి. వివరముగా అప్రమాణ గ్రంథములగు మక్కబీయుల గ్రంథములందు మత్తతీయ కుటుంబీకుల ఆధీనమందున యెరూషలేము ఉండేనని వ్రాయబడి ఉన్నవి.- తదుపరి రోమీయులు యెరూషలేమును స్వాధీన పరచుకొనగా క్రీ.పూ. 63-37 వరకు రోమా అధికారియగు ఆంటిపీటర్ ఆధీనమందుండి క్రీ.పూ. 37నుండి ఎదోమీయుడైన హేరోదు రాజు పాలన క్రిందకు వచ్చెను.

గమనిక :- (హేరోదు పాలనా కాలములో యేసు ప్రభువు పుట్టి మరణించి, సంఘము స్థాపించబడింది. సంఘకాలము యూదులకు చెందనందున దానియేలునకు సంఘకాల వివరములు తెలుపబడలేదు. సంఘము భూలోకము నుండి ఎత్తబడిన పిమ్మట క్రీస్తు విరోధి చేయబోవు కార్యములను గూర్చి 36-45 వచనముల వరకు చెప్పబడెను.)

**36-45వ క్రీస్తు విరోధిని గూర్చిన ప్రవచనము :-** మొదటి యోహాను 2:18లో క్రీస్తు విరోధి కడవరి గడియలో వచ్చుననియున్నది. దానియేలు గ్రంథమందు ఈ పేరులేదు.

II థెస్స 2వ అధ్యాయము 3-4 వచనములో నాశన పాత్రుడని, పాప పురుషుడని, ధర్మ విరోధియని ధర్మవిరోధ పురుషుడని ఉన్నది. ఏది దేవుడని పూజించబడునో దానంతటిని ఎదిరించుచు దానంతటికి పైగా తన్నుతాను హెచ్చించుకొని దేవాలయములో కూర్చుండుట. క్రీస్తువిరోధిని గూర్చిన భాగమని గమనించాలి. 36-37వ క్రీస్తు విరోధి ప్రకటన 13 అధ్యాయములో మనము చూచినట్లు బయలు పడి తన్నుతాను హెచ్చించుకొని దేవుని మీద గర్వపు మాటలు పలుకుట ఏడు ఏండ్ల అంత్యకాలము వరకు జరుగును. యెషయా 7:14వ. నందున్న కన్యక గర్భవతియై కుమారుని (యేసును) కనును అను వచన ప్రకారము ఆకాలమందలి కన్యలు యేసు తమ గర్భ మందు పుట్టవలెనని కాంక్షించిరి. కనుక 37వ. వచనమందలి స్త్రీల కాంక్షిత దేవత (దేవుడు) యేసుక్రీస్తే అని గమనించాలి. 38-39వ. వచనములలోనున్న క్రొత్త దేవత ప్రకటన 13వ అధ్యాయంలోని 666 సంఖ్యగల ప్రతిమయే. 40-41వ. శ్రమల కాలములో యూదులు హతసాక్షులగుదురు. ఏడేండ్ల శ్రమలకాల చివరలో హెర్మెగిద్దోను యుద్ధము జరుగుట చూడగలము. 42-44వ. తూర్పు నుండి పడమటి నుండి అన్ని రాజ్యముల వారు హెర్మెగిద్దోను అను స్థలములో సమకూడుట చూడగలము.

45వ. ఏడేండ్ల అంతమందు క్రీస్తు ఒలీవల కొండపైకి దిగివచ్చును. క్రీస్తు విరోధియగు క్రూర మృగము అబద్ధ ప్రవక్తయు ప్రకటన 19:16 - 21వ. ప్రకారముగా పట్టబడి అగ్ని గుండములో వేయబడగా చూస్తాము.

యెరూషలేము పట్టణమునకు ఇశ్రాయేలు దేశమునకు గల వివిధ పేరులు గమనించదగినది. 1) ఆనందపురము యెష 32:13 2) ఆనందకరమైన నగరు పరిపూర్ణ సౌందర్యము గలపట్టణము విలాప 2:15వ. 3) సమస్త దేశములకు ఆభరణము యెహె 20:16వ 4) భూమినట్టనడుమ నుండు పట్టణము. యెహె 38:12వ. 5) ఆనంద దేశము దాని 11:14,16వ. 6) యెహోవా పట్టణము కీర్తన 48 : 8వ 7) మహారాజు పట్టణము మత్తయి 5 : 35వ. 8) పరిశుద్ధ ఆనందములు గల పర్వతము దాని 11 : 45వ. 11వ అధ్యాయములో దేవునికి గల క్రొత్త పేరులు 1) దేవాదిదేవుడు (36వ) 2) స్త్రీల కాంక్షిత దేవత (దేవుడు) (37వ).

## 12వ అధ్యాయము 7+6=4+3+2+4 = 13వ

అంశము :- రానున్న మహాశ్రమల కాలము 1-7వ - ముగింపు 8-13వ

**1-4వ అంత్య కాలమందు జరుగు సంగతులు - గ్రంథము ముద్రించబడుట :-** దానియేలు గ్రంథమందు 1) క్రీస్తు మొదటి రాకడముందు యూదుల చరిత్ర. 2)అన్యరాజుల పాలన 3) క్రీస్తు జననము-మరణము-రెండవ రాకడ 4) విశ్వాసుల పునరుత్థానము - బహుమానములు 5) భూమిపై శ్రమలు-మహాశ్రమలు 6) క్రీస్తు వేయిఎండ్లపాలన, 7) అవిశ్వాసుల పునరుత్థానము - తీర్పు 8) శాశ్వత రాజ్యపాలన కలవు. 1వ వచనము. యిర్మీయా 30:3వ, మత్తయి 24:15, 21వ, ప్రకటన 12:7-17వ చెప్పబడిన ఏడేండ్ల శ్రమల కాలమందలి చివరి $3^1/_2$ ఏండ్ల మహాశ్రమలు ఈ వచనమునందు చెప్పబడినది. 2,వ. ఏడేండ్ల ప్రారంభ మందు జరుగు విశ్వాసుల మొదటి పునరుత్థానము వేయిఏండ్లపాలన చివరలో జరుగు అవిశ్వాసుల రెండవపునరుత్థానము ఇక్కడ చెప్పబడినది. యోహాను 5:28 వచనము చూడండి.

ఆకాశ మండలములో విశ్వాసులు తీర్పు తీర్చబడి బహుమానములు పొందుదురు. మొదటి కొరింథీ 15 : 40 - 42 ప్రకారము నక్షత్రముల వలె ప్రకాశించుదురు. భూలోకములో వేయిఏండ్ల పాలన తదుపరి కడమ మృతులు బ్రతుకుట తీర్పు తీర్చబడుట శిక్షింపబడుట (నిందపాలగుట) వివరింపబడినవి. ఈ మాటల గ్రంథము దానియేలుకు వివరించబడక ముద్రవేయబడెను.కాని యోహాను సువార్త 5:24-28వ, మొదటి కొరింథి 15:40-54 వచనములలో నూతన నిబంధన కాలములో వివరించబడినది.

**5-7వ. సంగతుల సమాప్తకాలము :-** కాలము, కాలముల,అర్థకాలముఅనగా $3^1/_2$ ఏండ్ల మహాశ్రమల కాలము తరువాత సంగతులు సమాప్తమగునని నారబట్టలు వేసుకొని ఏటి ఒడ్డున నిలిచిన ఒకడు దానియేలుకు సెలవిచ్చెను.

**8-9వ దానియేలుకు సంగతులు మరుగు చేయబడుట :-** ఈ మాటలు దానియేలు గ్రహింప లేక పోయెను. వాటి వివరములకై విచారించగా అవి మరుగు చేయబడినవని జవాబు పొందెను.

**10-13వ. అంత్యకాలము వరకు నిలకడగా ఉండుటను గూర్చిన హెచ్చరిక :-** అనుదిన బలి నిలుపుచేయబడిన కాలము మత్తయి 24:15 ప్రకారము మహాశ్రమల కాలమగు 1260 దినములు. కాని 11వ వచనము నందలి 1290 దినములు అనగా $3^1/_2$ ఏండ్ల కొక మాసము ఎక్కువ. 1335 దినములు మరొక$1^1/_2$ మాసము ఎక్కువ. మహాశ్రమల కాలము తదుపరి $2^1/_2$ మాసములు ఏడేండ్ల శ్రమల మహాశ్రమలకాల చివరలో కలిగిన నాశనమును సరిచేయుటకు, వేయిఏండ్ల పాలన ఏర్పాట్లు చేయుటకు అవసరము. అందులో ప్రవేశించు వారు ధన్యులు అని భావము. అంతము వరకు నిలకడగా ఉన్నవారు వేయిఏండ్ల పాలనలోను, నిత్య పాలనలోను ఉందురని దానియేలుకు సెలవు ఇవ్వబడెను.

12వ అధ్యాయములో దేవునికి గల కొత్తపేరు 1) నిత్యజీవి (7వ) (2) ఏలివాడు (8వ)

## బైబిల్ గ్రంథమందలి అంకెల నుండి ఆత్మీయ పాఠములు

1. ఒకటి ఎఫెసీ 4:1-6వ ప్రకారము ఏకత్వము, ఐక్యతను, సమాధానమను బంధమును సూచించును. యోహాను 17 : 11 - 23వ కూడా చూడండి.

2. రెండు ఎ. విభజనను సూచించును - బి.రెండు నిబంధనల గ్రంథము. పది ఆజ్ఞలుగల రెండు పలకలు - నిర్గమ 31 : 18వ, సి.ప్రత్యేకత ఆది 1:4 5వ చీకటి పగలు వేర్పరచుట

డి. ఇద్దరు సాక్షులు జకర్యా 4:11వ, 11:17వ - సాక్ష్యము.

1.కాదేషును వేగుచూచిన ఇద్దరు సాక్షులు, సంఖ్యా 14 :6వ (2) నేర నిర్ధారణకు అవసరమైన ఇద్దరు సాక్షులు. ద్వితి 17:6 (3) సువార్తకు ఇద్దరు పంపబడుట లూకా 10:4 (4) క్రీస్తు పునరుత్థానమునకు ఇద్దరు సాక్షులు లూకా 24:4 (5) క్రీస్తు ఆరోహణమునకు ఇద్దరు సాక్షులు అపొ 1 :10వ ఇ. మందిర ఉపకరణములను మోయుటకు అవసరమైన రెండు మోతకఱ్ఱలు. నిర్గమ 27:7వ.

3. మూడు ఎ.దైవత్వ పరిపూర్ణత - త్రిత్వము బి) బలము - మూడు పేటల తాడు త్వరగా తెగిపోదు. ప్రసంగి 4:12వ (సి) పునరుత్థాన జయము - మూడవ దినమున క్రీస్తు తిరిగిలేచెను కనుక జయమునకు గురుతు.

4. నాలుగు ఎ.భూమి యొక్క నలుదిక్కులు - సర్వలోకమునకు సూచన బి. నాలుగు గొప్ప భూసంబంధమైన సామ్రాజ్యములు దాని 7:3వ సి. భూలోకమంతటకి అవసరమైన నాలుగు సువార్తలు- సువార్తలు వ్రాసిన నలుగురు సువార్తికులు డి. భూమి మీదనున్న నాలుగు ఋతువులు ఇ. క్రీస్తు ఉపమాన మందు చెప్పిన భూమిపైనున్న నాలుగు నేలలు. మత్తయి 13 అధ్యాయం

5. ఐదు ఎ. క్రీస్తు పంచగాయములు- కృప బి. లేవీయుల ఐదు బలులు సి.ధర్మ శాస్త్ర మందలి పంచగ్రంథనులు డి. ఒకచేతికి గల వ్రేళ్ళు - బలహీనతను సూచించును. ఇ. 5 ప్రవక్తల పెద్ద గ్రంథములు.ఎఫ్. క్రొత్త నిబంధన యందలి పత్రికలను వ్రాసి ఐదుగురు గ్రంథకర్తలు.

6. ఆరు ఎ. మానవ సృష్టి - మానవ బలమును సూచించును. ప్రకటన 13:18వ లోని 666 సంఖ్య గల మానవ జ్ఞానముచే, బలముచే నింపబడిన ప్రతిమ బి. ఆరు బాధల నుండి రక్షించును యోబు 5:19వ సి. రూతు 3:17వ. ఆరు కొలల ఫలము డి. మానవునికి అవసరమైన ఆరు ఆశ్రయపురములు సంఖ్య 35:6వ ఇ. గాతువాడైన గొల్యాతు - ఆరు మూరల కంటే ఎక్కువ ఎత్తు గలవాడు. మొదటి సమూ 17:4వ యఫ్. దాని3:1వ. యందలి ప్రతిమ వెడల్పు.

7. ఏడు ఎ. సంపూర్ణత :-1.ఆది 2:2వ. 7వ దినములోగా సంపూర్తి ... కనుక దైవత్వ సంపూర్ణమును సూచించును. 2.ఏడు సంఘములు. ప్రకటన 2,3 అధ్యా 3.ఏడు దీప స్థంబములు ప్రకటన 1:12వ 3. యుగాంతమందలి ఏడేండ్ల శ్రమలు మహాశ్రమలు దాని 9:27వ. 4. వారమునకున్న ఏడు దినములు

8.ఎనిమిది ఎ) పునరుత్థాన దినము - బలమునకు గురుతు

బి. ఎనిమిదవదినమున సున్నతి ఆది 17 :12వ-విమోచనకు గురుతు

సి. జలప్రళయము నుండి విమోచించబడిన ఎనిమిది మంది. ఆది 7:13వ - విమోచన.

9.తొమ్మిది (ఎ) గలతీ 5:22లో ఆత్మ యొక్క 9 గుణములు చెప్పబడినవి కనుక 9 ఫలభరితమైన ఆత్మ పరిపూర్ణతకు గురుతు.

10. పది (ఎ) మానవ ప్రభుత్వ పూర్ణత :- 1) దాని 7:24వ లోకపు రాజ్యముల పరిపూర్ణత 2) రూతు 4:2వ నున్న పది మంది పెద్దలు. (బి) పరీక్షకు గురుతు : 1) ప్రకటన 2:10వ లో పది దినముల శ్రమలు / పరీక్ష. 2) మత్తయి 25 : 13వలో పది మంది కన్యకలు పరీక్షించబడిరి. 3) దాని 1:10వ పది దినములు పరీక్షింపుము.

4) సంఖ్యా 4:22వ ఈ పదిమారులు నన్ను పరిశోదించిరి. 8) పది ఆజ్ఞలు :- మానవులకు దేవుడిచ్చిన పది ముఖ్యమైన ఆజ్ఞలు ద్వితీ 5వ అధ్యా 9) ప్రత్యక్ష గుడారమందలి మందిరపలకల ఎత్తు పది మూరలు నిర్గ 26:16వ.

11. పదకొండు: బైబిల్ నందు వ్రాయబడిన ప్రభువు పునరుత్థాన ప్రత్యక్షతలు

12. పండ్రెండు: దైవ ప్రభుత్వపు పరిపూర్ణత - పరలోకపు పరిపూర్ణత 1) ఇశ్రాయేలు 12 గోత్రములు 2)పరలోకపు 12 పునాదులు, గుమ్మములు, ముత్యములు 3) 12 మంది శిష్యుల 4) పాత నిబంధన యందలి 12 చరిత్ర గ్రంథములు. 5. 12 ప్రవక్తల చిన్న గ్రంథములు 6) సంవత్సరమునకు ఉన్న 12 నెలలు

13. పదమూడు: చెడ్డగుణములు - మార్కు 7:21వలో నున్న పదమూడు చెడ్డ గుణములు

14. పదిహేను: శరీరము - గలతీ 5:19-21వ లోనున్న శరీర కార్యములు

15. పదిహేడు: 1. పాత నిబంధనలోని 17 ప్రవక్తల గ్రంథములు 2. హెబ్రీ 11వ అధ్యాయమునందలి 17మంది విశ్వాసవీరులు.

16.ఇరువది: 1) మందిర సేవ కొరకు నియమించబడిన లేవీయుల వయస్సు. 1 దిన23ః 24

(2) యాకోబు మామయైన లాబానుకు చేసిన నమ్మకమైన సేవ. ఆది 31 ః 34

(3) పౌలు సేవకై ప్రత్యే కించబడి చేసిన నమ్మకమైన 20 ఏండ్లసేవ. క్రీ.శ. 46-66

17. ఇరువది ఒకటి: సంఘ మర్మమును తెలుపు క్రొత్త నిబంధన యందలి 21 పత్రికలు

18.ఇరువది నాలుగు: ప్రకటన గ్రందమందలి 4:4వలో నున్న ఇరువది నలుగురు పెద్దలు.

19. ఇరువది ఏడు: నూతన నిబంధన యందలి గ్రంథములు- సంపూర్ణ నిబంధనకు గురుతు.

20. ముప్పది: 1) యేసు ప్రభువు సేవకు వచ్చిన వయస్సు లూకా 3:23వ

2) ముప్పదంతల ఫలము మత్తయి 13 :8వ. 3) ప్రత్యక్ష గుడారమందలి మందిరపు పొడవు - ముప్పది మూరలు నిర్గమ 26 అధ్యాయం.

24. ఏబది : జూబిలీ - 1 లేవి 25:8-12వ లో విడుదలకు గురుతు 2. ప్రత్యక్ష గుడార ఆవరణ వెడల్పు నిర్గ 27:9వ
25. ఏబది రెండు : క్రొత్త నిబంధన యందున్న జాగ్రత్త అను 52 పదములు
26. అరువది. ఫలము - 1. అరువదంతల ఫలము మత్తయి 13:8వ 2. దాని 3:1వ. యందలి ప్రతిమ ఎత్తు
27. అరువది ఆరు. బైబిల్ గ్రందమందలి అరువది ఆరు పుస్తకములు
28. డెబ్బది :- 1) చెర - యూదావారి చెర. యిర్మీయా 25:11వ 2) శిష్యత్వపు పరిపూర్ణత-డెబ్బది మంది శిష్యులు,లూకా 10:1వ. డెబ్బదిమంది ఇశ్రాయేలీయుల పెద్దలు నిర్గ 24:1 3) మానవ ఆయుష్కాలము కీర్తన 90:10వ
29. ఎనుబది: 1) అధిక బలము కీర్తన 90:10వ
30. ఎనుబది నాలుగు : దేవాలయమును విడువక ప్రార్థనతో అన్న చేసిన సేవ లూకా 2:37 వ
31.ఎనుబదియైదు: బలము గల కాలేబువయసు యెహో 14:10వ
32.ఎనుబది ఆరు : శరీర సంబంధి ఇష్మాయేలు జననము ఆది 16:16వ.
33.తొంబయి. శారాకు గర్భఫలము - ఆకాలమందు ప్రభువిచ్చు ఫలము ఆది 17:17వ.
34. తొంబది తొమ్మిది:అసాధ్యముల మధ్య అబ్రహాముకు దేవుని వాగ్దానము ఆది 17:1-17వ.
35. నూరు :- 1) ప్రత్యక్ష గుడార అవరణ పొడవు నూరు మూరలు-నిర్గమ 27:9వ 2.నూరంతల ఫలము మత్తయి 13:8 - సంపూర్ణత
36. నూట ఇరువది : అపో 1:15వ. మేడగదిలో కూడిన ఇంచుమించు 120 మంది.
37. నూటనలుబది నాలుగు :- ప్రకటన 21 : 17వ నూతన యెరూషలేము ప్రాకారపు చుట్టుకొలత - పరలోకమునకు గురుతు
38. రెండువందల అరువది : క్రొత్త నిబంధన యందలి అధ్యాయములు
39. మూడు వందల అరువది ఆరు : బైబుల్ గ్రంథమందలి జడియకుము, భయపడకము.. మొదలగు అభయమిచ్చు పదములు
40. ఐదువందలు : మొదటి కోరింథీ 15:6లో నున్న ఐదువందల కంటె ఎక్కువైన పునరుత్థాన సాక్షులు
41. ఆరువందల అరువది ఆరు : ప్రకటన 13:18వ లో నున్న మానవ జ్ఞానమునకు గురుతు.
42. తొమ్మిదివందల అరువది తొమ్మిది : పాత నిబంధనల యందలి అధ్యాయములు
43. వేయి : వారిలో ఒంటరియైనవాడు వేయి మంది అగును. యెషయా 60:22వ. ఆశీర్వాదము.
44. పదకొండువందల ఎనుబది తొమ్మిది : బైబుల్ గ్రంథమందలి అధ్యాయములు
45. ఆరువేలు : హెబ్రీ బైబిలులో యెహోవా అను పేరుకు మారుగా సుమారు 6000 పర్యాయములున్న యావే అను పేరు - YHWH.

# వరప్రసాదరెడ్డి గారి రచనలు

| | | | |
|---|---|---|---|
| 1. | సంఘచరిత్ర | - | 10-00రూ॥ |
| 2. | రూతుగ్రంథము | - | 10-00రూ॥ |
| 3. | ఇశ్రాయేలు దేశం | - | 10-00రూ॥ |
| 4. | దానియేలు గ్రంథ ధ్యానము | - | 15-00రూ॥ |
| 5 | విశ్వాసవీరులైన సైలస్ ఫాక్స్, అగ్రిప్ప, హేండ్లీబర్డ్, జార్జ్‌ముల్లర్ | - | 15-00రూ॥ |
| 6. | పరమగీతము | - | 15-00రూ॥ |
| 7. | ప్రవక్తల చిన్న గ్రంథముల పరిచయము | - | 20-00రూ॥ |
| 8. | పత్రికలలో పరిశుద్ధాత్మని ప్రస్థావన | - | 20-00రూ॥ |
| 9. | పౌలు పత్రికల పరిచయము | - | 40-00రూ॥ |
| 10. | ఎస్తేరు గ్రంథ ధ్యానము (ఔజియా వరప్రసాదరెడ్డి) | - | 20-00రూ॥ |

# పరిశుద్ధ గ్రంథ పరిచయము

| వరు నెం. | అంశము | పాతనిబంధన | క్రొత్త నిబంధన | మొత్తము గ్రంథము |
|---|---|---|---|---|
| 1. | గ్రంథములు | 39 | 27 | 66 |
| 2. | అధ్యాయములు | 929 | 260 | 1189 |
| 3. | వచనములు | 23214 | 7959 | 31173 |
| 4. | పదములు(ఇంగ్లీషుబైబిల్లో) | 592439 | 181253 | 773692 |
| 5. | అక్షరములు(ఇంగ్లీషుబైబిల్లో) | 2728100 | 838330 | 3566430 |
| 6. | వ్రాసినవారు | 32 | 8 | 40 |
| 7. | ఎక్కువ గ్రంథములు వ్రాసినవారు | మోషే (5) | పౌలు (14) | పౌలు (14) |
| 8. | ఎక్కువ అధ్యాయములు వ్రాసినవారు | మోషే (188) | పౌలు (100) | మోషే (188) |
| 9. | పెద్ద గ్రంథము | కీర్తనలు/లూకా సువార్త → | | కీర్తనలు |
| 10. | మధ్య గ్రంథము | సామెతలు | 2వ థెస్స | మీకా-నహూ |
| 11. | చిన్న గ్రంథము | ఓబద్యా/2వ. యోహాను → | | 2వ. యోహాన |
| 12. | పెద్ద అధ్యాయం | కీర్తన119 | లూకా 1అ | కీర్తన 119 |
| 13. | మధ్య అధ్యాయం | యోబు 29 | రోమా 13లేక14 | కీర్తన 117 |
| 14. | చిన్న అధ్యాయం | కీర్తన 117 | ప్రకటన 15అ | కీర్తన 117 |
| 15. | పెద్ద వచనం | ఎస్తేరు 8:5 | ప్రకటన 20:4 | ప్రకటన 20:4 |
| 16. | మధ్య వచనం | 2వ దిన 20:17 | అపో 18:17 | కీర్తన 118:8 |
| 17. | చిన్న వచనం | ద్వితీయ 5:19<br>నిర్గమ. 20:15 | 1 థెస్స 5:19 | ద్వితీయ 5:19<br>నిర్గమ 20:15 |
| 18. | పెద్దపేరు | మహేరు షాలాల్,హాష్ బజ్ (యెషయా 8:1,3) | | యెషయా8:1,3 |
| 19. | చిన్నపట్టణం పేరు | నో, యిర్మీయా 46:25<br>యెహె 30:16,నహూము3:8 | | నో, యిర్మీయా 46:2<br>యెహె 30:16,నహూము |
| 20. | చిన్న మనిషి పేరు | సో, 2రాజులు 17:4 | | సో, 2రాజులు 1 |
| 21. | వాక్యము అను పదము | 894 | 287 | 1181 |
| 22. | ప్రభువు అను పదం | 6107 673 | 6780 | |
| 23. | ప్రశ్నలు | 2421 | 1023 | 3444 |

ఒకే ఒక జీవితం!
అంతలోనే అంతం!!
మనసుకు చేసే సమస్తం!!!
నిలుస్తుంది నిత్యం!!!!